31-7Pg1exHMNWJQE.qxd:31-7Pg1exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

పహల్గాం దాడిలో టిఆర్ఎఫ్‌దే కీలక పాత్ర

చీఫ్ జస్టిస్ ఆఫీసంటే పోస్టాఫీసు కాదు..

9లో

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 180 పేజీలు: 12 వెల: 6.50



## కక్ష్యలోకి 'నిసార్'

### జిఎస్ఎల్వి-ఎఫ్16 ప్రయోగం సక్సెస్

### ఇస్రో చరిత్రలో మరో మైలురాయి

### ఈ ఉపగ్రహంతో ప్రకృతి వైపరీత్యాలపై అధ్యయనం

**ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు**



ఇస్రో చైర్మన్ వి.నారాయణన్

**సూళ్లూరుపేట, జూలై 30 ప్రభాత వార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట నుంచి బుధవారం ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్16 రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. జిఎస్ఎల్వి-ఎఫ్16 రాకెట్ ద్వారా ఇస్రో, నాసా సంయుక్త ఆధ్వర్యంలో తయారు చేసిన నిసార్ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలోకి శాస్త్ర >>2


# పెట్టుబడులతో రండి

### సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థలను కోరిన సిఎం చంద్రబాబు

### ఎపిలోని ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆహ్వానం

### పలు సంస్థలు, బ్యాంకర్ల ప్రతినిధులతో సిఎం సమావేశం

### పెట్టుబడులకు ముందుకు వచ్చిన బర్కిలే, మరికొన్ని సంస్థలు



బుధవారం జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమైన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అపార వనరులున్నాయని.. వ్యాపార అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సిఎం చంద్రబాబు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన బుధవారం చివరిరోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి.. కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సిఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు.

రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సిఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సిఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సిఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు, అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సిఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికితెచ్చారు. రియల్ ఎస్టేట్‌సహా పారి >>2



## భారత్‌పై 25% సుంకాలు

### ఆగస్టు 1 నుంచి అమలులోకి: ట్రంప్

**వాషింగ్టన్,జూలై 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నంతపనీ చేసారు. మిత్రదేశం అయినప్పటికీ భారత్, చైనాలు రష్యానుంచి చమురు దిగుమతిచేసుకుంటున్నాయని, అందుకే భారత్‌పై 25 సుంకాలు అదనంగా పెనాల్టీకూడా విధిస్తున్నామని తన ట్రూత్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. పెంచిన సుంకాలు ఆగస్టు 1నుంచి అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. భారత్‌సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలుప్రకటించిన ట్రంప్ ఆగస్టు ఒకటోతేదీని డెడ్‌లైన్‌గా ప్రకటించారు. ఏప్రిల్‌లోనే ప్రకటించినా చర్చలకోసం వీటిఅమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో స్కాట్‌లాండ్ >>2

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

### మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయండి

### ఐటి, ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

### పరిశ్రమలకు మరిన్ని వెసులుబాట్లు: సింగపూర్‌లో మంత్రి లోకేష్



బుధవారం మైక్రోసాఫ్ట్ ఎక్స్పీరియన్స్ సెంటర్ సందర్శించిన మంత్రి లోకేష్

**విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిప్ డిజైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు.గత నాలుగు రోజులుగా ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సింగపూర్ సంస్థలతో చర్చలు,సంప్రదింపుల్లో మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పాల్గొంటున్నారు. సిఎం చంద్రబాబు ఒక పక్క,పురపాలకశాఖ మంత్రి పి,నారాయణ మరో పక్క ఆయా సంస్థలతో చర్చలు జరిపి,మంచి ఫలితాలు సాధించారు.,ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి లోకేష్ బుధవారం సింగపూర్‌లో భేటీ అయ్యారు.

ఈ సదర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. విశాఖపట్నంలో డేటా సిటీని ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 11వ తేదీన ఏపీ ప్రభుత్వంతో గూగుల్ ఎంఒయూ చేసుకుందని గుర్తుచేశారు. ఎపిలోని యువతను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి గూగుల్‌తో మరో ఎంఒయూ చేసుకుందని మంత్రి నారా లోకేష్.తెలిపారు.

గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున వైజాగ్‌లోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉండటంతో సంబంధిత కార్యకలాపాలకు ఎపి అనుకూలంగా ఉంటుందని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఈ విషయంపై గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్ స్పందిస్తూ... ఇప్పటికే ఎంఒయూలు చేసుకున్న ప్రాజెక్టులతో పాటు ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సాను >>2

## శ్రీసిటీ వద్ద రూ. 400 కోట్లతో లాజిస్టిక్ పార్కు

### క్యాపిటాలాండ్ సిఇఒతో మంత్రి లోకేష్ భేటీ

**సచివాలయం,జూలై 30,ప్రభాతవార్త :** క్యాపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్స్(సిఎల్ఐ) సిఇఒ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ సిఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యత నిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు.సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటి/సాఫ్ట్‌వేర్ పార్కులు,మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. క్యాపిటాల్యాండ్ సిఇఒ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ ధీషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్ శ్రీసిటిసమీపంలో రూ.400 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్క్‌ను సా ్ధపించాలని భావిస్తున్నట్లు చెప్పారు.దీని ద్వారా దాదాపు 5వేల మందికి ప్రత్యేక్షంగా, పరో క్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు.



అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ప్రతిపాదిత ఆకృతి

## అమరావతిలో క్వాంటం వ్యాలీ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం

**రాజంపేట, జూలై 30, ప్రభాతవార్త:** సాంకేతిక రంగంలో ప్రపంచం రాష్ట్రంవైపు చూసేలా అమరావతిలో క్వాంటంవ్యాలీ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. జనవరి 1న క్వాంటం వ్యాలీ సెంటర్‌ను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వేదికగా ఇప్పటికే ప్రకటించిన విషయంతెలిసిందే. అందుకు అనుగుణంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను బుధవారం ప్రభుత్వం జారీ చేసింది. అమరావతిలో ఫిజికల్ ఇన్‌స్టాలేషన్ సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించడం, పవర్ సప్లైకి సంబంధించిన వివరణలు క్వాంటం ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సి

### టెండర్లు పిలిచిన ప్రభుత్వం

ఉంది. అందుకు ఎంత స్థలం అవసరమో ఆసక్తి వ్యక్తీకరణలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

స్ట్రక్చరల్ లోడ్ కండీషన్, థర్మో డైనమిక్ మ్యాగ్నెటిక్ షీల్డ్ అవసరాలు, ఆర్గానిక్ సిస్టం తదితర ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని టెండర్లలో పేర్కొన్నారు. దీనికి సంబం ధించి భారత కరెన్సీలో ఎంత చెల్లించాలో రెంటల్ డేట్ చదరపు అడుగుకు నెలకు ఎంతో పేర్కొనాలని సూచించారు. బుధవారంనుంచి ప్రారంభం అయ్యే ఆసక్తి వ్యక్తీకరణ ప్రక్రియ ఆగస్టు 12 నాటినిక ముగుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## డయాఫ్రం వాల్ పనులు డిసెంబర్‌కు పూర్తి

### పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల సమీక్ష



**విజయవాడ,జూలై 30,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ పనులు వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వర రావు, ఇఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఇలు, ఇఇలు, ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్ గాను, ఇప్పటికే క్రిటికల్ గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేసామన్నారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా, డివాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్‌కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ >>2

## మిథున్‌రెడ్డి బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి బెయిలు పిటీషన్‌పై విచారణ ఆగస్టు ఒకటో తేదీకి వాయిదా పడింది. మంగళవారం విజయవాడలోని ఎసిబి కోర్టులో ఈ పిటీషన్ విచారణకు వచ్చింది. సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేసేందుకు న్యాయాధికారి విచారణను వాయిదా వేశారు.రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మిథున్‌రెడ్డికి కల్పించిన వసతులపై జైలు అధికారులు దాఖలు చేసిన రివ్యూ పిటీషన్ మంగళవారం ఏసిబీ కోర్టులో విచారణకు వచ్చింది.

న్యాయాధికారి గత విచారణలో నిందితుడి తరపు న్యాయవాదు లను అభ్యంతరాలు అడిగారు. దీనిపై తమకు సమయం కావాలని కోరడంతో తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేశారు ఇక ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ,ఓఎస్డీ సత్యప్రసాద్‌లు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిలు పిటీషన్లపై విజయవాడ ఎసిబి కోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని సిట్‌కి ఎసిబి ఆదేశించింది.

విచారణను ఈ నెల 31కి వాయివా వేసింది. నిందితులు బాలాజీకుమార్ యాదవ్, నవీన్‌కృష్ణ, ధనుంజయరెడ్డి,కృష్ణమోహనరెడ్డి,బాలాజీ గోవిందప్పల బెయిలు పిటీషన్‌లపై మంగళవారం విచారణకు వచ్చింది,ఈ కేసు వచ్చే నెల 1వ తేదీకి వాయిదా పడింది.స్విమ్స్‌లో చికిత్సకు అనుమతి నివ్వాలని మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు ఒకటవ తేదీకి వాయిదా వేసింది.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్

### మద్యం కుంభకోణం కేసు



బుధవారం శంషాబాద్‌లో అట్టపెట్టెల్లో దొరికిన రూ.11కోట్లు సీజ్ చేస్తున్న సిట్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న భారీ మద్యం కుంభకోణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రం శంషాబాద్‌లో మెరుపు దాడులు నిర్వహించిన ఎపి సిట్ అధికారులు పెద్ద మొత్తంలో నగదు పట్టుకుని సీజ్ చేశారు. కేసులో ఏ40 నిందితుడిగా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు 12 అట్ట బాక్సుల్లో నిల్వ ఉంచిన 11కోట్ల రూపాయలను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, కాచారం గ్రామంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో ఈ సోదాలు జరిగాయి. వర్ధమాన్ కళాశాల ఎదురుగా ఉన్న కాచారం గ్రామంలోని ఈ గెస్ట్ హౌస్ తీగల బాలారెడ్డి పేరు మీద ఉంది. రాజ్‌కేసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు, జూన్ 2024లో వినయ్ అనే వ్యక్తి సహాయంతో వరుణ్ పురషోత్తం రూ.11 కోట్ల నగదు ఉన్న 12 పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో ఇక్కడికి తెచ్చి ఉంచినట్లు సిట్ అధికారుల బృందం గుర్తించింది. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశం ఉంది.

మద్యం కుంభకోణంలో దాదాపు రూ.3,500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు సిట్ ప్రాథమికంగా గుర్తించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం మాటున పోగేసిన నోట్ల కట్టల డంప్‌లు వెలుగులోకి వస్తున్నాయి. ముడుపుల సొత్తును దాచేందుకే అప్పట్లో మద్యం సిండికేట్లు దాదాపు ఏడు డెన్‌లు సృష్టించుకున్నారు! అందులో హైదరాబాద్ కేంద్రంగానే ఎక్కువ డెన్‌లుఉన్నాయి. మద్యం డిస్టిలరీలు, సరఫరాదారుల నుంచి రాజ్‌కెసిరెడ్డి బృందం సేకరించిన నోట్ల కట్టలను అట్టపెట్టెల్లోపేర్చి వాటిని ఆయా డెన్‌లలో దాచేవారు. బంజారా హిల్స్‌లోని నిర్మితీస్ ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్, జూబ్లీబిల్స్‌లోని >>2

## కృష్ణమ్మ పరవళ్లు

### ప్రకాశం బ్యారేజ్ వద్ద పెరుగుతున్న వరద ప్రవాహం

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి 65 వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ బుధవారం తెలిపారు. రానున్న రెండ ు రోజుల్లో >>2



బుధవారం ప్రకాశం బ్యారేజ్ నుంచి వరదనీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## ఆగస్టు 8కి హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ కాన్సెప్ట్ డిజైన్లు, సచివాలయ టవర్ల నమూనాలు ఆగస్టు 8 నాటికి ఖరారు కానున్నాయి. కాంట్రాక్టర్లుతో కలిసి ఫోస్టర్స్ సంస్థ వీటికి తుదిరూపు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1,575 ఎకరాల్లో విస్తరించిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో శాసనసభ, సచివాలయం, హైకోర్టు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు. అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు రానున్నాయి. ఎజిసి మధ్యలో ఉద్యానాలు, కాలువలతో సుందరంగా కనిపించేలా నమూనాలు సిద్ధమవుతున్నాయి. ఎజిసికి ఫోస్టర్స్ సంస్థ ప్రాథమికంగా నమూనా రూపొందించింది. కేవలం నీరు, పచ్చదనమే కనిపించేలా నీలి, హరిత కాన్సెప్ట్‌ను మరింత సూక్ష్మంగా రూపొందించేందుకు ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ ఎంపిక కోసం సిఆర్‌డిఎ ఆర్ఎఫ్‌పీ పిలిచింది. ఆగస్టు 13న మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశమిచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లు తెరవనున్నారు. దాదాపు 7 కిలోమీటర్ల పొడవు, కిలోమీటర్ వెడల్పుతో కృష్ణానది నుంచి శాఖమూరు రిజర్వాయర్ వరకు కాలువ తవ్వనున్నారు. ఇది ఎసిజి మధ్య నుంచి వెళ్తుంది. ఇందులో పడవలు కూడా వెళ్లేలా, కాలువ దాటేందుకు కాలిబాట వంతెనలతో డిజైన్ చేయనున్నారు. దీనికి రెండు వైపులా పార్కులు అభివృద్ధి చేయనున్నారు. పశ్చిమ వైపున్న మార్గానికి వెస్ట్ పార్క్ రోడ్డు, తూర్పున >>2

31-7pg2exHMNWJQE.qxd:31-7pg2exHMNWJQE.qxd 01/01/01 9:29 AM Page 1





బుధవారం సింగపూర్‌లో చంద్రబాబుకు వీడ్కోలు చెబుతున్న ప్రవాసాంధ్రులు

# సింగపూర్‌లో ముగిసిన సిఎం పర్యటన

## ఘనంగా వీడ్కోలు పలికిన ప్రవాసాంధ్రులు

**విజయవాడ, జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులను ఆకర్షించటం, ఎపి బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టిజి భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్‌లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సిఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజువరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధానమంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఎపి-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతపాలకుల చర్యల కారణంగా ఎపి-సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. నవంబరు 14,15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సిఎం ఆహ్వానించారు. సింగపూర్‌నుంచి ఎపికి తిరుగు ప్రయాణమైన సిఎం చంద్రబాబు అక్కడి తెలుగువారు ఘనంగా వీడ్కోలు పలికారు,ఆయనతో పిల్లలు,మహిళలు సెల్ఫీలు దిగారు.

**నిర్విరామంగా సమావేశాలుసందర్శనలు**

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఎ ఇంజనీరింగ్, ఎఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జిఐసి, ఎస్ఎంబిసి, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టివిఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సిఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఎపి గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటి, ఎఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా..**

మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్‌తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సిఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సిఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్‌కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సిబిఎన్ అంటూ నినాదాలు చేశారు.

# ఆసియా మార్కెట్‌కు గమ్యస్థానం ఎపి

>> కూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

**మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకష్ బృందం**

మైక్రోసాఫ్ట్ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్ బృందంఎపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ జోన్ ఏర్పాటు చేయాలని లోకేష్ వినతి సింగపూర్: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఎఐ గోస్టోర్‌లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారు పరిశ్రమల్లో ఎఐ వినియోగ దృశ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్లు చెప్పారు. అనంతరం ఎక్స్ పీరియన్స్ సెంటర్ చాంబర్‌లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా హెడ్ జాస్మిన్ బేగం, సిటిఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

**ఆసియా మార్కెట్‌కు వ్యూహాత్మక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్**

ఆసియా మార్కెట్‌కు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక గమ్యస్థానంగా ఉందని విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఎపిలో ప్రధాన నగరాలు, అంతర్జాతీయ మార్కెట్లకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని వెల్లడించారు. 'ఏపీ ఒక దార్శనిక రాష్ట్రం,ఆర్థిక వృద్ధి,పౌర సేవలు మెరుగుపర్చడానికి సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడంలో మేం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు వారిని పరిశ్రమలతో అనుసంధానిస్తున్నాం. ఎపి ఆర్థికాభివృద్ధిలో ఐటీ,ఎలక్ట్రానిక్స్,సెమీకండక్టర్స్,ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్స్,ఏఐ,ఫిన్‌టెక్ రంగాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మకమైన ప్రాంతం'అని వ్యాఖ్యానించారు.

ఛీఫ్ డిజైనింగ్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ తన సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్నందున విశాఖపట్నంలో ఆ సంస్థ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ క్యాంప్‌లో ఛీఫ్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని కూడ పరిశీలించాలని మంత్రి లోకేష్ కోరారు. సింగపూర్‌లో గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రైన్స్‌తో మంత్రి భేటీ అయ్యారు. 'విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేశాం.సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా కేంద్రం పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి.విశాఖలో చీఫ్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. ఇక్కడ నౌకాశ్రయం, విమానాశ్రయాల సదుపాయం ఉన్నందున సప్లై చైన్ విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉంటుంది'అని సూచించారు. ఏపీ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని డ్రై బ్రైన్స్ హామీనిచ్చారు.

**క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు ఒప్పందం**

రాష్ట్రంలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు రెండు ప్రధాన సంస్థలతో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం కుదర్చుకుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం,వారికి అవసరమైన నైపుణ్యాలు,విజ్ఞానం,వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.సింగపూర్ షాంగ్రీలా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్ యూఎస్ ఐఎన్‌సీ ప్రెసిడెంట్ తేజ ధర్మ,వైస్ ప్రెసిడెంట్ ఎపిఎసి గౌతమ్ ఆనంద్,ప్రభుత్వ ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

**క్యాపిటాల్యాండ్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ భేటీ**

క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టిమెంట్స్ సిఇఓ సంజీవ్ దాస్ గుప్తాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సిఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయండి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# కృష్ణమ్మ పరవళ్లు

>> దాదాపు 3 లక్షల క్యూసెక్కులు వరద వచ్చే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు, నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణకు ఉపనదులైన మున్నేరు, కీసర, వైరా, కట్టలేరు, ఎనుగు గడ్డవాగు, పాలేరు నుంచి భారీగా వరద నీరు వచ్చి కృష్ణా నదిలో కలుస్తుంది.మరో పక్క నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు బుధవారం కూడా వరద ప్రవాహం కొనసాగింది. దీంతో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. భారీగా ఇన్ ఫ్లో వస్తుండటంతో 16 గేట్లు 5 అడుగులు, 10గేట్లు 10 అడుగుల మేర పైకి ఎత్తి రెండు లక్షల 69వేల 476 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# పెట్టుబడులతో రండి

>> శ్రామిక రంగాల్లో ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత**

తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఎపిని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా)ప్రతినిథులు ముఖ్యమంత్రి చంద్రబాబు బృందానికి హామీనిచ్చారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం,బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు,వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సిఎం మాట్లాడారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్‌లే సుముఖత వ్యక్తం చేశారు. పరిశ్రమలు,మౌలిక వసతులు,గ్రీన్ ఎనర్జీ,నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజేష్ కన్నన్‌తో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిగ భాగస్వామ్యంతో చర్చించారు. ఫైనాన్స్,ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్,క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉనానమని ఎస్ఎంబీసీ ప్రతినిథులు ప్రకటించారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్**

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సిఇఒ మైక్ బార్క్‌లేకు సిఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఎపిలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సిఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సిఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఇలు ఎపిఐఐసి జాయింట్ వెంచర్లు**

జాయింట్ వెంచర్లుపెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫొలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సిఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఇ రంగంలో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఎపిఐఐసితో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సిఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబుదినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టిజి భరత్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు, అసెంబ్లీ డిజైన్లు ఖరారు

>> ఉన్న రహదారికి ఈస్ట్ పార్క్ రోడ్డుగా పేర్లు నిర్ణయించారు. అమరావతిలో కీలకమైన శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్లు రూపొందించింది. ప్రస్తుతం టెండర్లు ముగిసి, గుత్తేదారులు పనులు మొదలుపెట్టారు.

అంతర్గత నిర్మాణాలకు నమూనాలను ఖరారు చేసి ఇచ్చేందుకు ఫోస్టర్స్ సంస్థ ఇటీవల కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లతో వర్క్‌షాప్ నిర్వహించింది. ఇందులో అసెంబ్లీ, హైకోర్టుకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు కొలిక్కి వచ్చాయి. వచ్చే నెల 4న ఆ సంస్థకు చెందిన మరో ప్రతినిధి బృందం రానుంది. వీరు సచివాలయ టవర్ల నమూనాలను ఖరారు చేయనున్నారు. ఆగస్టు 8 నాటికి మూడు నిర్మాణాలకు సంబంధించి కాన్సెప్ట్ డిజైన్లు ఖరారు కానున్నాయి. మూడేళ్లలో వీటిని పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేయనున్నారు. ఇటీవలి వర్క్‌షాప్‌లో హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు సవివర నమూనాల కోసం కసరత్తు జరిగింది. ఏడు అంతస్తులతో నిర్మించనున్న హైకోర్టులో కోర్టు హాళ్లు, న్యాయమూర్తుల ఛాంబర్లు తదితర నమూనాలపై హైకోర్టు రిజిస్ట్రార్‌తో సిఆర్‌డిఎ అధికారులు పలు దఫాలుగా సంప్రదింపులు జరిపారు. 103.76 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న అసెంబ్లీ భవనంలో స్పైక్ నమూనా, పార్కింగ్, గ్యాలరీలు, లిఫ్టుల నిర్మాణం ఎలా ఉండాలన్న దానిపై గుత్తేదారు సంస్థల స్ట్రక్చరల్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లతో ఫోస్టర్స్ సంస్థ చర్చించి, తుది రూపు ఇచ్చింది. అన్ని భవనాలకు సహజసిద్ధమైన వెలుతురు వచ్చేలా ఆకృతులు రూపొందిస్తున్నారు. భారత్‌లో సంస్థ భాగస్వాములైన జెనిసిస్, హఫీజ్ కాంట్రాక్టర్‌లతో సుదీర్ఘంగా చర్చలు సాగాయి.

# ఆర్టీసీ బస్సులో భారీ మొత్తంలో డబ్బు తరలింపు

**గుంటూరు,జూలై 30,ప్రభాతవార్త ప్రతినిధి :** విజయవాడ-నెల్లూరు ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న భారీ మొత్తంలో డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఓబ్యాగును పరిశీలించగా.. అందులో రూ.49.45 లక్షల నగదును గుర్తించారు. నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తాడేపల్లిగూడెనికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# 25% సుంకాలు

>> పర్యటన సందర్భంగా మాట్లాడిన ట్రంప్ ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా భారత్ సుంకాలు వేస్తోందని, వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయని అందువల్లనే మిత్రదేశం అయినా భారత్‌తో పరిమిత వ్యాపారాలు మాత్రమే చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్ రష్యామధ్య రక్షణ ఇంధనపరమైన ఒప్పందాలుకూడా ఉన్నందున సుంకాలు వేయకతప్పదన్నారు. రష్యానుంచి ఆయుధాలు భారీ దిగుమతిచేసుకుంటున్న దేశాల్లో చైనా,భారత్‌లదే అగ్రస్థానమని ఆయన అన్నారు.

# రిజిస్టర్ పోస్టు సేవలకు స్వస్తి

**గుంతకల్లు రైల్వే, జూలై 30,ప్రభాతవార్త:** దేశ ప్రజలకు సుదీర్ఘకాలంగా నమ్మకమైన, నాణ్యమైన సేవలందించిన తంతి తపాల శాఖ వారి రిజిస్టర్‌పోస్టు సేవలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకనుంది. ఆంగ్లేయుల కాలంనుండి భారతదేశంలో తంతి తపాలా శాఖ పోస్టల్ విభాగం 'రిజిస్టర్ పోస్టు విత్ అక్నాలెడ్జ్మెంట్ డ్యూ' సేవలను సమర్థవంతంగా అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే ఈ సేవలను రానున్న సెప్టెంబరు1నుంచి స్పీడ్ పోస్ట్ సేవలలో విలీనంచేస్తూ భారతపోస్టల్ విభాగం మెయిల్ నిర్వహణ విభాగం కార్యదర్శి/డైరెక్టర్ జనరల్ ఆమోద ముద్ర వేశారు.

## వారం - వర్జ్యం

31-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి తె.4.59
చిత్త రా.12.42
వర్జ్యం : ఉ.7.00-8.48
దు.ఉ.10.05-10.56, 2) మ.3.14-4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. మాటల నైపుణ్యంతో వారిని ఆకట్టుకుని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** దూరపు బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:**సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కర్కాటకం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువగా ఉండటం శ్రేయస్కరం.

**సింహం:**విందు, వినోదాలతో విలాసవంతంగా గడుపుతారు. తలచిన పనులు పూర్తవుతాయి.

**కన్య :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** మిత్రుల సాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం:**విద్యార్థిని విద్యార్థులు సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం పశ్చిమబెంగాల్‌లోని కల్యాణి ఎఐఐఎంఎస్ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# కక్ష్యలోకి 'నిసార్'

>> వేత్తలు ప్రవేశపెట్టారు. మంగళవారం మధ్యాహ్నం 2.15 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగడంతో బుధవారం సాయంత్రం 5గంటల 40 నిమిషాలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. ఈ రాకెట్ 18 నిమిషాల 40 సెకన్లు 747 కిలోమీటర్లు ప్రయాణం చేసి గమ్యానికి చేరుకుంది. 2,392 కేజీల నిసార్ ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. గత పిఎస్ఎల్‌వి-సి61 ప్రయోగం విఫలమైన తర్వాత ప్రయోగం కావడంతో ఈ ప్రయోగంపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో అందరి అనుమానాలు పటాపంచలు చేస్తూ ఈ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. 11,200 కోట్లు వ్యయంతో అత్యంత ఖరీదైన నిసార్ ఉపగ్రహం ప్రకృతి వైపరిత్యాలపై ప్రత్యేక అధ్యయనం చేస్తుంది. నిర్దేశిత కక్ష్యలోకి 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలోకి ఈ ఉపగ్రహం చేరుకుంది. శ్రీహరికోట నుంచి ఇది 102వ ప్రయోగం. జిఎస్ఎల్‌వి వాహకనౌకకు సంబంధించి ఇది 18వ ప్రయోగం. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 12వ క్రయోజనిక్ స్టేజిని ఈ రాకెట్లో ఉపయోగించారు. ప్రకృతి వైపరిత్యాలపై తుపాను, సునామి, భూకంపాలు, మంచు పర్వతాల కదలికలపై సమగ్రమైన త్రీడీ చిత్రాలను స్పష్టమైన రిజల్యూషన్‌తో అందజేయడం ఈ ఉపగ్రహం ప్రత్యేకత. దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించి కూడా ఉపగ్రహం సమాచారాన్ని అందిస్తుంది. పంటల పెరుగుదల, పంటల ఆరోగ్య స్థితిపై సమాచారం అందజేస్తుంది. ఈ ఉపగ్రహంలో నాసాకు సంబంధించి ఎల్ బ్యాండ్, ఇస్రోకి సంబంధించి ఎస్ బ్యాండ్‌ను అమర్చారు. డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చర్ రాడార్‌తో భూమిని పరిశీలించే ప్రథమ ఉపగ్రహం నిసార్. దీని ద్వారా ప్రకృతి వైపరిత్యాల సమాచారాన్ని అందజేస్తుంది. 12 రోజుల వ్యవధిలోనే భూమిని చుట్టి వాతావరణానికి సంబంధించి సమాచారం చేరవేస్తుంది. నిసార్‌లోని రాడార్లు 80 టిబి డేటాను ఉత్పత్తి చేస్తాయి. సుమారు 150 నుంచి 512 జిబి హార్డ్‌డ్రైవ్‌లను నింపే డేటా ఈ ఉపగ్రహం అందజేస్తుంది. ఈ ఉపగ్రహం సుమారు 40 రోజుల్లో తన పనిని ప్రారంభించి సమగ్ర సమాచారాన్ని అందేవిధంగా శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. ప్రప్రథమంగా నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఈ రాకెట్ ప్రయోగం ఘన విజయం సాధించడంతో ఇస్రో శాస్త్రవేత్తల సంబరాలు అంబరాన్నంటాయి. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్, నాసా శాస్త్రవేత్తలతో పాటు షార్ డైరెక్టర్ రాజరాజన్, ఇతర ఇస్రో అధికారులు సంబరాల్లో మునిగి తేలారు.

# విజయవాడలో ఆగస్టు 2న కేంద్ర మంత్రి గడ్కరీ పర్యటన

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆగస్టు 2న విజయవాడకు రానున్నారు. సీఎం చంద్రబాబుతో సమావేశమై...వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. దీనికి సంబంధించి షెడ్యూల్ ఖరారు కావాల్సి ఉంది. మరోవైపు గడ్కరీ పర్యటనలో రూ.5వేల కోట్ల మేర జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి శంఖుస్థాపనలు,జాతికి అంకితం చేసే కార్యక్రమాల ఏర్పాట్లు ఎన్‌హెచ్ అధికారులు చేస్తున్నారు.56 కి.మీ.మేర రూ.1,852 కోట్లతో విస్తరించిన మదనపల్లె-పీలేరు హైవే,కర్నూలు-డోర్నాల హైవేలో కర్నూలు నుంచి మండ్లెం వరకు 31.కి.మీ.మేర రూ.827 కోట్లతో విస్తరించిన హైవేను జాతికి అంకితం చేయనున్నారు. చిలకలూరిపేట-నకిరేకల్లు హైవేలో రూ.787 కోట్లతో 38 కి.మీల మేర 4 వరుసలుగా విస్తరణ, రాజమహేంద్రవరం వద్ద రూ.265కోట్లతో అభివృద్ధిచేయనున్న లాలాచెరువు,ఐటీసీ,వేమగిరి కూడళ్ళు, రూ.247 కోట్లతో అభివృద్ధి చేసే గామన్ జంక్షన్ కూడలి తదితర నిర్మాణాలకు గడ్కరీ శంఖుస్థానలు చేయనున్నారు.

# డిసెంబర్‌కు పూర్తి

>> డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు.గ్యాప్ 2 ఈసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సిడబ్ల్యూసి మరియు పిపిఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్ కు పనులు మొదలు పెడతామన్నారు.పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకు వెళ్లేలా చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ల దగ్గర బ్రిడ్జిల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మంత్రి రామానాయుడు అన్నారు.

# జైళ్లలో యోగా శిక్షణ : డిజిపి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:**కారాగార శిక్ష తర్వాత సమాజంలో ఖైదీలు గౌరవంగా జీవించేందుకు కార్యాచరణ చేపట్టామని జైళ్లశాఖ డీజీ అంజనీకుమార్ తెలిపారు.ముందుగా ప్రతి కేంద్ర కారాగారంలో, తరువాత జిల్లా జైళ్లలో ఖైదీలకు యోగా శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కాలంలో పొందిన సర్టిఫికెట్‌కు దేశవ్యాప్తంగా గౌరవం ఉంటుంది. వచ్చే 6 నెలల్లో ప్రతి కేంద్ర కారాగారంలో 10 నుంచి 15 మంది యోగా శిక్షకులను తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఐజీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అంజినీకుమార్ ఈ విసయం వెల్లడించారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలుశిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో పరివర్తన కోసం జైళ్లశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. జీవితఖైదు అనుభవిస్తున్న ఖైదీలు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో తలెత్తుకుని తిరిగే విధంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టనుంది.

# ఆ 11 కోట్లతో సంబంధంలేదు: కెసి రెడ్డి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో సిట్ జరిపిన తనిఖీల్లో పట్టుబడ్డ 11 కోట్ల వ్యవహారంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎ1 రాజ్ కెసిరెడ్డి తనకు ఆ డబ్బుతో ఎలాంటి సంబంధం లేదని ఎసిబి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. సిట్ సీజ్ చేసిన 11 కోట్ల రూపాయల నగదుతో తనకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ నగదు తనదిగా చిత్రీకరించి, తనకు బెయిల్ రాకుండా చేయడం కోసం సిట్ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. లిక్కర్ స్కాంలో విచారణ జరుగుతుండగా, సిట్ అనవసరంగా తనపై ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సిట్ వర్గాలు రాజ్ కెసిరెడ్డికి వ్యతిరేకంగా మరిన్ని ఆధారాలు సేకరిస్తుండగా, అతని బెయిల్ పిటిషన్‌పై కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఎపి లిక్కర్ స్కాం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ అరెస్ట్ అయ్యారు,ఆయన ఇచ్చిన సమాచారం మేరకు సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఎ1 కేసిరెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టెల్లో దాచినట్లు అంగీకరించారు. 2024 జూన్‌లో కాచారం గ్రామంలోఉన్న సులోచన ఫార్మ్‌హౌస్‌లో 11 కోట్లను దాచినట్లు చెప్పడంతో సిట్‌అధికారులు తనిఖీలుచేసి అక్రమమద్యం డంప్ స్వాధీనం చేసుకున్నారు.

# 12 బాక్సుల్లోని రూ. 11 కోట్లు సీజ్

>> సాయిశ్రీనివాసం అపార్ట్‌మెంట్, ఉమాస్ హిల్ క్రిస్ట్ అపార్ట్‌మెంట్, హైదర్‌గూడలో పడాల్స్ హౌస్, నార్సింగిలోని విదిది అర్బన్ వన్ అపార్ట్‌మెంట్, నానక్‌రామ్‌గూడలో స్క్వేర్ అపార్ట్‌మెంట్‌లలో డెన్‌లు ఏర్పాటు చేసుకున్నట్లు సిట్ గతంలోనే గుర్తించింది. ఈ క్రమంలోనే కెసిరెడ్డి కలెక్షన్ గ్యాంగ్ సభ్యుడైన పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో నేడు మరో డెన్ వెలుగులోకి వచ్చింది.

**ఫామ్‌హౌస్ యజమాని విజయేందర్‌రెడ్డి !!**

వర్ధమాన్ కళాశాల వద్ద ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ యజమానిని విజయేందరరెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరుతో ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం,వసతిగదులు ఉన్నాయి. స్టోర్ రూంలో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన ఎపి సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు జప్తు చేశారు. పట్టుబడిన నగదుపై ఇడి,ఐటి దృష్టి సారించే అవకాశముంది. ఎపి సిట్ తొలి ఛార్జిషీట్‌లోనే యుపి డిస్టలరీ పేరు ప్రస్తావించింది. 16 డిస్టిలరీల ముడుపులే రూ.1,677.68 కోట్లుగా సిట్ గుర్తించింది. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థనే యుపి డిస్టలరీస్. హైదరాబాద్‌లోని ఆరెట్ ఆస్పత్రి డైరెక్టర్లుగా తీగల ఉపేందరరెడ్డి,విజయేందరరెడ్డి ఉన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం గురించి విన్నాం. చత్తీస్‌గఢ్ మద్యం స్కాం గురించి చదివాం.రాష్ట్రంలో జగన్ జమానాలో మనం చూసిన మద్యం కుంభకోణం మాత్రం వాటన్నింటినీ తలదన్నే లాంటిది.దేశ చరిత్రలోనే అతి భారీది. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టలరీల నుంచి నాటి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు పొందారని సిట్ ప్రాథమికంగా తేల్చింది. ఈ కుంభకోణంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కూటమి ప్రభుత్వం శ్వేతపత్రంలో ప్రకటించింది.

31-07Pg3exHMNWJQEPCK.qxd:31-07Pg3exHMNWJQEPCK.qxd 01/01/01 9:28 AM Page 1





# శ్రీవాణి టికెట్ల జారీలో మార్పులు!

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా (ఆలయంలోపల కులశేఖరుడి వద్ద నుండి) దర్శనం చేసుకునే అవకాశం ఉన్న శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల జారీ, దర్శనం వేళల్లో మార్పు చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్ట 1వతేదీ నుండి 15వతేదీ వరకు ఏరోజుకారోజు శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు జారీచేసే వారందరికీ సాయంత్రం 4.30గంటలకు దర్శనం కల్పించనుంది. ఈ ప్రయోగాత్మక మార్పు రేపటి నుండి(ఆగస్ట 1) అమలులోకి వస్తోంది. ఉదయం టిక్కెట్లు జారీని ప్రారంభించి అదేరోజు సాయంత్రం శ్రీవాణి బ్రేక్ దర్శనమ్ చేయించేలా నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలుకానుంది. అయితే ఇప్పటికే అక్టోబర్ నెలవరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు పొందిన భక్తులకు మాత్రం యధావిధిగా ఉదయం 10గంటలకే దర్శనానికి అనుమతిస్తారు. రానున్న నవంబర్‌నెల నుండి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శ్రీవాణి భక్తులకు సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం కల్పిస్తారు. ఇప్పటికే ఈ దర్శనాలపై పలువురు భక్తుల నుండి అందిన అభిప్రాయాల మేరకు ఈ విధివిధానాలపై బుధవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఐటి జిఎం శేషారెడ్డి, విఎస్‌ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒ వెంకటయ్య, ఐటి డిప్యూటీ జిఎం వెంకటేశ్వర్లునాయుడు, పిఆర్ఒ నీలిమతో కలసి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమీక్షించారు. ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు ఉదయం 8గంటల నుండే 900 తిరుమలలో, 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో జారీచేస్తున్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు మరుసటి రోజు శ్రీవారిని దర్శించుకోవడం జరుగుతోంది. సోమ వారం నుండి బుధవారం వరకు తిరిగి శని, ఆదివారాల్లో నూ ఉదయం 10. 15గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, గురు వారం ఉదయం 7. 15 గంటల నుండి 12 గంటల వరకు, శుక్ర వారం ఉదయం 8.15 గంటల నుండి 12గంటల వరకు దర్శనం చేసుకుంటున్నారు. భక్తుల నుండి డిమాండ్ ఉండటంతో ఆఫ్‌లైన్‌లో జారీఅవుతున్న వెయ్యిటిక్కెట్లను మరో 500వరకు పెంచే యోచనలో కూడా టిటిడి ఆలోచన చేస్తోంది. దీనిపై మరింతమంది భక్తుల సాలీనా స్వామివారిని అదేరోజు దర్శనం చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని డబ్బున్న ధనవంతులేగాక సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా ,ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు.

**భక్తుల డిమాండ్ బట్టి టిక్కెట్లు పెంచే యోచన! ప్రయోగాత్మకంగా సాయంత్రం 4.30గంటలకు గోవిందుని దర్శనం**

ఇలాంటి భక్తుల కోసం 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్ల విధానం అమలుచేస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు ట్రస్టుకు,500 టిక్కెట్టుకు కేటాయిస్తారు. ఇప్పుడు అమలవుతున్న ఆఫ్‌లైన్ విధానం వల్ల కొండకు వచ్చిన భక్తులు మొదటిరోజు దర్శన టిక్కెట్లు లభించకుంటే ఆ తరువాత రోజు క్యూలైన్లో నిలబడి టిక్కెట్లు అందుకుంటుండటం వల్ల కొందరు భక్తులు మూడురోజులు తిరుమలలో నిరీక్షించాల్సిన సమయం వస్తోంది. అంతేగాక ఆఫ్‌లైన్‌లో జారీచేసే 900 టిక్కెట్లకోసం భక్తులు ముందుగానే బారులుతీరి నిలబడి చివరకు వెనుదిరిగే పరిస్థితి ఉంది. ఇటీవలే తిరుమలలో అన్నమయ్యభవనం సమీపంలో ఆధునాతనంగా శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్ల జారీకౌంటర్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో ఇప్పుడు ఏరోజుకారోజు దర్శన టిక్కెట్లు జారీచేస్తే భక్తులకు మరింత సులభంగా ఉంటుందని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి భావిస్తున్నారు. ఈ విషయంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఒ శ్యామలరావు ఏకీభవించడంతో రేపటి నుండి శ్రీవాణి టిక్కెట్ల జారీ సమయం, దర్శన సమయంలో మార్పు చేశారు. తిరుమలలో ఉదయం 10గంటలకు శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు -800 కౌంటర్లలో జారీచేయడం ప్రారంభిస్తారు. మొదటవచ్చిన భక్తులు మొదటిప్రాతిపదికన అందుకోవచ్చు. ఇక రేణిగుంట విమానాశ్రయంలో 200 టిక్కెట్లు జారీ జరుగుతుంది. భక్తులు ఇబ్బంది పడకుండా ముందుగానే కౌంటర్ల వద్దకు చేరుకుని ఇబ్బంది పడే పరిస్థితిలు లేకుండా చూడనున్నారు. ఏరోజుకారోజు శ్రీవాణి టిక్కెట్లు జారీకానున్నాయి. అదేరోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ వద్ద నుండి శ్రీవారి దర్శనానికి అనుమతినిస్తారు.

## రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలి :ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర,రాష్ట్ర విభాగాల సమన్వయంతో రాష్ట్రాన్ని గంజాయి,డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి నార్కోటిక్స్ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ విభాగం విజయవంతంగా పనిచేస్తోంది. ఉత్తరాంధ్ర లోని గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగును పూర్తిగా నియంత్రించేందుకు పెద్ద ఎత్తున సాంకేతికను వినియోగించుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి.. రూ.1.29 కోట్ల పరిహారం!

**- జిల్లా కోర్టులో 50 శాతం డిపాజిట్ చేసేందుకు ప్రభుత్వ మంజూరు**

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రమాదంలో చనిపోయిన ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.1.29 కోట్ల పరిహారం చెల్లింపులో భాగంగా 50 శాతాన్ని కోర్టులో డిపాజిట్ చేసేందుకు నిధులిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో 2016లో రాజుపాలెం-ఇసుకపల్లి రోడ్డు పనులను పైడాల తిరుపతిరెడ్డి అండ్ బ్రదర్స్ అనే గుత్తేదారు చేపట్టారు. దాసరి కామరాజ్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు (పీఈటీ) ఆ రోడ్డులో ప్రమాదానికి గురై మరణించారు. మృతుని భార్య పద్మజ,ఆమె పిల్లలు...నెల్లూరు మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టులో కేసు వేశారు. రూ.81.25 లక్షల్ని పరిహారం కింద చెల్లించాలని, వడ్డీ సహా రూ.1.29 కోట్లు ఇవ్వాలని 2024 మార్చిలో కోర్టు తీర్పు చెప్పింది. దీనిపై ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. ఈ ఏడాది జనవరి 29న హైకోర్టు ఇంటీరియం స్టే విధించింది. ప్రమాదానికి గుత్తేదారే బాధ్యుడని, పనులు అప్పగించాక... రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ఏం జరిగినా ఆయనే భాధ్యత వహించాల్సి ఉంటుందని, కోర్టు ఆదేశించిన మొత్తాన్ని ఆయన నుంచే వసూలు చేయాలని ప్రభుత్వానికి ఇంజనీర్లు సూచించారు. దీనిపై గుత్తేదారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల్ని అమలు చేయనందున. నెల్లూరు కలెక్టరేట్ లోని చరాస్థుల్ని జప్తు చేయాలంటూ.. ఆదేశాలు రావడంతో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అధికారులు నిర్ణయించారు.

## నేరం చేసిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు

### మాజీ సిఎం జగన్ బటన్ నొక్కి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు: మంత్రి పార్థసారధి

**కళ్యాణదుర్గం, జూలై 30 ప్రభాతవార్త :** నేరం చేసిన వారు ఎంత గొప్ప వారైనా సరే చట్టపరిధిలో చర్యలు తప్పవని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ప్రజా వేదికలో కార్యకర్తలు అధికారుల సమావేశంలో పాల్గొన్న అనంతరం విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి మాట్లాడుతూ. మద్యం కుంభకోణములో దోషులు ఎవరో , మద్యం అక్రమ నిధులు ఎవరెవరు ఖాతాలకు ఎలా బదిలీ అయ్యాయో అన్ని విషయాలు సిట్ విచారణలో తేలుతుందని, దోషులుగా తేలిన వారెవరైనా, ఎంత గొప్ప వారైనా వదిలేది లేదని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని పేర్కొన్నారు. జగన్ జైలుకు వెళతాడా..? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ కక్ష సాధింపు పాలన ఉండదని, రాజకీయంగా ఎవరిని వేదించమని, అయితే నేరం చేసిన వారు తప్పకుండా శిక్షార్హులు అవుతారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు చెందిన నాయకుడైనా, రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువ తకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉక్కు కర్మాగారాన్ని ఐదేళ్లలో ప్రారంభించలేకపోయారన్నారు. గండికోట రిజర్వాయర్ పనులను కూడా పట్టించుకోలేదన్నారు. రాయలసీమలో సోలార్ ప్లాంట్లు, గాలిమరలు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేయలేక పోయారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరంపై ప్రత్యేక దృష్టి పెట్టి మిగులు జలాలను రాయలసీమ ప్రయోజనానికి ఉపయోగించుకునే రీతిలో కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమపై ప్రత్యేక దృష్టి సారించి సాగునీరు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. హంద్రీనీవాకు 3500 కోట్ల రూపాయలు కేటాయించి రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం కావడానికి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మరో 3800 కోట్లు వెచ్చించి కాలువ వెడల్పుతో పాటు, లైనింగ్ పనులు చేపట్టి కుప్పం ప్రాంతానికి కూడా సాగునీరు అందించేందుకు కృషి జరుగు తుందన్నారు.



ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అంతే కాకుండా 2018 లోనే జీడిపల్లి రిజర్వాయర్ నుండి కళ్యాణదుర్గంరాయదుర్గం ప్రాంతాలకు సాగునీరు తాగునీరు అందించే బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా బీటీపీకి రెండు టీఎంసీలు, కళ్యాణదుర్గానికి 114 చెరువుల ద్వారా సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో పనులు సాగుతున్నా యన్నారు.

## ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై దృష్టి: మంత్రి కొండపల్లి సమీక్ష

**విజయవాడ జూలై 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎస్ఎంఈ కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, వాటి లబ్ధి చివరి ప్రయోజనదారుల వరకూ చేరాలన్నదే తమ లక్ష్యం అని ఎంఎస్ఎంఈ, సెర్పీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పథకాల అమలుపై మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి సాధనాలు రూపొందించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు. ప్రత్యేక రంగాలవారీగా అవసరాలను గమనించి నైపుణ్యాలను అందించాలని, సాధారణ పద్ధతులు ఫలితాలు ఇవ్వలేవని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు, సీఈఓ విశ్వ మనోహరన్ తో పాటు పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈడీసీ అధికారులు పాల్గొన్నారు. ఎంఎస్ఈసిడిపి పథకం కింద ఏర్పాటు చేస్తున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ల (సీఎఫ్‌సీలు) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అమలులో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే అధిగమించాలని సూచించారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పర్ఫార్మెన్స్ (రాంప్) పథకం అమలులో భాగంగా, జిల్లా కలెక్టర్లు నేరుగా రంగంలోకి దిగాలని మంత్రి పిలుపునిచ్చారు. పథకాలు ఉన్నా, అవి వ్యాపారవేత్తలకు తెలిసినప్పుడే ఉపయోగపడతాయన్నారు. పిఎం విశ్వకర్మ పథకంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గల లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఇజిపి) అమలు స్థితిగతులను కూడా మంత్రి సమీక్షించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సమాచారం సులభంగా అందించే ఉద్దేశంతో ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ను రూపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. ప్రాథమిక సమాచారం కోసం ఎంటర్‌ప్రెన్యూర్లు వేచి చూడాల్సిన అవసరం ఉండకూడదన్నారు.




ఎంఎస్ఎంఇ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## ఆదాయ పన్ను విభాగం చీఫ్ కమిషనర్‌గా అనిల్ కుమార్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయపన్ను విభాగం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల పిన్సిపాల్ చీఫ్ కమీషనర్‌గా మోరంపూడి అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో భాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన అనిల్‌కుమార్ స్వస్థలం ఏలూరు సమీపం లోని లింగపాలెం. వ్యవసాయ కుటుంబానికి చెందిన సత్యనా న్రాయణ, కమల కుమారి దంపతులకు జన్మించిన ఆయన వివిధ హోదాల్లో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బెంగుళూరు,ముంబయిలలో పనిచేశారు. ప్రస్తుతం కేరళ,లక్షద్వీప్‌ల ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తున్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా పనిచేస్తున్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ,తెలంగాణ రీజియన్‌కు ఐటీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా తెలుగు వ్యక్తి భాధ్యతలు చేపట్టారు.

'దేశంలో అధిక ఆదాయం వచ్చే వాటిలో ఒకటైన ఆంధ్ర, తెలంగాణ రీజియన్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని వెల్లడించారు.

## తల్లినీ, చెల్లినీ కోర్టుకు లాగడం.. వారి ఆస్తులు కొట్టేయడం జగన్ విజయమా?:హోం మంత్రి అనిత

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతి పవర్ షేర్ల వివాదంలో వైకాపా అధ్యక్షుడు జగన్ వ్యవహరిస్తున్న తీరు ఆయన డబ్బుపిచ్చికి,దుర్బుద్ధికి,వివరీల మనస్తత్వానికి నిదర్శనమని హోంమంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. 'ఎక్కడైనా తండ్రి చనిపోతే ...తల్లి,చెల్లి భాధ్యతల్ని కుమారుడు తీసుకొని వారి బాగోగులు చేస్తారు. అస్థిలో వాటా ఇవ్వకుండా తల్లిని,చెల్లిని జగన్ కోర్డుకు లాగారు. నైతిక విలువల్లేని ఆయన...ప్రజా జీవితంలో ఉండేందుకు ఏ విధంగా అర్హుడు?తండ్రి పంచిన ఆస్థిని చెల్లికి దక్కకుండా అడ్డుపడటం...తల్లి,చెల్లిపై ఎన్‌సీఎస్‌టీలో కేసు వేయడం.అక్కడేదో గొప్ప విజయం సాధించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు'అని అనిత మంగళవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.'రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడే సరస్వతి పవర్‌లో విజయమ్మ షేర్ హోల్డర్.అప్పట్లోనే పల్నాడు జిల్లాలో భూములు కేటాయించారు. జగన్ ప్రభుత్వం ఏర్పడ్డాక లీజు గడువు పొడిగించుకోవడంతో పాలు,కృష్ణా నుంచి నీటి సరఫరాకు ఉత్తర్వులిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వికాట్ అనే సంస్థ భారతి సిమెంట్‌లో 51 శాతం షేర్లు రూ.5వేల కోట్లతో కొనుగోలు చేసింది.

మిగతా 49 శాతం షర్తులో జగన్‌కు,షర్మిలకు సమాన వాటా ఉన్నప్పటికీ...ఆమెకు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆస్థుల పంపకం సమయంలో సరస్వతీ పవర్‌లో విజయమ్మకు 100 శాతం వాటా ఇచ్చి,దానికి బదులు బెంగుళూరు లోని అస్థుల్ని జగన్ చేజిక్కించుకున్నారు. ఇప్పుడు షేర్లు మొత్తం తనకే కావాలంటూ కుటుంబసభ్యుల్నీ రోడ్డుపైకి లాగారు' అని అనిత దుయ్యబట్టారు. 'సరస్వతి పవర్‌లో జగన్కుఉ చెందిన 74,26,294 షేర్లు ఆయన భార్య భారతికి ఉన్న 40,50,000 షేర్లను అన్ కండిషనల్ గిఫ్ట్ డీడ్ రూపంలో 2021 జులై 26న విజయమ్మకు బదిలీ చేశారు. క్లాసిక్ రియాలిటీలో 12 లక్షల షేర్లను ఒక్కొక్కటీ రూ.27 చొప్పున రూ.40 కోట్లకు పైగా వెచ్చించి విజయమ్మ కొనుగోలు చేశారు. ధనదాహంతో వాటిని దక్కించుకునేందుకు జగన్‌రెడ్డి నీచమైన చర్యలకు పాల్పడ్డారు.'అని అనిత పేర్కొన్నారు.

## సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యంపై హైకోర్టు అసహనం

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సివిల్ వివాదం కేసు రాజీ చేసుకోవాలని పోలీసులు వేధించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. బెదిరించి కేసును రాజీ చేసుకోవాలని పోలీసులు ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించింది. పోలీసులు ఏం చేస్తున్నారో కోర్టుకు తెలియదని అనుకోవద్దని చెప్పింది. ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయకుండా తీరుబడిగా మీకు ఇష్టం వచ్చినప్పుడు నమోదు చేయడం ఏమిటని నిలదీసింది. పోలీసులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. పిటిషనర్ పఠాన్ కరీంసా వ్యవహారంలో జోక్యం చేసుకోరాదని, జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల ఎస్ఎహెచ్ఒను హెచ్చరించింది. పోలీసుల నిర్బంధంలో ఉన్న వైసిపి కార్యకర్త పఠాన్ కరీంసా కోర్టులో హాజరైన విషయాన్ని రికార్డుల్లో నమోదు చేసింది. ఆయన భార్య పఠాన్ సైదా బీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్లు జస్టిస్ రావు రఘునందనరావు, జస్టిస్ జగడం సుమతి డివిజన్ బెంచ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తన భర్తను పోలీసులు నిర్బంధించి కోర్టులో హాజరుపర్చలేదంటూ సైదా బీ పిటిషన్ వేశారు. కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసులు పఠాన్ కరీంసాను హైకోర్టులో హాజరుపర్చారు.

కరీంసా తరఫు న్యాయవాది సూరపరెడ్డి గౌతమి వాదిస్తూ, పిటిషనర్ సివిల్ వివాదంలో పిడుగురాళ్ల ఎస్‌హెచ్ఓ జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. కరీం సా కల్పించుకుని ఎస్‌హెచ్ఓ దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. దీంతో హైకోర్టు పోలీసుల తీరును తప్పుపట్టింది.సివిల్ వివాదాల్లో పోలీసులు అత్యుత్సాహం చూపడం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది.

## 2030 నాటికి వంద శాతం జిఇఆర్ సాధిస్తాం: ఎస్పిడి

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 2030 నాటికి వంద శాతం స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) సాధించేందుకు సెకండరీ విద్యను పునర్నిస్తున్నామని సమగ్ర శిక్షణా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఢిల్లీలో జరిగిన జాతీయ విద్యా విధానం-2020 ఐదో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ...'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ ద్వారా పాఠశాలల్లో విద్యా స్వరూపాన్ని మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద తల్లిదండ్రులు,టీచర్ల సమావేశం' నిర్వహించిన గిన్నెస్ రికార్డు సాధించాం. మెగా పీటీఎంలో 53.4 లక్షల మంది పాల్గొన్నారు'. విద్యార్థి మిత్ర కిట్లు, తల్లికి వందనం,బాలికా రక్ష,వృత్తి విద్య,కెరీర్,మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఏర్పాటు,రవాణా భత్యం,విద్యార్థుల విజయగాథలను వివరించారు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-08-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL12398858, 12472679, 12609730, 12631554, 12619892, 12672856, 12723190, 12824151, 12824978. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11838304, 12297140, 12313744, 12314520, 12355259, 12376924, 12426261, 12431428, 12500289, 12515123, 12515686, 12653345, 12701260, 12761476, 12798771. అనంతపూర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL12568135, 12724375, 12724813. అనంతపూర్ సుభాష్ రోడ్ I; PGA7SGL12354654, 12401040, 12567835, 12601431, 12620806, 12671555, 12694837, 12696152, 12712179, 12711047, 12741054, 12797124. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL12490693, 12599367, 12735116, 12774080, 12796521. భీమవరం భీమవరం జీఎల్; PEG7SGL12342087, 12475846, 12834403. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL12500200, 12499991, 12687112, 12690144. చిలకలూరిపేట్ ఎన్ఆర్టీ సెంటర్ I; PJU5SGL12477261, 12477132. చిరాల సంత బజార్ I; PEJ9SGL12346417, 12431670, 12431310, 12477020, 12547129, 12561679, 12564818. (12-08-25): కడప భాగ్యనగర్ కాలోనీ I; PGA9SGL12843861. దాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL12314905, 12401517. ద్వారకానగర్ జీఎల్; PI52SGL12317192, 12356285, 12376933, 12414299, 12434496, 12460180, 12459561, 12536947, 12550894, 12552263, 12628351, 12742173, 12760769. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL12391352. గుడివాడ బిజీఎల్; P563SGL11932377, 11936008, 12037615, 12450363, 12642071, 12691792, 12690109, 12754664. గూడూర్; P5N7GOL5498224, 11077555. గుంతకల్ వెజిటేబుల్ మార్కెట్ జీఎల్; PBV9SGL12712208. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; PEK1SGL12740697. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL12317521, 12314716, 12363091, 12561361, 12584956, 12607611, 12631142, 12646895, 12693478, 12801975, 12822791, 12820315. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PGH1SGL12336638, 12356948, 12397460. కొత్తపేట గుంటూర్; P73FSGL12375453, 12756967. (13-08-25) కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL12357550, 12377945, 12428949, 12448124, 12512030, 12667142, 12694527, 12693888, 12732472. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; PBW1SGL12364858, 12432407, 12632958, 12633145, 12762821, 12795085, 12826772. కాకినాడ సర్పవరం జంక్షన్ I; PIW2SGL12713953. కంచర పాలెం జీఎల్; PI54SGL12311667, 12383898, 12378130, 12469553, 12591963, 12631175, 12620463, 12671070, 12692214, 12761204. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; PEG5SGL12646890, 12833220. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL12341606, 12459568, 12468375, 12506988, 12515927, 12549302, 12546508, 12547301, 12547724, 12551087, 12593392, 12593805, 12600538, 12609891, 12602245, 12693775, 12697923, 12691422, 12698352, 12780550, 12772922, 12794904, 12795214. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; PBW2SGL12315419, 12315730, 12315888, 12527447, 12546422, 12771847, 12802321. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11852816, 11857664, 11925413, 12319913, 12319775, 12320090, 12371277, 12379288, 12420443, 12420880, 12418729, 12435812, 12453851, 12455384, 12454783, 12455702, 12455205, 12453279, 12455914, 12480826, 12477460, 12496806, 12510612, 12513097, 12512579, 12536276, 12535534, 12532879, 12534768, 12632304, 12715263, 12734934, 12734705, 12775813, 12781123, 12823131, 12843098. (14-08-25): మధురవాడ జీఎల్; PI93SGL12527539. మర్రిపాలెం జీఎల్; PI94SGL12339465, 12449625, 12516061, 12516282, 12741055, 12741453, 12782797, 12836854. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL12611712, 12610217, 12609662, 12698142. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL12343938, 12339773, 12621285, 12620785, 12644028, 12642573, 12645076, 12644741, 12772587, 12826822. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL12345471, 12382698, 12395080, 12426028, 12607448, 12611219, 12695955, 12736389, 12783622. నెల్లూర్ బీజీఎల్; P468SGL12611125, 12717968. నెల్లూర్ జీఎల్; P19ISGL12414332, 12409087, 12415053, 12408634, 12414724, 12434309, 12781775. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL12311176, 12373606, 12377164, 12480514, 12752551. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL12362699, 12430358, 12430770, 12551720, 12552100, 12543111, 12573507, 12602096, 12698997, 12699604, 12699884, 12700091, 12699745, 12756241. కొత్త గాజువాక జీఎల్; PI53SGL12344056, 12393008, 12494642, 12670432, 12712457, 12759777, 12758941, 12775147, 12798183, 12826273. (16-08-25) పాత గాజువాక జీఎల్; PB47SGL12381151, 12528253, 12571310, 12571656, 12650385, 12697599, 12698313, 12698891, 12701134, 12700165, 12699593, 12751096, 12778453. ఒంగోల్ కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11930110, 12310226, 12309858, 12333299, 12352645, 12352773, 12516709, 12551615, 12625414, 12652526, 12666574, 12733656, 12753756. పెద్దవాల్తైర్ జీఎల్; PI56SGL12371916, 12478266, 12477340, 12627910, 12672740, 12689220, 12762659, 12843361. పెందుర్తి జీఎల్; PI92SGL12313157, 12312745, 12317609, 12313599, 12358104, 12357786, 12378874, 12372884, 12379149, 12414820, 12489171, 12488496, 12517100, 12531757, 12625443, 12676108, 12712666, 12721460, 12720800, 12731091, 12762297, 12821116. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL12339497, 12382044, 12374557, 12390782, 12669504, 12673275, 12717082, 12735523. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL12430692, 12491208, 12505496, 12643639, 12661711, 12709772, 12718628, 12736315, 12737173, 12739446, 12772733, 12795990, 12832822. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL12610394. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL12313910, 12343981, 12551952, 12543688, 12572078, 12712583, 12779651, 12791884, 12804052, 12832076. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL12314498, 12313067, 12313445, 12313978, 12312600, 12311976, 12313507, 12335968, 12338979, 12391256, 12432529, 12534066, 12544092, 12624555, 12640949, 12663024, 12697731, 12716834, 12719916, 12710120, 12716565, 12757284, 12750335, 12780130, 12780703, 12796083, 12820131, 12834504. (18-08-25) శ్రీకాకుళం రామలక్ష్మణ జీఎల్; PBW5SGL12478924, 12732353. శ్రీకాళహస్తి మైన్ రోడ్ జీఎల్; PGC6SGL12319611, 12318805, 12319309, 12359267, 12364574, 12357158, 12356722, 12357366, 12545101, 12572253, 12629267, 12776258, 12799870, 12797092, 12792912, 12793321. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL12360096, 12451257, 12513833, 12547455, 12567087, 12665474. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL12335518, 12336096, 12418564, 12434136, 12487588, 12508483, 12647258, 12645024, 12711726, 12776621. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL12312814, 12372537, 12397662, 12417087, 12477032, 12507885, 12551290, 12544075, 12611308, 12665076, 12665328, 12693374, 12692654, 12720797, 12797887, 12819775. తణుకు వేల్పూర్ రోడ్; P6I4SGL12448104. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL12383399, 12396916, 12733143, 12782916. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL12400120, 12601815, 12630937, 12711501, 12804645, 12819479. తిరుపతి బీజీఎల్; P442SGL12317259, 12321070, 12357029, 12414171, 12458097, 12459919, 12571047, 12611438, 12627609, 12645586, 12692793, 12719792, 12741839, 12757771, 12805318, 12805263, 12838752. (19-08-25) తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1SGL12518203, 12624025, 12792928. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL12363713, 12363967, 12400461, 12581734, 12581947, 12581475, 12735300. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL12319672, 12474664, 12602296, 12779570. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL12779560, 12826994, 12825108. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL12393257, 12651761. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL12380856, 12564014, 12632769, 12632478, 12631753, 12666503, 12740376, 12744340, 12744377, 12746143, 12743745. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL12310184, 12458181, 12530032, 12628629, 12620944, 12700576, 12760859. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11898366, 12456989, 12477187, 12494656, 12794290. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL12775340. (20-08-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL12311000, 12346606, 12341259, 12383738, 12373554, 12450555, 12498340, 12495021, 12495563, 12498822, 12497151, 12499395, 12573878, 12574063, 12593378, 12593587, 12592683, 12593121, 12627726, 12628099, 12652431, 12694514, 12693998, 12740893, 12774771, 12832167. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL11986602, 12567040, 12566606, 12567444, 12566856, 12593285, 12805420, 12805561, 12796378, 12805221. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL12311489, 12731450, 12841641. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL12458782, 12836967, 12836286. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL12374999, 12646874, 12754781, 12775649, 12775081, 12780406. వైజాగ్ బీజీఎల్; P408SGL12317364, 12363822, 12515411, 12543315, 12573103, 12620178, 12625659, 12739429, 12753722, 12795118. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL12429809, 12462020, 12473386, 12529939, 12552004, 12609386, 12648382, 12689404, 12699200, 12739521. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11579711, 12383154, 12394587, 12525533, 12632905, 12665728, 12699424, 12698843, 12793698, 12818021, 12821297, 12839820. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL12573364.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

-మహాత్మా గాంధీ

# 'సిందూర్' పై చర్చ అనంతం!

అమెరికా వాణిజ్య ఒప్పందానికీ, భారత్ పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణకూ శ్వేత సౌధాధినేత డొనాల్డ్ ట్రంప్ లింకు పెట్టడాన్ని భారత్ ఆది నుంచీ తీవ్రంగానే వ్యతిరేకించింది. అయినా కాల్పుల విరమణ జరగ్గానే ట్రంప్ తన వల్లనే యుద్ధం ఆగిందని చెబుతూ ఒకటికి పదిసార్లు పదేపదే చెప్పుకుని భారత్‌లో అధికార పక్షానికి మధ్య చిచ్చు రేపారు. ఎందుకంటే భారతదేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే విషయంలోనూ,ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ జెండా పాతాలన్న కేంద్ర ప్రభుత్వ దృఢసంకల్పానికి విపక్షాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆ మాట మీదే నిలుచున్నాయి. ఆనాటి నుంచి ఆపరేషన్ సిందూర్‌కు చర్యలపై ఒక విమర్శ కూడా చేయలేదు. ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని ముందుకు సాగింది. తీరా భారత్, పాక్‌ల మధ్య కాల్పుల విరమణలో 'ట్రంప్' జోక్యాన్ని మాత్రం కాంగ్రెస్ తీవ్రంగా నిరసిస్తోంది. ట్రంప్ మాత్రం పదేపదే తానే 'అణు యుద్ధం ఆపానంటూ వల్లె వేస్తున్నారు. భారత భూభాగంపై ట్రంప్ జోక్యమేమిటో స్పష్టంకాక విపక్షాలకు చిర్రెత్తుకొచ్చింది. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే విపక్షాలు సంతోషిస్తాయని అనుకున్నా కానీ, అలా జరిగినా వారిలో ఆనందంలేదని పార్లమెంటులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్‌ను దుయ్యబట్టే వరకు వెళ్లింది. అంటే భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ఆగినా భారత్‌లో అధికార, విపక్షాల మధ్యన మాటల యుద్ధం ఆగలేదు. యుద్ధం ఆగడం, కాల్పుల విరమణ వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీలోనే ఏకాభిప్రాయం లేనట్లు అర్థమవుతోంది. ఈ అంశాలపై కాంగ్రెస్ సీనియర్ నేతలు శశిథరూర్, కేంద్ర ప్రభుత్వానికి ప్రశంసలు అందిస్తున్నారు. కొందరి నేతల ధోరణి పార్టీ లైన్ మీదలేదు. అయినా పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్'పై జరుగుతున్న చర్చల్లో కాంగ్రెస్ ఏమాత్రం సంతృప్తి పడినట్లు లేదు. తాజాగా 'ఆపరేషన్ మహదేవ్'లో పహల్గాం ముష్కరులు హతమవడాన్ని విపక్షాలు ఏ కోశానా సంతృప్తి వ్యక్తంచేయలేకపోయారు. మరోకాంగ్రెస్ సీనియర్ నేత పహల్గాం దుష్కృత్యంలో ఉగ్రవాదులను ఉసిగొల్పిన అంశంలో పాక్‌కు క్లీన్ చీట్‌ఇవ్వడం కూడా కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తోంది. పాక్ ఎయిర్ బేస్‌లను ధ్వంసం చేయడం, 125 మంది ఉగ్రవాదులను మట్టుపెట్టడం, 9ఉగ్రవాదుల శిబిరాలను నేలమట్టం చేయడం, ఇవన్నీ ఆపరేషన్ సిందూర్ విజయాలేనని అమిత్ షా స్పష్టం చేసినా ఎందుకో విపక్షాలు మరేదో జరగలేదనే అభిప్రాయపడుతున్నాయి.ఉగ్రవాదులు చైనా రేడియో వ్యవస్థను వాడుకుంటూ సందేహాస్పద సంభాషణలు జరుగుతుండడంతో పహల్గాం ఉగ్రదాడుల్లో పాల్గొన్న ఆచూకీ భారత సైన్యం కనుగొంది కాల్చి పారేసింది.


ఆపరేషన్ సిందూర్‌పై చర్చ చరిత్రలోతుల్లోకి వెళ్లిపోయింది.అమిత్ షా ప్రసంగంలో కాస్త కసి కనిపించింది. ప్రతీకారం తీర్చుకోగలిగామన్న ఆనందం తాండవించింది. చివరకు మాటల యుద్ధంలో అమిత్ షా నేరుగా కాంగ్రెస్‌పై బాణాలు సంధించారు.2005 నుంచి 2009 వరకు కాంగ్రెస్ హయాంలో 27 ఉగ్రదాడులు జరిగితే చేవచచ్చి కూర్చున్నారన్న అంశాన్ని లేవనెత్తారు.భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేసుకున్న ఒప్పందం వల్లనే పాక్ ఆక్రమిత కశ్మీర్ ఉనికిలో ఉందన్న వాదనను తెరపైకి తెచ్చారు. తాతల నాటి సంగతుల ప్రస్తావనతో కాంగ్రెస్ గట్టిగా వాదులాడడం తప్పనిసరి అయిందేమో అన్నట్లు ఎవరి వాణిని వారు వినిపించారు. పాక్ భారీ దాడికి సిద్ధమౌతుందని అమెరికా ఉపాధ్యక్షుడు బెదరించగానే పాక్ బులెట్‌లకు శతఘ్నితో సమాధానమిస్తామని బదులిచ్చామని అంత కంటే 'కాల్పుల విరమణ'లో ట్రంప్ పాత్ర ఏమీలేదని పదేపదే పాలకపక్ష నేతలు స్పష్టం చేశారు. మూడు దేశాలు తప్పమొత్తం ప్రపంచ దేశాలన్నీ భారత్‌కే నైతిక మద్దతు పలకడాన్ని గొప్ప విశేషంగా గుర్తించాల్సిందేనని ప్రధాని మోడీ లోక్‌సభలో 'సిందూర్' పై జరిగిన చర్చలో బదులిచ్చారు. అన్నిరకాల ఉగ్రవాదానికీ కాంగ్రెస్ చేసిన తప్పిదాలేమూలం అని ప్రకటించడం విపక్షం అంగీకరించలేదు.పాక్ ఆక్రమిత కశ్మీర్ స్వాధీనం జరుగుతుందని భారత్ తన సత్తా చూపుతుందనుకుంటున్న తరుణంలో కాల్పుల విరమణ కాంగ్రెస్‌కు నచ్చినట్లులేదు. అందుకే నేమో! ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని ఒకానొక సందర్భంలో స్పష్టంగా ఖండించినా దానిని పరిగణనలోకి తీసుకోకుండా విపక్షాలు ఎదురు వ్యాఖ్యలు చేశాయి.ఉగ్రవాదులు పాకిస్థానీయులు కాదని మాజీ కేంద్రహోంమంత్రి పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి చిర్రెత్తుకొచ్చింది. ఏమయితేనేం పాక్‌ఆక్రమిత కశ్మీర్‌భారత్‌లో కలిసేరోజు ఎంతోదూరంలో లేదని కేంద్రరక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముక్తాయింపునిచ్చారు. లోక్‌సభలో జరిగిన చర్చ ఎలాసాగినా సైనికులకు నైతికస్థైర్యం దెబ్బతీసేదిగా ఉందని అధికారపక్షం కాంగ్రెస్‌పై విరుచుకుపడింది. ఇలా ఇరు పక్షాలు అంగీకరించిన ఒకే అంశంపై విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తీకరిస్తూ సభసాగింది. ఎంతసేపూ జరిగినఅంశాలలో విజయం సాధించామనో, రక్తపాతం తప్పిందనో చర్చకన్నా,వైఫల్యాల పేరిటకొన్ని కొరుకుడుపడని అంశాలను ఎత్తిచూపడమే చర్చలో ప్రధానాంశాలుగా మారాయి.'రాజకీయ సంకల్ప బలం' పేరిట కొత్త ఔచిత్యాలను విపక్షనేత రాహుల్‌గాంధీ ప్రస్తావించడంపెద్దగా స్పందన లేనిదిగా మిగిలిపోయింది. ఎవరి వివరణ వారివ్వగానే అక్కడితో చర్చఆగిపోయి ఉంటే బాగుండేది. కానీ అప్రస్తుత అంశాలతో వాగ్బాణాలు వేసుకోవడం ఈ చర్చ ఇంటా బయటా కొనసాగేందుకు ఆస్కారమిస్తోంది.

గెలుపునకు తుది ఉండదు. ఓటమి ఎన్నటికీ అపాయకారి కాదు. కావలసినదంతా ధైర్యమే.



జార్జ్ మెక్ డొనాల్డ్

మనలో చాలా మందికి ఏమీ తెలియదు. తెలిసిన కొద్దిపాటి జ్ఞానంతో మనల్ని మనం గొప్పగా ఊహించుకుంటాం. ఇదే మన అజ్ఞానం.



సెనెకా

## ప్రజావాక్కు



### ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు

**భారతదేశంలోని** ప్రముఖ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు ఇటీవల తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. 2014నుంచి 2021 వరకు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇతర కేంద్ర సంస్థల్లో 122మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2022-24 మధ్యలోనూ 15కి పైగా ఘటనలు వెలుగు చూశాయి. ఈ విషాద ఘటనలుపోటీ, మార్కుల ఒత్తిడి, తల్లిదండ్రుల అంచనాల భారం, కులపరమైన వివక్ష, మానసిక ఆరోగ్యానికి సరైన సహాయ వ్యతిరేకత వంటి కారణాలతో పెరుగుతోంది. విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు కూడా తీవ్రమైన మానసిక వత్తిడికి దారితీస్తున్నాయి. విద్యా సంస్థల్లో మితిమీరిన పోటీ, మిత్రబంధాల కొరత, వ్యక్తిగత సమస్యలను పంచుకునేందుకు కలిసొచ్చే వాతావరణం లేకపోవడం కూడాప్రధాన కారణాలు. ఇటీవలి ఘటనల్లో కుల వివక్ష, ఆర్థిక అసమానతల వల్లకూడావిద్యార్థులుతీవ్రమనోభంగానికి గురవుతున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### దరఖాస్తులను పరిశీలించాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి. గత సంవత్సరం ఏప్రిల్ నెల నుండి నేటికీ దాదాపు సంవత్సర కాలం పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి. ఇండ్లస్థలాల ఆక్రమణం గురించి రెవెన్యూ అధికారులకు పోలీస్‌అధికారులకు ఇచ్చి సంవత్సరకాలం నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగివేసారిపోవడం జరుగుతుంది.దరఖాస్తుదారులలోవికలాంగులు ఎస్సీఎస్టీ దరఖాస్తుదారులు ఉన్నారు.

- రాపాక రవీందర్, జనగామ

### నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలి

**భూమి** చదును కార్యక్రమాల కింద విస్తృత భూమి సాగులోకి వచ్చేఅవకాశం ఉంది.వ్యవసాయ అవసరాల కోసమే నిర్మించిన శ్రీపాద సాగర్ ఎత్తిపోతల పథకంతో పాటు కరీంనగర్‌లో నిర్మించిన లోయర్ మానేరు డ్యాం, అప్పర్ మానేరులాంటి ప్రాజెక్ట్స్‌తోపాటు కాళేశ్వరం ద్వారా నిర్మించిన గొలుసుకట్టు డ్యాంలు తెలంగాణలో నీటి పారుదల సౌకర్యాలు పెరిగినవి. ఇంకా అభివృద్ధి చేయాలి.

- భారత అవినాష్, జనగామ

### టిసిఎస్ లేఆఫ్

**అత్యధిక** లాభాలు పొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తమ కంపెనీ నుంచి 12000 మంది మధ్య, సీనియర్ సర్వీసు కలిగిన ఉద్యోగులను లే ఆఫ్ ద్వారా తొలగించాలని తీసుకున్న నిర్ణయం ఉద్యోగులలో తీవ్రనిరాశ,నిస్పృహలు చోటు చేసుకోవడం ఖాయం. అలాగే మైక్రోసాఫ్ట్ కంపెనీ కూడా 9000 మంది తమఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. మధ్య వయసు దరిదాపులకు వస్తున్న వీరు మరల ఎక్కడ ఉద్యోగం వెతుక్కోవాలి? ఎవరు తీసుకుంటారు? ఈ తొలగింపులకు కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.దీనిద్వారా ఐటి సంస్థలు ఉద్యోగులకన్నా అధికమైన ప్రయోజనం కలుగుతుందట. ఏటా లక్షల్లో ఇంజనీర్లు తయారవుతున్నారు. వేలల్లోనే ఉపాధి అవకాశాలు ఉంటాయి. నిరుద్యోగ రాక్షసి వికృత చేష్టలు చేసే అవకాశం పుష్కలంగా ఉంటుంది.భవిష్యత్తు భయంకరంగా కనబడుతోంది.టెక్నాలజి పెరుగుదల వినాశనానికి దారితీయకూడదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ పరిష్కారానికి కొత్తదారులు కనిపెట్టవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సబ్సిడీ చేప పిల్లలు పంపిణీ చేయాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వర్షకాలం ప్రారంభమైన నేపథ్యంలో మత్స్యకారులరు సబ్సిడీ చేప పిల్లలు ఇప్పటికీ అందించలేదు. పంపిణీలో జాప్యం జరుగుతుంది. దీంతో మత్స్యపుకారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఏర్పాట్లు చేయాలి. వర్షకాలం ప్రారంభమైన ఇప్పటికీ చాలారోజులైంది.కావునా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులలో, చేప పిల్లలను వదలడానికి అధికారులు స్పందించి వెంటనే సబ్సిడీ చేప పిల్లలను పంపిణీ చేయాలి.

_మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

### పేదల గురించి ఆలోచించండి

**వయసులో** ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్న వారికి డబ్బులివ్వడం తప్పు అవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పని చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పెనపలా అవుతుంది.కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచటమే కాదు, పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

మన విక్రిత ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీవన నైపుణ్యాలపై ఆధునిక టెక్నాలజీ ప్రభావం

**అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యావ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జటిలమైన అత్యవసర పరిస్థితులను చేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి. కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమా జానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకో వడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యాస్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది.**

దాడిశెట్టి శ్యామ్ కుమార్

అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక ఉపకరణాల వినియోగం సాంప్రదాయ మానవీయ విలువలు కలిగిన జీవన విధానాలలో సమ్మిళితమై పురోగమిస్తుండటం, ఫలితంగా తార్కికంగా ఆలోచించే పద్ధతిక్రమంగా కనుమరుగైపోతూ మానవీయ కోణంలో ఆలోచించే విధానం మానవ సంబంధాలు జీవన నైపుణ్యాల మధ్య వ్యత్యాసం పెరుగుతుందా అనే సంశయం ఏర్పడుతుంది. సహజమైన మానవ మేధస్సు శాస్త్రవేత్తల ఆలోచన విధానాలకు ప్రతిరూపమైన కంప్యూటర్ పరిజ్ఞానం మీద ప్రతి విషయానికి ఆధారపడటమే కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమాచార వ్యవస్థ జీవన విధానాల్లో అవసరాలకు అనుగుణమైనటువంటి సౌకర్యాలతో ఎదురయ్యే అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే రీతిలో టెక్నాలజీ అందుబాటులోకి వస్తున్నప్పటికీ సమాజంలో మనుషుల మధ్య మానవతా విలువలు ఆత్మీయత అనురాగాలకు దూరంగా ఎవరికి వారు యమునా తీరే అనే రీతిలో మానవ సంబంధాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థలు మరింత దూరం పెంచుతున్నాయి. వీటికితోడు కృత్రిమ మేధాశక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర టెక్నాలజీ వ్యవస్థలో సాంప్రదాయ విచక్షణ ఆలోచన విధానాలు చాలావరకు నిశ్శబ్దంగానే ఉంటున్నట్టు గోచరిస్తుంటుంది. ఒక విషయంపై ఆలోచించే విధానాలు స్వల్ప వ్యవధుల్లోనే సాంకేతికతో సౌలభ్యంగా మారుతున్నప్పటికీ సహజమైన మానవుని, మేధాశక్తి క్రమక్రమంగా కుదించిపోయే పరిస్థితులు రాక మానవేమోనని అనిపిస్తుంది. దీనికి కారణం సమాజంలోని మారుమూల ప్రాంతాలకు సైతం స్మార్ట్ ఫోన్ వినియోగం మానవుని ఒంటరిగా కూర్చుని అనుబంధాలకు ఆత్మీయతలకు దృశ్యరూపమే సమాధానం అనే రీతిలో నేటి ఆధునిక జీవన విధానాలను శాసిస్తుండడం గమనార్హం. విద్యార్థుల బాల్య దశ ప్రస్తుత ప్రపంచంలో ఆధునికతతో సమ్మిళితమైపోతున్నది. పుట్టిన పిల్లవానికి సమాజపరమైన అవగాహన వచ్చే వరకే సాంకేతిక ఉపకరణాలు పరిసరాల్లో ప్రభావితం చేస్తున్నాయి. పాఠశాల ప్రాథమిక విద్యా వ్యవస్థకు ముందు తల్లిదండ్రుల దగ్గర బాల్యంలో అనుకరణ మధ్య గడచిన కాలం ఒక ఎత్తు అయితే ప్రాథమిక విద్యా స్థాయిలో సహజసిద్ధమైన ఆలోచన కలిగి ఉన్న విద్యార్థి తరగతి గది నాలుగోడల మధ్య తప్పనిసరి అయి సాంకేతిక ఉపకరణాల పరిసరాల్లో ఉన్నటువంటి విషయాలపై సహజమైన రీతిలో ప్రతిస్పందించకపోవడం,సొంతంగా తెలుసుకోవాలనే ఆలోచనలో ఉన్న ఇష్టాన్ని కష్టంగానే పరిమితులకు లోబడి సర్దుబాటు చేసుకోవడం జరుగుతుందా అనే సందేహం ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో అవగతకం కాక మానవు. బాల్య దశలో ఉండే



సహజసిద్ధమైన ఆలోచనలు జీవులపై సానుభూతి వ్యక్తపరిచే విధానాలు వంటి విషయాల్లో కృత్రిమ సాంకేతికత మానవ మేధస్సుపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందనే భిన్న అభిప్రాయాలు సమాజంలో లేకపోలేదు. ఇందుకు ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే మానవ కోణంలో ఆలోచించే విధానాలను వ్యక్తపరిచే భావన నైపుణ్యాలను పెంపొందించవలసిన ఆవశ్యకత బోధకులపై ఉంటుందేమో. సహజ సిద్ధమైనటువంటి మానవ మేధస్సు చుట్టూ ఉన్న పరిసరాలపై సమీప దూరంలో కాకుండా టెక్నాలజీ ఉపకరణాలకే అతుక్కుపోయి ప్రపంచాన్ని అంతా ఒంటరిగా దృశ్యరూపంలో చూడటానికే అధిక కాలాన్ని వెచ్చించవలసిన పరిస్థితులు ప్రస్తుత సమాజంలో గోచరిస్తుండటం శోచనీయం. మానవుని అవసరాలకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమై కానీ మానవ సంబంధాల మధ్య అది కొంత ఎడబాటుని కలిగిస్తున్నదని చెప్పవచ్చు.పారిశ్రామిక,వ్యవసాయ, విద్యా, వైద్య తదితర రంగాలలో ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం మానవునికి ఎంతో సహకరిస్తున్నప్పటికీ మానవుని సహజ సిద్ధమైన ఆత్మీయత అనురాగాలు అనుబంధాల మధ్యకొంత దూరాన్ని పెంచే పరిస్థితులు ఏర్పడుతున్నాయనే సంశయం కలగక మానదు. విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగే దశలో కౌమారదశకు సమీపంగా తన భావోద్వేగాలను వ్యక్తపరిచేందుకు అనువైన పరిస్థితులు తన చుట్టూ ప్రతిబింబిస్తూనే ఉంటాయి. ఇందుకు అనుగుణంగా ఏది తప్పు, ఏది ఒప్పు అనే విచక్షణ ధోరణి స్వీయ ఆలోచనత్మక విధానాలను బహిర్గతపరిచే విషయంలో విభిన్నమైన రీతిలో ఎదురయ్యే సంఘటనలపై సృజనాత్మక ఆలోచన విధానంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు నిర్దిష్టమైనలక్ష్యాలను ఏర్పరచుకునేందుకు ఆధ్యాత్మికతతో కూడిన విషయపరిజ్ఞానం అవసరమే. అధునాతన సాంకేతికత పరిజ్ఞానంతో మానవతా విలువలు, ఆత్మీయ అనుబంధాలకు ప్రాధాన్యతనిస్తూనే సరైన దిశానిర్దేశంతో సద్విమర్శనాత్మక ఆలోచన మార్గాలను అన్వేషిస్తూ కౌమార దశ నుండే సాంప్రదాయ ఆధునిక సాంకేతిక పద్ధతుల మేళవింపులో జీవితంలో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహనను పెంపొందించుకోవల్సి ఉంటుంది అనేభావన లేకపోలేదు. విద్యా వ్యవస్థలో ఉన్నత స్థాయి దశ నుండే విద్యార్థుల్లో పరస్పర భావాలు స్వీకరించే స్వభావం, ఇతరుల పట్ల ద్వేషం లేని, ఆత్మీయ సంబంధాలను పటిష్టవంతం చేసుకోవాల్సిన ఆవశ్యకత లాంటి అంశాలపై బోధకులు తర్ఫీదు ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం శాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం మానవులకు జటిలమైన అత్యవసర పరిస్థితులను చేధించడంలో ఉపకరణాలుగా సహకరిస్తాయి.కానీ సహజ సిద్ధమైన మానవీయ విలువల్లో మానవ సంబంధాలు జీవన విధానాల్లో సమాజానికి ఉపయోగకరమైన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడానికి విద్యతోపాటు, సభ్యత, సంస్కారం కలిగినటువంటి మానవీయ దృక్కోణాలను పాఠశాల విద్యా స్థాయి నుండే తెలుసుకోవాల్సిన అవసరం కొంతైనా ఉంటుంది. ఏది ఏమైనా సమాజంలో కాలక్రమేణా వచ్చే జీవనవిధానాల్లో మానసిక శారీరక పరిస్థితుల్లో ఎదురయ్యే ఆటుపోట్లు అనేక సమస్యలను ఎదుర్కొనేందుకు స్వేచ్ఛ భావవ్యక్తీకరణతో ఆరోగ్యకరమైన, ప్రశాంతమైనటువంటి జీవన విధానాలను అలవర్చుకోవాలి. తనచుట్టూ పరిసరాల్లో సమూహాలతో నిరంతరం మంచి సంబంధాలు కలిగి మానవీయ కోణంలో ఉపయుక్తమైనటువంటి విధానాలతో అత్యాధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మానవ మనుగడలో మానవ సంబంధాలపట్ల సరైన వైఖరి కలిగి ఉండేవిధంగా భవిష్యత్ పౌర సమాజం కోసం ప్రతిఒక్కరూ నిర్దిష్టమైన జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ●

# విద్యార్థులకు 'సృజనాత్మక బోధన' పెంచాలి

తరిగోపుల నారాయణస్వామి

**ఆం**ధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిరంతరం మార్పులకు లోనవుతున్నది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల శ్రేణి అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. అయితే, వీటి అమలులో విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టకుండా తీసుకునే కొన్ని నిర్ణయాలు, ముఖ్యంగా బోధనేతర కార్యక్రమాలపై దృష్టిసారించడం విద్యార్థులపై నష్టాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పాఠ్యబోధన కంటే జాతీయ పఠనోద్యమం, మన బడి-నాడు నేడు, జాతీయ పథకాల అమలు, వొకేషనల్ శిక్షణలు, అభ్యాస పరీక్షలు, పరిశీలనా పత్రాలు, ఎంపికల పరీక్షల నిర్వహణ, సర్వేలు, పర్యవేక్షణ మోడ్యూళ్లు, ప్రగతి నివేదికలు, పబ్లిక్ రివ్యూ మీటింగ్‌లు వంటి ఎన్నో కార్యక్రమాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు తరగతుల బదులుగా ఈ కార్యక్రమాల నిర్వహణకే సమయం కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థుల పాఠ్యబోధన తీవ్రంగా దెబ్బతింటోంది. దీనివల్ల విద్యార్థులు పాఠ్యపుస్తకాలపై పట్టుదలగా అధ్యయనానికి దూరమవుతున్నారు. పదో తరగతి వంటి కీలకస్థాయిలో కూడా విద్యార్థులకు తగినవిధంగా సిలబస్ పూర్తి చేయాలంటే గణనీయంగా సమయం అవసరం. కానీ తరచూ జరిగే బోధనేతర కార్యక్రమాలు చదువుల మాలిన్యానికి దారి తీస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలల విషయానికొస్తే, అక్కడ బోధనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, శిక్షణ పద్ధతులు శ్రద్ధగా అమలవుతున్నాయి. అక్కడ ప్రభుత్వ కార్యక్రమాలుండవు. బోధనను ప్రధానంగా తీసుకుని, విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధంగా తయారు చేస్తున్నారు. ఫలితంగా విద్యా ప్రామా



ణికత, ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటున్నది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో వెనుకబడుతున్నారు. ఇక్కడే ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. ప్రభుత్వం విద్యను నైతికంగా అందించాలన్న ఉద్దేశంతో ఉందా? లేకపోతే విద్యార్థులు చదువుపై మక్కువ కోల్పోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అస్తిత్వం క్రమంగా తగ్గిపోవడానికే ఈ పరిస్థితులు దారితీస్తున్నాయా? ప్రజా వ్యవస్థలో సమాన విద్యావకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా విభేదభరిత దృక్పథాన్ని అనుసరించడం అభ్యంతరకరం. అధికారులు ప్రైవేటు పాఠశాలలపై తరచూ తనిఖీలు చేస్తూ 'బోధన తప్ప ఇతర కార్యక్రమాలు ఉండకూడదు' అనే నియమాలు అమలు చేస్తుంటారు. మరి అదే నియమం ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు వర్తించదు? ఉపాధ్యాయుల సమయాన్ని శిక్షణలకూ, సమావేశాలకూ వినియోగించడం కాకుండా బోధనకు అనుమతిస్తే విద్యార్థులకు మెరుగైన మౌలిక విద్య కల్పించగలుగుతారు. ఈ పరిస్థితిని మార్చాలంటే మూడు కీలకఅంశాలపై దృష్టిసారించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు కనీసం 80శాతం సమయాన్ని కేటాయించాలి. అనవసరమైన బోధనేతర కార్యక్రమాల నిర్వహణపై నియంత్రణ అవసరం. ఉపాధ్యాయులను అకాడమిక్ పనులలో నిమగ్నం చేసేందుకు వేరే శాఖల కార్యక్ర మాల నుండి విముక్తి ఇవ్వాలి. విద్యార్థుల చదువుపై మళ్లీ ఆసక్తి కలిగించేలా సృజ నాత్మక బోధనా విధానాలు తీసుకురావాలి. సారాంశంగా చెప్పాలంటే, బోధనేతర కార్యక్రమాల మోయలేని భారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోంది. ప్రభుత్వం నిజంగా సమర్థవంత మైన విద్యను అందించాలనుకుంటే, బోధనకు ప్రాధాన్యత నిచ్చే విధానాలపై దృష్టి సారించాలి. లేకపోతే 'బడి బడిలా ఉండదు - చదువు చదువులా ఉండదు' అన్న వాక్యం వాస్తవమైపోతుంది. ●

# రైలు రాయితీల కొనసాగింపు సామాజిక అవసరం

అప్పన్న గొనప

**భా**రతదేశ రైల్వే వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజారవాణా వ్యవస్థల్లో ఒకటి. రోజుకు సుమారు 2.3 కోట్ల మంది ప్రయాణికులు ఈ రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఈ సంఖ్యలో చాలామంది వృద్ధులు, ఉద్యోగులు, చిన్న వేతనదారులు వంటి సామాన్యులే ఎక్కువ. అలాంటి రవాణా వ్యవస్థలో వృద్ధులు గతంలో కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు పొందుతూ వచ్చారు. వృద్ధుల కోసం ప్రయాణ టిక్కెట్లపై రాయితీలు, పాత్రికేయులకు ఉచిత రైలు పాస్‌లు ఇవ్వడం ఒక సమయంలో సాధారణంగా ఉండేది. కానీ 2020లో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రజలు అప్పట్లో ఆ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు. అయితే ఇప్పుడు కరోనా ప్రభావం తగ్గిపోయిన తర్వాత కూడా రాయితీలను పునరుద్ధరించకుండా కేంద్రం వెనకడుగు వేయడం, ఈ ప్రయోజనాలను శాశ్వతంగా రద్దు చేసేలా వ్యవహరించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వాస్తవానికి, 2019 వరకు భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50శాతం రాయితీ అందించేది. భారతదేశ జనాభాలో సుమారు 10 శాతం మంది వృద్ధులే. 2021 జనాభా గణాంకాల ప్రకారం, భారతదేశంలో వృద్ధుల సంఖ్య 14.9 కోట్లు. వీరిలో ఎక్కువ మంది స్వతంత్రంగా జీవించే వారు, లేదా కేవలం పెన్షన్లపై ఆధారపడి ఉండే వారు. వారికి రైలు ప్రయాణ రాయితీలు అనేవి చిన్న ఊపిరిలాంటి సాయం. వైద్య సేవలు పొందడానికి, కుటుంబాన్ని కలవడానికి, మతపరమైన యాత్రలు చేయడానికి ఈ వృద్ధులు రైళ్లను ఎన్నుకుంటారు. వారు సాధారణంగా 300 నుంచి 800 కిలోమీటర్ల దూరాలు ప్రయాణించాల్సి వస్తుంది. టికెట్ ధరల పెరుగుదల నేపథ్యంలో రాయితీ లేకుండా ప్రయాణించడం చాలా మందికి అసాధ్యం అయిపోయింది. ఒక పింఛన్‌దారుడు నెలకు రూ.1500-2000 పెన్షన్ అందుకుంటే, ఒక్క ప్రయాణానికి రూ. 1000 ఖర్చవడం కష్టంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో చిన్న పత్రికలు, ఆన్‌లైన్ మీడియా, ప్రాంతీయ ఛానెల్స్‌కు పనిచేసే పాత్రికేయులు రోజు వారి సంఘటనలను కవర్ చేయడం కోసం తరచూ రైల్లో ప్రయాణించేవారు. వయస్సుతో సంబంధం లేకుండా, వారు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రం ఆధారంగా రైలు పాస్ పొందగలిగేవారు. ఇది వారి వృత్తి కర్తవ్యాన్ని సులభతరం చేయడమే కాక, మీడియా స్వేచ్ఛకు కూడా అండగా ఉండేది. ఇప్పుడు ఆ పాస్‌లు రద్దయ్యే లేదా నిలిపివేయబడినందువల్ల, వారు ఖర్చులను తమ జీతాల నుంచి భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రజలకు సమాచారాన్ని అందించే ప్రక్రియలో పెద్ద ఆటంకంగా మారుతోంది. ప్రభుత్వం చెబుతున్న ప్రధాన కారణం కోవిడ్ వల్ల ఏర్పడిన ఆర్థిక భారం. అయితే ఇదే కేంద్ర ప్రభుత్వం వందే భారత్, బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చుచేస్తోంది. 2023-24 రైల్వే బడ్జెట్‌లో రూ.2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించబడింది. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు, పాత్రికేయులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదు. ఇది రాజకీయ ప్రాధాన్యతా లోపం. 2019లో కేంద్రం తెలిపిన ప్రకారం, వృద్ధుల రాయితీల వల్ల రైల్వే శాఖకు వార్షికంగా



రూ.1600 కోట్ల నష్టం జరుగుతోందట. కానీ అదే సంవత్సరం రైల్వేలు ప్రకటనలకే రూ. 1200 కోట్లకు పైగా ఖర్చుపెట్టాయి. దీంతో ఈ 'నష్టం' వాదన ఎంత నీరుగారినదో స్పష్టమవుతుంది. ఈ సమస్య వృద్ధుల ఆత్మగౌరవానికి సంబంధించినది. దేశం అభివృద్ధిలో తమ వంతు కృషి చేసిన తరువాత, వారు గౌరవంగా జీవించాలన్నదే వారి ఆశ. ప్రభుత్వంవారు దేశానికి చేసిన సేవను గుర్తించి కనీస రాయితీ రూపంలో గౌరవించాల్సింది. ఇదే విదేశీ దేశాల్లో జరుగుతోంది. ఉదాహరణకు బ్రిటన్‌లో వృద్ధులకు ఫ్రీడమ్ పాస్ ద్వారా ఉచిత బస్సు, ట్రైన్ ప్రయాణాలు కల్పిస్తున్నారు. జర్మనీ, జపాన్, కెనడా వంటి దేశాల్లో వృద్ధుల ప్రయాణ అవసరాలను ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. అలాంటిదే మనదేశంలో అవసరమైన వేళ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోంది. పాత్రికేయుల విషయంలోనూ ఇదే నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఇటీవల ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, నిర్ణయాలపై ప్రశ్నించే మీడియా వర్గాలను ప్రభుత్వం ఎదుర్కొంటున్న తీరు బహిరంగంగానే కనిపిస్తోంది. రైల్వే పాస్‌లు లేకపోవడం ఒక చిన్న చర్యలా కనిపించినా, దీని ప్రభావం పెద్దది. గ్రామీణ పట్టణ నేపథ్యానికి చెందిన పాత్రికేయులకు ఇది ఆర్థికంగా గట్టి దెబ్బ. వార్తలు సేకరించేందుకు, ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడానికి వారు చేసే కృషికి ఇది అడ్డంకిగా మారింది. దీని ప్రభావం చివరికి ప్రజల మీదకే పడుతుంది. ఎందుకంటే ప్రజలకు అవసరమైన సమాచారం వారికి అందదు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా పలువురు పౌర సంఘాలు, వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు ప్రభుత్వానికి పలు వినతులు సమర్పించాయి. కానీ ఇప్పటికీ కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన లేదు. పార్లమెంటులో అడిగిన ప్రశ్నలకు కూడా వదులుగా సమాధానాలు వస్తున్నాయి. దీన్ని చూస్తే ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యతగా పరిగణించడం లేదు అనే అభిప్రాయం బలపడుతోంది. వాస్తవానికి, ఇది కేవలం నిధుల సమస్య కాదని, ఉద్దేశపూర్వకంగా తీసుకున్న నిర్లక్ష్య చర్య అని అనిపిస్తోంది.ఇది రాజకీయంగా కూడా కేంద్రానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. 2024లోక్‌సభ ఎన్నికల్లో, పలు రాష్ట్రాల్లో వృద్ధుల ఓటింగ్ శాతం అధికంగా నమోదైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు అధికంగా ఓటు హక్కు వినియోగించారు. వృద్ధులు బీజేపీకి మద్దతు ఇచ్చిన వర్గాల్లో ఒకటిగా పరిగణించబడ్డారు. అలాంటి తరుణంలో వారిపై ఈ విధంగా మానవతా దృష్టి లేకుండా వ్యవహరించడం రాజకీయంగా కూడా ప్రమాదకరం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ రాయితీలను పునరుద్ధరించాలి. వృద్ధులకు ప్రయాణ రాయితీ ఇవ్వడం కేవలం టికెట్ డిస్కౌంట్ కాదు - అది వారి జీవితాన్ని గౌరవించే చర్య. పాత్రికేయులకు పాస్‌లు కల్పించడం కూడా మీడియా స్వేచ్ఛను సమర్థించే చర్య. ఇది పెద్ద పెట్టుబడి కాదు, మానవీయతను ప్రతిబింబించే నిర్ణయం. ఇప్పుడు సమాజం మొత్తం కలిసి గళమెత్తాల్సిన సమయం ఇది. వృద్ధుల సంఘాలు, పాత్రికేయ సంఘాలు, సామాజిక సంస్థలు ఈ అంశాన్ని తిరిగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి. డిజిటల్ సంతకాల ఉద్యమాలు, ప్రజాప్రాతినిధ్య వినతిపత్రాలు, శాంతియుత ఆందోళనలు వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రభుత్వాన్ని కదిలించాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రజలపై ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతే చివరి మాట. ప్రభుత్వంలో మార్పు తేవాలంటే, ప్రజల ఒత్తిడే మార్గం. రాయితీలు మౌలిక హక్కులు కాకపోయినా, మానవతా హక్కులుగానీ, సామాజిక న్యాయానికి ప్రతీకలుగానీ పరిగణించాల్సినవి. కేంద్రం ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించి సామాజిక సమానత్వాన్ని నిలబెట్టే నిర్ణయం తీసుకోవాలి. ●

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**యడ్లపాడు, జులై 30, ప్రభాతవార్త :** వైద్య శాలలో యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 27వ తేది మండల పరిధిలోని తిమ్మాపురం సమీపంలోని జాతీయ రహదారి ఫైఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి బిరుదు చందు చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటికే ఒకరు మృతి చెందారని, ఇప్పుడు రెండవ వ్యక్తి మృతి చెందటం జరిగిందని మూడవ వ్యక్తి దిలీఫ్ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతదేహానికి గుంటూరు ప్రభుత్వ అసుపత్రి నందు పంచనామా నిర్వహించటం జరిగిందన్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

# అమరావతి వార్త

## రవాణాశాఖ ప్రతిష్టను ఇనుమడింప చేసేందుకు అందరూ కృషి చేయాలి

### జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ డాక్టర్ వడ్డే సుందర్

**విజయవాడ,జులై 30,ప్రభాతవార్త:** రవాణా శాఖ ప్రతిష్టన మరింత ఇనుమడింపచేసేందుకు అధికారులు,సిబ్బంది కృషి చేయాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పదోన్నతులపై త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటానని రవాణా శాఖ జాయింట్ చేందుకు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాహన సారకథి పోర్టల్ నిర్వహణ మరింత సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటానన్నారు. రవాణా శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంటులుగా, కానిస్టేబుల్ నుండి హెడ్



ట్రాన్స్‌పోర్టు కమీషనర్ డాక్టర్ వడ్డే సుందర్ తెలిపారు. రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం తొలిసారి విజయవాడ జిల్లా రవాణా శాఖ కార్యాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సేవలను సిబ్బంది నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ ద్వారా వాహన యజమానులు,డ్రైవర్లకు ప్రభుత్వం పరంగా అందించే సేవల్లో అత్యంత పారదర్శకత పాటించడం ద్వారా శాఖ ప్రతిష్టను పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రవాణా శాఖ వాహన సారధి పోర్టల్ ద్వారా సేవలందించడంతో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను అధిగమిం కానిస్టేబుల్ పదోన్నతులపై త్వరలో నిర్ణయం తీసుకొని పదోన్నతులు కల్పిస్తావ ఎన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్దేశించిన సమయానికి పరిష్కరించి నివేదికలు సమర్పించాలని,డాష్ బోర్డు నందు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఉన్నతాధికారులకు సూచించారు. కార్యాలయ సందర్శనకు విచ్చేసిన ఆర్‌జెడి డాక్టర్ వడ్డే సుందర్‌కు ఆర్‌టిఓలు ఆర్.ప్రవీణ్ కె.వెంకటేశ్వం ౹రావు,రవాణా శాఖ ఉద్యోగుల సంఘ జోనల్ అధ్యక్షులు ఎం.రాజుబాబు, కార్యదర్శి కెవివి నాగమురళి,కార్యాలయ పరిపాలన అధికారులు సత్యన్నారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

# ఆంధ్రప్రదేశ్‌లో జిసిసి సెంటర్ ఏర్పాటు చేయండి

### ఏబీమ్ కన్సల్టింగ్ ఎండి యానోటోమోకాజుతో మంత్రి లోకేష్ భేటీ

**గుంటూరు,జులై 30,ప్రభాతవార్త ప్రతినిధి**

ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ యానో టోమోకాజుతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐటితోపాటు డాటా సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో జిసిసి సెంటర్ల ఏర్పాటుకు పలు అంతర్జాతీయ సంస్థలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల ఎఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జిసిసి ఏర్పాటుకు ఎంఓయు కుదుర్చుకుందని చెప్పారు. జిసిసిలకు అన్నివిధాలా అనుకూలమైన ఎకోసిస్టమ్ కలిగిన విశాఖపట్నంలో ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జిసిసి) ఏర్పాటు చేయాలని కోరారు. ఎపిలో స్కిల్డ్ వర్క్ ఫోర్స్, కాస్ట్ అడ్వంటేజ్‌ను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపికచేసుకోవాలని



సూచించారు. దీనిపై ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ యానో టోమోకాజు స్పందిస్తూ. కన్సల్టింగ్ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్ మెంట్ ఐటి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్ సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్ ల్యాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు దాదాపు 1200మంది నిపుణులైన కన్సల్టెంట్లు ఉన్నారని తెలిపారు. భారత్ లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.

## విధ్వంస పాలన నుండి వికాసం వైపు రాష్ట్రం

### -సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించిన తెనాలి శ్రావణ్‌కుమార్

**తుళ్ళూరు,జూలై 30,ప్రభాతవార్త :** జగన్ హాయాంలో జరిగిన విధ్వంస పాలన నుంచి ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని వికాసం



వైపు తీసుకెళ్తోందని గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు,తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు.బుధవారం ఉద్దండ్రాయుని పాలెం లో "సుపరిపాలనలో తొలి అడుగు"కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు,అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కూటమి పాలనలో పారదర్శకత,సంక్షేమ పథకాల అమలులో స్పష్టత,అభివృద్ధిపై నిబద్ధతతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

## తండ్రిని చంపిన తనయునకు జీవితఖైదు

**నాదెండ్ల,జులై30,ప్రభాతవార్త:** ఆస్తి ఇవ్వ లేదనే అక్కసుతో తండ్రిని దారుణంగా హతమార్చినట్లు నేరం రుజువవ్వడంతో నిందితుడు నాదెండ్ల మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన గొట్టిపాటి కాంతారావుకు జీవితఖైదు,రూ10వేలు జరిమానా విదిస్తూ నరసరావుపేట 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి నేతి సత్యశ్రీ బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు రోశయ్యకు రెండు పెళ్లిళ్ల అయ్యాయి. రోశయ్యకు 3 ఎకరాల పొలం ఉంది. మొదటి భార్య కుమారునికి ఒక ఎకరం, రెండవ కుమారుడైన నిందితుడు కాంతారావుకు రోశయ్య ఒక ఎకరం పొలం పంచియిచ్చాడు. మిగిలిని ఎకరం పొలం తనకోసం ఉంచుకున్నాడు. దుర్వసనాలకు లోనైన నిందితుడు కాంతారావు ఆ ఎకరం పొలం కూడా తనపేరున రాయమని తండ్రి రోశయ్యను వేదిస్తూ ఉండేవాడు. ఈ నేపద్యంలో రోశయ్యను 2019 మే 26వ తేదిన బందువలు శుభకార్యానికని మోటార్ సైకిల్‌పై ఎక్కించుకొని నాదెండ్ల, ఎండుగుంపాలెం గ్రామల మద్యకల నక్కవాగు వద్ద తండ్రి రోశయ్యను గొంతుకోసి దారుణంగా హతమార్చాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న చిలకలూరిపేట రూరల్ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు అవ్వడంతో పైవిధంగా కోర్టు తీర్పు వెలువరించిందని నాదెండ్ల ఎస్ఐ పుల్లారావు బుధవారం విలేకరులకు తెలియచేశారు.

## లారీ ఢీకొని విద్యార్థి మృతి

**గుంటూరు,జులై 30,ప్రభాతవార్త :** పొన్నూరు రోడ్డులో లారీ ఢీకొని మృతిచెందిన 9వ తరగతి విద్యార్థి ఆనందపేట 9వ లైనుకు చెందిన షేక్. షాహిద్ అహ్మద్ (13)గా పోలీసులు నిర్ధారించారు. స్కూల్కి వెళ్లడానికి రెడీ అయిన షాహిద్ స్కూటీ వేసుకుని పెన్ను కోసం బయటకు వచ్చాడు. ఈ క్రమంలో రేషన్ బియ్యం సరఫరా చేసే లారీ ఆ విద్యార్థిని మృత్యు రూపంలో కబళించింది. పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్పొరేషన్‌కు చెందిన కాంప్లెక్స్‌లలో ఎటువంటి మరమ్మత్తులు ఉండకూడదు : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జులై 30,ప్రభాతవార్త:** వస్త్రలత,సితార సెంటర్,చిట్టినగర్ కాంప్లెక్స్ లో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ కాంప్లెక్లలలో ఎటువంటి మరమ్మత్తులు ఉండ కూడదని,ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీరింగ్ ఆదేశించినప్పటికి,ఇంకా ఎందుకు చేపట్టలేదని అధికారులను ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ సమన్వయంతో మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్టీసి వర్క్‌షాపు రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను



సిబ్బంది సమన్వయంతో త్వరగా మరమ్మత్తులు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. చిట్టినగర్ స్వరంగంలో పెయింట్లను పూర్తి చేసి త్వరగా మరికొన్ని లైట్లను అమర్చాలని అధికారులను ఆదేశించారు. ఒన్ టౌన్‌లో బ్రిడ్జి పరిశీలించి, గతవారం మరమ్మత్తులు చేపట్టాలని పరిశీలించి,త్రాగునీటి,వాడుకనీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కల్గకుండా చూసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి జాప్యం లేకుండా నోడల్ ఆఫీసర్లు నిరంతరం తమ తమ అన్న క్యాంటీన్‌లను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## టిటిడిలో అష్టబంధన ద్రవ్యారాధన,మహాశాంతి హోమాలు,ఉష్ణబంధం పూజాదికాలు

**విజయవాడ,జులై 30,ప్రభాతవార్త:** టిటిడికి అనుబంధంగా ఉన్న విజయవాడ,పున్నమితోట లోని టిటిడి,వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం నుండి అష్టబంధన జీర్ణోద్దారణ మహా సంప్రోక్షణ కార్యక్రమం



ప్రారంభమైంది. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు అష్టబంధన ద్రవ్యారాధనం, మహాశాంతి హోమాలు,ఉష్ణబంధనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి 6.30 వరకు విశేష మహాశాంతి తిరుమంజనం ,ధాన్యాది .వాసం,సర్వదైవత్య హోమం, సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు దోయ ప్రాయశ్చిత్త హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లిఖార్జున రావు,లలిత,తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు,ఆలయ ప్రధాన అర్చకులు మురళీ కృష్ణ,శశికిరణ్, ఆనందకృష్ణ, భక్తులు, న్యాయవాదులు విజయ్‌కుమార్,పడవల ఏడుక ొండలు,వీరంకి ప్రసాద్,సంజీవరెడ్డి ,రాజేశ్వరి, తులసి,శాంతి, మురళి దంపతులు, వెన్నా నారాయణరావు,వేణు, వెంకటేశ్వరరావు, ప్రసాద ౹రెడ్డి, ఆలయ సిబ్బంది,వేదపండితులు పాల్గొన్నారు.

## ఆస్థి పన్నుపై పేరు మార్పు చేసుకోండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ,జులై 30,ప్రభాతవార్త:** ఆస్థి పన్నుపై పేరు మార్పుకు మ్యుటేషన్ సేవలను వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆగస్టు 1 నుండి రాష్ట్రమంతటా ఈ సేవలు ఉన్నాయని,రిజిస్ట్రేషన్ జరుగుతున్న సమయంలోనే ఆస్థి పన్ను లోని పేరు మార్పు జరుగుతుందని తెలిపారు. ఆస్థుల రిజిస్ట్రేషన్ సమయం లోనే చేస్తే పన్ను పేరు మార్పుకు జాప్యం తొలగించేందుకు ప్రభుత్వం ఈజ్ ఆఫ్ గవర్నెన్స్‌లో భాగంగా మ్యుటేషన్ ప్రక్రియను సుల భతరం చేసిందన్నారు. ఇకపై ఆస్థులు కొనుగోలు,అమ్మకాలు జరిగినప్పుడు పన్ను మార్పుకు కార్పొరేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయం లోనే ఆస్థి,ఖాళీ స్థలాలపై ఉన్న పాత బకాయిలు చెల్లించి,



పన్ను పేరు మార్పుకు సంబంధించిన మ్యుటేషన్ ఛార్జీలు చెల్లించిన వెంటనే పన్ను మార్పు పేరు పత్రంకు ఎటువంటి జాప్యం లేకుండా మ్యుటేషన్ పత్రాలు పొందవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఈ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## నారా లోకేష్ స్ఫూర్తితో ఉచిత కంటి వైద్య శిబిరం

**మంగళగిరి, జూలై 30, ప్రభాతవార్త:** హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వారిచే బుధవారం మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని పాత వాటర్ ట్యాంక్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల టిడిపి నాయకులు మర్రి ఏసుబాబు ఇంటివద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జవ్వాది మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వైద్య బృందాన్ని జవ్వాది అభినందించారు. ఈ వైద్య సేవలు బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితముగా కంప్యూటర్ పై పరీక్షించి మందులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. 600 రూపాయలకే కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగిందని చెప్పారు. శుక్లాం, కంటి పొర ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయబడతాయని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నవులూరు పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని జవ్వాది కిరణ్ చంద్ కోరారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్ రావు యాదవ్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, చావలి ఉల్లయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, పొన్నం శ్రీనివాసరావు, నాగేశ్వరావు, వైలా రవి, పేరుబోయిన వెంకటేశ్వరావు, సుబ్బానాయక్ తదితరులు పాల్గొన్నారు,

## అధికార యంత్రాగం అప్రమత్తంగా ఉండాలి : బాపట్ల కలెక్టర్

**బాపట్ల,జులై30,ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజ్ కి వరద ప్రవాహం నేపథ్యంలో బాపట్ల అధికార యంత్రాగం అలర్ట్ ఉండి.అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటమురళీ అదికారులకు సూచించారు. ముందస్తు వరదలపై కొల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలెక్టర్ వెంకటమురళీ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల న్నారు. గత ఏడాది వరద అనుభవాల దృష్ట్యా ముందస్తుగా జాగ్రత్తలపై చర్చించారు. అవసరమైన చోట సిబ్బంది ముందుగా మోహరించాలని లంక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రేపల్లె డివిజన్ ప్రజలకు ముందస్తు హెచ్చరికలుచేసి రిలీఫ్ సెంటర్లు ముందే గుర్తించాలన్నారు. సమీక్షకు హాజరైన లంక గ్రామాల పంచాయతీ సర్పంచులు, రేషన్ డిలర్లు బియ్యం, నిత్యావసరాలు, బొట్లు, ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలన్నారు.కరకట్ట మరమ్మత్తులు మైనర్ రిపేర్లు చేస్తున్నా మన్నారు. గ్రామాల వారిగా వృద్ధులు, చిన్న పిల్లలు, బాలింతాలు, రోగుల సమాచారం అధికారులు ముందే తీసుకోవాలని సూచించారు. ప్రతి



రిలీఫ్ సెంటర్ వద్ద ఒక మండల స్థాయి అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. లంక గ్రామాల ప్రజలు, అధికారులకు సహకరించాలన్నారు.

## సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టంపై అవగాహన

**నకరికల్లు, జూలై 30 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టంపై 2007పై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ పి.అరుణ్‌బాబుతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్‌కు సంబంధించి హక్కుల చట్టం – 2019 పై వారు మాట్లాడారు. సమాజంలో వయో వృద్ధులకు సంబంధించి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. తల్లిదండ్రులు మన జీవితంలో దైవ స్వరూపం అని తెలిపారు. వారిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా వృద్ధులను గౌరవిస్తూ వారి పెన్షన్‌ను పెంచే కార్యక్రమం చేసిందని గుర్తు చేశారు. పిల్లల మధ్య సఖ్యత లేకపోవడంతో శ్రీమంతుల కుటుంబాలలో సైతం తల్లిదండ్రులు వృద్ధాశ్రమాలలో ఉండే పరిస్థితి ఉందన్నారు. తల్లిదండ్రులు తమ ఆస్తిని కాపాడుకోలేకపోతే ఆర్డీవో అధ్యక్షతన ఉన్న ట్రిబునల్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. సామరస్యంగా పరిష్కారం కాని సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించడం జరుగుతుందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కుమారుడు, కుమార్తెపై చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రుల ఆహారం, వైద్యం, వసతి, వారి ప్రాథమిక అవసరాలను పట్టించుకోనటువంటి వారికి మూడు నెలలు జైలు, రూ.5 వేలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వృద్ధుల జీవితం, వారి ఆస్తి రక్షణకు రాజ్యాంగంలోనూ హక్కులు కల్పించారని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శిరీష, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్వాక్రా నిధులు దుర్వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు

**తుళ్ళూరు,జూలై 30,ప్రభాతవార్త :** మా ప్రమేయం లేకుండా సంతకాలు చేసి బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డ్వాక్రా సభ్యులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు.మండల



పరిధిలోని వెంకటపాలెం గ్రామానికి చెందిన సుప్రజా మహిళా సంఘం సభ్యులు తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.నూతలపాటి ప్రేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుప్రజా మహిళా సంఘం సభ్యులు 10మంది బ్యాంక్ నుంచి రూ.20లక్షలు రుణం తీసుకున్నారు.ఒక్కొక్కరు రూ.1,80,000లు చొప్పున పంచకున్నారు.రూ.2లక్షలు పొదుపు నిమిత్తం బ్యాంకులో జమ చేశారు.జనవరి 1,2022నుండి ప్రతినెలా రూ.6,100లు రుణవాయిదాలు బ్యాంకుకు చెల్లిస్తున్నారు.డిసెంబర్1, 2024నాటికి మొత్తం రుణం చెల్లించామని ఫిర్యాదులో పేర్కొన్నారు.రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించినా బ్యాంకు నుంచి రూ.15,42,739లు చెల్లించాలని బ్యాంకు నుంచి సభ్యులకు నోటీసులు వచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు.అంతేకాకుండా యానిమేటర్ సమాధానం,మరో ఇద్దరు మా ప్రమేయం లేకుండా సంతకాలు చేసి రూ.3,40,000లు తీసుకున్నారని అదేమని నిలదీస్తే జూలై 22న రూ.40వేలు,26న రూ.68,444లు, 27న రూ.44,032లు చొప్పున బ్యాంకులో చెల్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ అక్రమాలపై ప్రశ్నిస్తే తిట్టడంతో పాటు మీ పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరిస్తున్నారని,విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.


## ఓబీసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : కేసన శంకరరావు

**మంగళగిరి జూలై 30, ప్రభాతవార్త :** ఆగస్టు7,గోవాలో జరుగు"ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ మహాసభ"ను జయప్రదం చేయాల్సిందిగా,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో "హలో బీసీచలో గోవా"అంటూ," బీసీ జెండా పట్టు... గోవా బాట పట్టు..." నినాదంతో ఓబిసి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ, పలువురు బీసీ నాయకులతో కలిసి, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించడానికి, బీసీల డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి, గోవాలోని డాక్టర్ శ్యాం ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో పెద్ద ఎత్తున జాతీయ ఓబిసి మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహాసభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో సహా పలువురు కేంద్ర మంత్రులువివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులుఅఖిలపక్ష పార్టీల అధ్యక్షులు పలువురు జాతీయస్థాయి నేతలు హాజరవుతున్నారన్నారు. ఇంకా వారు జాతీయస్థాయిలో జరుగు కులగణనపై వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలని, జనగణనలో సమగ్ర కులగణన చట్టబద్ధతకై పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చర్చించాలన్నారు. రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు పెంచుకునే అధికారం రాష్ట్రాలకు కల్పించాలన్నారు. ఆ మేరకు పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ 9 లో పొందుపరచి, రాజ్యాంగ రక్షణను కల్పించాలన్నారు.ఇంకా కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, సబ్ ప్లాన్ రూపొందించి ఆ మేరకు బడ్జెట్లో కేటాయింపులు జరపాలన్నారు.ఓబీసీ సమాజ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గోవా మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, తదితర బీసీ నాయకులు పాల్గొని ఓ బి సి 10 వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.



## మాజీమంత్రి విడదల రజిని సమక్షంలో గణపవరం జనసేన నుంచి 20కుటుంబాలు వైకాపాలో చేరిక

నాదెండ్ల,జులై30,(ప్రభాతవార్త): మండలంలోని గణపవరం గ్రామం జనసేన పార్టీకి చెందిన 20 కుటుంబాలు మంగళవారం రాత్రి మాజీమంత్రి



విడదల రజిని సమక్షంలో గణపవరంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపిలో చేరారు. వీరందరికి విడదల రజిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గణపవరం గ్రామానికి చెందిన పసుపులేటి సాయి, కామిరెడ్డి గోపినాథ్, ఆవుల ఫణీంద్ర, నరేంద్ర, షేక్ రషీద్, శివ, ఆవులు దేవ, శ్రీనివాసరావు, కరిముల్లా,షేక్ హబి బుల్లా, ముజీబ్, షేక్ జాన్‌సైదా, షేక్ అమీర్‌లతో పాటు మరికొందరు జనసేన పార్టీని వీడి వైసిపిలో చేశారు. మాజీమంత్రి విడదల రజిని సాదరంగా వారందరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, గణపవరం మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి వలేటి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, వైసిపి కౌన్సిలర్లు తులం సుధాకర్, షేక్ ఆదం వలి, పిల్లి సాగర్‌బాబు, 4వ వార్డు ఇన్‌చార్జి కాటా వెంకటేశ్వర్లు, లిఫ్ట్ ఇరిగేషన్ మాజీ చైర్మన్ బొప్పూడి రామారావు, ఆముదాలపల్లి అంజి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా కారంపూడి మండల బూత్ కమిటీ అధ్యక్షునిగా కోట శివారెడ్డి

కారంపూడి, జులై 30 ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ కారంపూడి మండల బూత్ కమిటీ అధ్యక్షునిగా కారంపూడి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోట శివారెడ్డిని నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ



చేసింది. శివారెడ్డి మొదటి నుంచి వైఎస్సార్ కుటుంబం పట్ల ఎంతో అభిమానంగా ఉంటూ పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో మంచి గుర్తింపు పొందారు. అంతేకాకుండా మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సన్నిహితంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం కారంపూడి మండల బూత్ కమిటీ అధ్యక్షునిగా నియమించింది. తన నియామకానికి కృషి చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బూత్ కమిటీ అధ్యక్షునిగా నియమితులైన శివారెడ్డికి లక్ష్మీపురం సర్పంచ్ బాలసైదులు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు నడికోట చిరంజీవి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల అమరయ్య, తదితర కారంపూడి మండల వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణా చర్యలు తప్పనిసరి

యడ్లపాడు, జూలై 30, (ప్రభాతవార్త) : పశువులకు ఈసీజన్‌లో సూక్ష్మ జీవుల కారణంగా గాలి కుంటు వ్యాధిసోకుతుందని పశువైద్యులు తెలుపుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వారు వివరిస్తూ సంకర జాతి పశువుల్లో మార్చి, ఏప్రిల్, అగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఈ



వ్యాధిఎక్కువగా సోకుతుందని, వ్యాధి ఇలా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుపుతున్నారు. ఈ వ్యాధి సూక్ష్మక్రిమి సూక్ష్మజీవులు(వైరస్) కారణంగా సంక్రమిస్తుంది. వ్యాధిసోకిన ఆవులు, గేదెల పాలద్వారా దూడలకు వ్యాపిస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి 3.4వారాల్లో బొబ్బలు చితికి పుండ్లుగామారి చర్మం గరుకుగా మారుతుంది. పశువులు నోటిలోను చిగుళ్లపైన పొక్కులు ఏర్పడడంతో పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి పోతాయి. నోటి నుంచి చొంగ కారుతూ ఉంటుంది. పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది. వ్యాధి పీడిత ఆవులు, గేదెల పాలు తాగిన దూడలు మరణిస్తాయి. గిట్టలలో పుండ్లు కారణంగా ఎద్దులు, దున్నలు వ్యవసాయ పనులు చేయలేవు.

**నివారణ ఇలా :** వ్యాధి సోకిన పశువులను వేరుచేయాలి. పశువుల పాకలను క్రిమిసంహారక మందులు, వాషింగ్ సోడాతో కడగాలి, వ్యాధి సోకిన పశువుల మలమూత్రాలను గడ్డితో కాల్చివేయాలి. చనిపోయిన పశువును సున్నపు గోతిలో పూడ్చాలి. మార్చి, ఏప్రిల్, అగస్టు, సెప్టెంబర్ మాసాలకు ముందుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

**చికిత్స ఇలా :** కాలి గిట్టల మధ్య పుండ్లను పొటాషియం పెర్మాంగనేట్ ద్రావణంతో కడిగి ఈగలు వాలకుండా వేపనూనె వాడాలి. నోటిలోని పుండ్లకు బోరిక్ పౌడర్, గ్లిసరిన్ కలిపి పూయాలి. ఎప్పటికప్పుడు వైద్యాధికారిని సంప్రదించి అవసరమైన మందులు వాడవల్సి ఉంటుంది.

# సీసీఆర్సీ కార్డుల లక్ష్యాన్ని చేరుకోవాలి

### - కార్డుల మంజూరులో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు -టార్గెట్ పూర్తి చేయాల్సిందే -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, జూలై 30,ప్రభాతవార్త: అర్హులైన ప్రతి కౌలు రైతుకు సీసీఆర్సీ కార్డు మంజూరు చేయాల్సిందేనని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా



కలెక్టర్ వారు ఇచ్చిన టార్గెట్‌ను ప్రతి ఒక్కరూ పూర్తి చేయాల్సిందేనన్నారు. మండలంలో 4,500కార్డులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారు నిర్ధేశించి ఉన్నారన్నారు. అయితే ఇప్పటి వరకు 2,943మందికి మాత్రమే కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కార్డులను కూడా జారీ చేసే విధంగా వీఆర్వోలు, గ్రామ వ్యవసాయ సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. లక్ష్యాలు చేరుకోలేనివారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కౌలు రైతులకు కార్డులు ఇచ్చేందు పట్టాదారు రైతుల వద్దకు వెళ్ళి వారి ఒప్పించాలన్నారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఇవ్వడం వల్ల పట్టాదారు రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కౌలు రైతులు ప్రతిఒక్కరూ సీసీ ఆర్సీ కార్డు పొందాలన్నారు. మన్నవ గ్రామంలో 250కార్డులు మంజూరు చేయాల్సి ఉండగా కేవలం 83మాత్రమే మంజూరు చేయడం జరిగిందన్నారు. ములుకుదురులో 300కార్డులు మంజూరుకు కేవలం 113మందికి మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. బ్రాహ్మణకోడూరు, వెల్లలూరుల్లో 342కార్డులకు గాను 339 మంజూరు చేసి మండలంలో ఉన్నట్లు చెప్పారు. మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీసీఆర్సీ కార్డులు కౌలు రైతులకు మంజూరు చేయడం వల్ల ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు, నష్టపరిహారాలు కౌలు రైతులకు చెల్లుతాయన్నారు. పట్టాదారు రైతులు కూడా కౌలు రైతులను దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు. లక్ష్యాలను చేరుకున్న సిబ్బందిని అభినందించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మునిసిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్

వినుకొండ, జులై30,(ప్రభాతవార్త): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు.



రిజర్వ్‌బ్యాంకు సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల చైతన్యం అవగాహన సదస్సుపై మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు ఒక్కరోజు వర్క్‌షాప్ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణంలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు. ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే విషయాన్ని నమ్మకూడదన్నారు. వ్యక్తిగత బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాల పట్ల జాగ్రత్త వహించాలని అనుచిత వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదని చెప్పారు. అనంతరం మాట్లాడిన పలు బ్యాంకు అధికారులు ప్రతి ఒక్కరు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబిల్ స్కోర్ బాగా ఉన్నవారు త్వరితగతిన బ్యాంకు రుణాలు పొందేందుకు అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు.

## రైతులు పంటల బీమా చెల్లించుకోవాలి

### -ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి

పొన్నూరు, జూలై 30,ప్రభాతవార్త: రైతులు తప్పని సరిగా పంటల బీమా చెల్లించినట్లయితే ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉంటుందని ఎడిఎ(పురుగు మందుల పరీక్షశాల) సిహెచ్ తిరుమలాదేవి సూచించారు. మండల పరిధిలోని వల్లభరావు పాలెం, నండూరు గ్రామాల్లో జరిగిన పొలం



పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంట కోసిన అనంతరం ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాలకు కూడా బీమా వర్తింప చేయాలని ఢిల్లీ నుంచి వచ్చిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆర్థిక సలహాదారు వైభవ్ శర్మను కోరారు. కౌలు రైతులు కూడా పంట రుణాలు పొందితే వారికి కూడా పంటల బీమా వర్తింపచేయాలన్నారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందుతున్న రైతులకు పంట బీమా గురించి అవగాహన కలి ్పంచి ప్రీమియం కట్టించుకోవాలన్నారు. పొన్నూరు ఎడిఎ వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురి ంచి అవగాహన కల్పించారు. ఆర్థిక సలహాదారు వైభవ్ శర్మ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పంటల బీమా గురించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటల బీమా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోకుండా నష్టపోయిన ప్రతి రైతుకు వ్యక్తిగతముగా లబ్ది చేకూరే విధంగా చూడాలని కోరారు. మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రం, సొసైటీ నుంచి ఎరువుల కోసం ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, డి.యామిని, గ్రామ వ్యవసాయ సహాయకులు గుడారు వెంకయ్య, టి.ప్రసాద్, పి.దుర్గమ్మ, బి.ప్రీతి, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్సు సిబ్బంది, ఎంపిఈఓ షేక్ రేష్మ, ఎస్.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

కాకుమాను జులై 30(ప్రభాతవార్త): ండల పరిధిలో లింగుంటపాలెం , వల్లూరు , చినలింగాయపాలెం , కే.బి పాలెం మరియు కొల్లిమర్ల గ్రామాల్లో, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బలసాని .కిరణ్ కుమార్ అదేశాలు మేరకు బుధవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ గడప గడపకు కార్యక్రమాన్ని



నిర్వహించిన కాకుమాను మండల కన్వీనర్ కొమ్మలపాటి రవి కుమార్ .అనంతరం తెలుగుదేశం పార్టీ నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తెదేపా సీనియర్ నాయకులు.మండల పరిధిలో చిన లింగాయపాలెం గ్రామంలో "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" కార్యక్రమం సందర్భంగా, గ్రామంలోని తెదేపా పార్టీ సీనియర్ నాయకులు మదమంచి సుబ్బారావు కూటమి ప్రభుత్వ సంవత్సర కాల పాలనలో జరిగిన, అన్యాయాలను, అక్రమాలను జీర్ణించుకోలేక ఆ పార్టీనీ వీడి, కాకుమాను మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి. రవి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం, ప్రత్తిపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ మదమంచి. సుబ్బారావు ఫోన్ కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలుపుతూ, వారికి అన్ని విధాలుగా పార్టీ తరుపున సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎస్.సి సెల్ విభాగ అధ్యక్షులు గేరా పున్నారావు , ఎంపీటీసీ జూపూడి ఏసోబు , మహేంద్ర, మణి మరియు మండల మరియు గ్రామ లింగుంటపాలెం , వల్లూరు , చినలింగాయపాలెం , కే.బి పాలెం , కొల్లిమర్ల గ్రామాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గోకనకొండ,నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

వినుకొండ, జులై30, ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని గోనకకొండ, నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి



జి.వరిలక్ష్మి పాల్గొని కంది, మిరప, వరి పంటల యాజమాన్య పద్దతులు, చీడపీడల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రీమియం చెల్ ్లంచి పంటల భీమా పధకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతు సేవా కేంద్రాల నందు సబ్సిడీ వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విస్తరణాధికారి ఆరిఫ్, గోకనకొండ రైతు సేవా కేంద్రం అధికారి ఛాందిని తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్లపై ప్రకటనలు నిషేధం

### మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, జూలై 30,ప్రభాతవార్త: పట్టణంలోని రోడ్ల మధ్యనున్న డివైడర్లపై అనధికారికంగా అతికించే ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లను పూర్తిగా నిషేధి స్తున్నట్లు, ఈ నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తా యని మునిసిపల్ కమి షనర్ ముప్పాళ్ళ రమేష బాబు చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాల యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన



మాట్లాడారు. డివైడర్లపై ఇష్టానురీతిగా ప్రకటనలు అతికించడం వల్ల నగరం అందవిహీనంగా మారుతోందన్నారు.ఇది పట్టణ సౌందర్యాన్ని దబ్బెతీస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు చెప్పారు. ఇలాంటి ప్రకటనలో వాహనదారుల దృష్టిని మళ్ళించి, రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఇది ప్రజల భద్రతకు ముప్పుగా పరిణమిస్తోందన్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి, ప్రజల భద్రతను, పట్టణ శుభ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించేవారిపై మునిసిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, తగిన జరిమానాలను కూడా విధించడం జరుగుతుంద న్నారు. పట్టణ ప్రజలు, వ్యాపార సంస్థలు, ఇతర ప్రైవేట్ సంస్థలు నిబంధనలను తప్పక పాటించి సహకరించాలని కమిషనర్ ముప్పాళ్ళ కోరారు.

## యనమదల,తుమ్మలపాలెంలో పొలం పిలుస్తోంది

ప్రత్తిపాడు జులై 30 (ప్రభాతవార్త): మండల పరిధిలోని యనమదల, తుమ్మలపాలెం గ్రామాలలోనీ రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఎస్.కె సుగుణ బేగం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలా చేసుకోవడం వలన రైతులు వారి పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి,ఏదైనా పంట నష్టం



పరిహారం పొందాలన్న తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని అన్నారు.అదే విధంగా రైతులకు 20 శాతం సబ్సిడీపై కిసాన్ డోన్స్ అందుబాటులో ఉన్నాయని డోన్స్ కావలసిన రైతులు ఐదుగురు సభ్యులు కలిసి గ్రూప్ గా ఏర్పడి మీసేవ కేంద్రాలు సంప్రదించినట్ల అయితే బ్యాంకు ద్వారా లోన్ ఇప్పించటం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా పశుసంవర్ధక శాఖ సహాయకులైన కె.వి రాజేష్ బాబు మాట్లాడుతూ రైతులకు పశుగ్రాసం విత్తనాలు సబ్సిడీపై కలవని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో పొలం పిలుస్తోంది

నూజెండ్ల, జులై30, ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పలపాడు, తెల్లబాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ విస్తరణాధికారి ఎల్.ఎలీషా పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కలుపు మందులు మోతాదు వివరాలు, జీవన ఎరువులు వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత, నేల ఆరోగ్య సంరక్షణ, మిరప పంట సస్యరక్షణ చర్యలు తెలియజేశారు. మిరప, కంది పంటల్లో అధిక దిగుబడులు సాధించడానికి అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో ఉప్పలపాడు పంచాయితీ



కార్యదర్శి రవీంద్ర, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.గురునాసరు, తెల్లబాడు గ్రామ పెద్దలు మల్లేశ్వరరావు, అభ్యుదత రైతులు పాల్గొన్నారు.

## నేడు చేబ్రోలులో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ

పొన్నూరు, జూలై 30,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం గురువారం సాయంత్రం చేబ్రోలు మండలంలో పలు గ్రామాల్లో జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ శ్రీరామిరెడ్డి తెలిపారు. సాయంత్రం 5.30గంటలకు శేకూరు గ్రామంలో, 6.15గంటలకు వీరానాయకునిపాలెంలో, 6.45గంటలకు శలపాడు గ్రామంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, కార్యర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దోనేపూడి రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది

కొల్లూరు, జులై 30 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని దోనేపూడి సేవా కేంద్రం పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రేపల్లె సబ్ డివిజన్ సహాయ



వ్యవసాయ సంచాలకురాలు ఎ.లక్ష్మి, బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఉషా, కొల్లూరు మండల వ్యవసాయశాఖ అధికారి నరేంద్రబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏడిఏఏ లక్ష్మి మాట్లాడుతూ రైతులందరూ విధీనా ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. మట్టి నమూనాలను సేకరించుకొని వాటి ఆధారంగా ఎరువులను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. బాపట్ల ఏరువా కేంద్రం శాస్త్రవేత్త ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఉషా మాట్లాడుతూ భూమి బలంగా ఉండాలంటే భూమిలో కర్బన శాతం 6.5శాతం నుండి 7.5శాతం వరకు ఉండాలని, ప్రతి ఒక్కరూ విధిగా పశువుల ఎరువులను అధికంగా వాడాలని సూచించారు. వరి పొలంలో జీవ్పం లోపం ఉన్నా భూములలో పచ్చిరొట్ట ఎరువు అయినా జిలుగును సాగుచేసి 45రోజుల తరువాత భూమిలో కలియదున్నాలన్నారు. మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు మాట్లాడుతూ రైతులందరూ ఈ పంట నమోదు చేసుకుని క్రాఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వరి పంటకు రూ.800లు చొప్పున కట్టుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ఆగసుట 15వ తేదిన చివరి తేది అని రైతులకు తెలియజేశారు. మండలంలోని 21 షాపులలో ఎరువులు యూరియా 80టన్నులు అందుబాటులో ఉన్నాయని, రైతులు వినియోగించుకోవలసిందిగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఎం.ప్రభాకర్‌రావు, బి.ఎన్.వంశీ, విఏఏ లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరిరావు మృతి పార్టీకి తీరని లోటు : పంగులూరి అంజయ్య

కారంపూడి, జులై 30 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేసిన యోధుడు దివంగత నంబూరి శేషగిరిరావు కుటుంబానికి పార్టీతోపాటు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అండగా ఉంటారని అన్నారు.



బుధవారం కారంపూడి పట్టణంలో శేషగిరి చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ శేషగిరి అకాల మరణం పార్టీకి ఎవరూ పూడ్చలేని లోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే తీసుకెళ్లారన్నారు. త్వరలో నేరుగా చంద్రబాబుతో భేటీ ఏర్పాటు చేసి, కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైశ్యులు అధికారం దిశగా ఎదగాలంటే

## ఎస్సీ, ఎస్టీలను కలుపుకొని పయనించాలి : సత్యనారాయణ

సత్తెనపల్లి టౌన్ ,జులై 30ప్రభాతవార్త, : సత్తెనపల్లి పట్టణంలోని ఆర్య వైశ్యులు వ్యాపారంతో పాటు రాజకీయంగా కూడా బలోపేతం కావాలంటే ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకొని ప్రయాణం చేస్తేనే అధికారం దిశగా పయనిస్తారని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు.విజయవాడ నుంచి పిడుగురాళ్ల వెళ్తూ మార్గం బుధవారంసత్తెనపల్లిలో కాసేపు ఆగిన ఆయన ఆర్యవైశ్యులతో నాయకులతో మాట్లాడారు. అగ్రవర్ణాల పార్టీలలో వైశ్యులు పనిచేయటం వృధా ప్రయాసని రాజకీయంగా ఎదగాలంటే అణగారిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ లతో కలిసి వెళ్తేనే రాజ్యాధికారం దిశగా పయనిస్తారని ఆయన చెప్పారు. ప్రస్తుత అధికార, ప్రతిపక్ష పార్టీలకు కూడా ఆయా వర్గాలే అండని వైశ్యులు కూడా ఎస్సీ ఎస్టీలతో కలసి రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని ఆయన సూచిం చారు. విజ్ఞులైన వైశ్యులు ఈ విషయాన్ని గమనించి వీరిని కలుపుకొని పయనించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తీసుకురావటానికి ప్రధాన పాత్ర పోషించింది రామ్ విలాస్ పాశ్వన్ అని చెప్పారు. ఆ చట్టం రాక ముందు వచ్చిన తరువాత ఆయా వర్గాల్లో ఆత్మ ధైర్యం పెరిగిందన్నారు. అలాగే పాశ్వన్ వలనే అగ్రవర్ణాల్లో పేదలకు ఈబీసీ కోటాలో పది శాతం రిజర్వేషన్ వచ్చింది అన్నారు. అటు బహుజనులకు ఇటు అగ్రవర్ణాల పేదలకు అండగా ఉంటున్న పార్టీ, నాయకుడు లోక్ జనశక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు, మంత్రివర్యులు చిరాగ్ పాశ్వన్ అని చెప్పారు. తొలుత రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ వాసవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య నాయకులు ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, నాయకులు మహంకాళి వెంకటరావు, కారుమంచి గంగరాజు, ఆర్యవైశ్య నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘము అధ్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు) ,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పోతుగంటి రామకోటేశ్వరరావు,దివ్వెల శ్రీనివాస ావు,పోతుగంటి నరసింహారావు, నోముల వెంకటరమణ, కనమర్లపూడి సుబ్బారావు, నారాయణ శ్రీనివాసరావు,చిలకల శ్రీనివాసరావు, కాకరపర్తి సుబ్రమణ్యం , లఘుమవరపు రమేష్, దేవరశెట్టి సైదారావు,బాలనాగు శివ కోటేశ్వరరావు,కుంచనపల్లి శ్రీనివాసరావు,కటకం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిటాలవారిపాలెంలో పొలం పిలుస్తుంది

పెదనందిపాడు, జూలై30,(ప్రభాతవార్త) రైతులకు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సహాయం పొందాలంటే.ఇంతవరకు ఈ కేవైసీ చేయించని రైతులు వెంటనే వ్యవసాయ అధికారియాలయంలో ఈ కేవైసీ చేయించుకోవాలనిపెదనందిపాడు మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం అన్నారు. బుధ వారం. పరిటాల వారిపాల్నె. నాగభైరవారిపాలెం గ్రామాలలో ఏర్పాటుచేసిన పొలం పిలు స్తుంది కార్య క్రమంలో ఎంఏఓ. సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ మినుములు చిరు సంచులు 100



రాయితీపై అందుబాటులో ఉన్నాయని రైతులు తమ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా అందరూ అడుగులు వేయాలని రసాయనిక పురుగుమందులు ఎరువులు వినియోగం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలపర్రు వి ఏ ఏ. బి నరేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మి, ప్రశాంతి. పలువురు రైతులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం

రొంపిచర్ల, జూలై 30 ప్రభాతవార్త : పట్టణంలో మంచినీటి సరఫరాను ఆగస్టు 1వతేదీ శుక్రవారం నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు బుధవారం తెలియజేశారు. రావిపాడురోడ్డులో ప్రధాన పైపులైన్లకు లీకులు ఏర్పడటంతో అనివార్య కారణాల వలన నీటి సరఫరాను ఆపి వేస్తున్నామన్నారు. శుక్రవారం 1వతేదీ ఉదయం, సాయంత్రం మంచినీటి సరఫరాకు సంబంధించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కుడి కాలువ నుండి వస్తున్న మంచినీటిని నకరికల్లు, శాంతినగర్ చెరువులలో పూర్తిస్థాయిలో నింపుతున్నట్లు తెలియజేశారు.

## మురికిపూడి, తాతపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది

**చిలకలూరిపేట,జులై30,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయశాఖ అధికారి సూచనల మేరకు పల్నాడు జిల్లాలో ఎవరూ హెచ్‌డి బర్లీపొగాకు



సాగుచేయకూడదని, అలా కాదని సాగు చేసిన యెడల వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో నారుమడులు తొలగించడం జరుగుతుందని,అలాగే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నరసరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం మండల ంలోని మురికిపూడి, తాతపూడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్,రబీలో సాగుచేయబోవు పంటల గురించి అవగాహన కల్పించారు. పొగాకు వేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలైన కంది,మొక్కజొన్న మరియు అపరాలవైపు మొగ్గు చూపాలని తెలిపారు. చిలకలూరిపేట మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్ సరిత మాట్లాడుతూ గురువారంతో ప్రధానమంత్రి పసల్‌భీమా యోజన సమయం ముగుస్తుందని,కంది మరియు ఎర్ర మిరప సాగుచేయు రైతులు బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికి గాను రైతుసేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. అలాగే కౌలు చేయు రైతులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలని, దీనివలన అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. గ్రామ సభ అనంతరం మురికిపూడి లోని ప్రత్తిపొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు అఖిల్, వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలతో 29వ వార్డులో ఖాళీ స్థలాలను శుభ్రం చేయించిన కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి

**చిలకలూరిపేట,జులై30,ప్రభాతవార్త:** మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 29వ వార్డు పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలన్నింటిని తొలగించే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఇచ్చిన పిర్యాదు మేరకు ఆ స్థలాలను శుభ్రం చేయించాలని



అధికారులను ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర మైనారిటి సెల్ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, ఖాళీ స్థలాలలో పెరిగిన చెట్లను జెసిబితో తొలగించి శుభ్రం చేయించారు. ఈ చర్యల పట్ల 29వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి పర్యటన గురించి నాదెండ్ల మండలంలో ప్రచారం చేసిన బిజెపి నాయకులు

**నాదెండ్ల,జులై30,ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



ఆగస్టు 4వతేదిన పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరగనున్న బహిరంగసభలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం గురించి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలలో బిజెపి జిల్లా నాయకులు పర్యటించి ప్రచారం చేస్తున్నారు. దీనిలో బాగంగా బుధవారం నాదెండ్ల మండలంలోని చిరుమిమిళ్ల గ్రామంలో బిజెపి నాయకుడు నూతక్కి బ్రహ్మయ్యను కలిసి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన గురించి వివరించారు. నరసరావుపేటలో జరిగే బహిరంగసభకు నాదెండ్ల మండలం నుంచి ఎక్కువమంది కార్యకర్తలు తరలివచ్చే విధంగా కృషి చేయాలని బిజెపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు, కార్యదర్శి గట్టా హేమకుమార్‌లు కోరారు.

## మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా మేకపోతు శ్రీనివాసరెడ్డి



**కారంపూడి, జులై 30 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ 16వ మహాసభలు 29వ తేదీన మాచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మాచర్ల పట్టణ కార్యదర్శి ఎం.బాబురావు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, దుర్గి మండల కార్యదర్శి శివయ్య, రెంటచింతల మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కార్యదర్శిగా మేకపోతు శ్రీనివాసరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికైన మేకపోతు శ్రీనివాసరెడ్డికి కారంపూడి మండల కమిటీ తరఫున విప్లవ అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా, సహాయ కార్యదర్శి మేకపోతు చినకోటిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, సీనియర్ సీపీఐ నాయకులు కూరాకుల వెంకటశివయ్య, ఒప్పిచర్ల శాఖ కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు కారంపూడి పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు, సహాయ కార్యదర్శి జింకల వెంకట కోటేశ్వరరావు, షేక్ సుభాని, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేపకంపల్లి ఎంపీటీసీ స్థానానికి నామినేషన్లు నిల్

కారంపూడి, జులై 30 ప్రభాతవార్త: కారంపూడి మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానానికి ఆగస్టు 12న ఎన్నిక జరగనున్నట్లు ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి నామినేషన్లు




అందలేదని ఆయన పేర్కొన్నారు. నామినేషన్లకు చివరి తేదీ ఆగస్టు 1 అని, 2వ తేదీన పరిశీలన, 5వ తేదీన ఉపసంహరణ, 12వ తేదీన ఎన్నిక జరగనున్నట్లు తెలిపారు.

## కారంపూడిలో పల్నాడు బైబిల్ క్విజ్ పోటీలు

**కారంపూడి, జులై 30 ప్రభాతవార్త:** పల్నాడు బైబిల్ కాలేజీ ఆధ్వర్యంలో బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శంకర్ తెలిపారు. యువతలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుటకు, నైతిక విలువలు పెంచడంలో బైబిల్ పఠనం ఉపయోగపడుతుందని శంకర్ తెలిపారు. ఆగస్టు 16వ తేదీన కారంపూడిలోని సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో బైబిల్ గ్రంథంలో మార్కు సువార్త అనే పుస్తకంపై బైబిల్ క్విజ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆగస్టు 1వ తేదీలోపు టీమ్‌కు ముగ్గురు చొప్పున ముందుగానే పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు, తృతీయ బహుమతిగా రూ.వెయ్యి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు రెవరెండ్ ప్రొఫెసర్ వి.మాణిక్యరావు 9492926911, కన్వీనరు పాస్టర్ శంకర్ 6362218163, శ్రీకాంత్ 8309118960 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం

**గురజాల, జూలై 30 ప్రభాతవార్త:** పట్టణంలోని బాలికల పాఠశాలలో బుధవారం ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. మైనర్ బాలికలు ఎక్కువ శాతం మానవ అక్రమ రవాణా బాధితులుగా ఉంటున్నారన్నారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ





సహాయం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, సెక్రటరీ కత్తి చలమరాజు, సీనియర్ న్యాయవాది కలివెల ప్రభుదాసు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుజాత, ఏఎస్ఐ వెంకటాద్రు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల హాస్పటల్స్ ఆధ్వర్యంలో 4న ఉచిత మెగా వైద్య శిబిరం

**రొంపిచర్ల, జూలై 30 ప్రభాతవార్త :** నంద్యాల హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 4న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనరల్, ఊపిరితిత్తుల క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి బుధవారం తెలియజేశారు. హాస్పటల్ ఆవరణలో ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరంలో రూ.3 వేలు విలువ చేసే వైద్య పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత ఓపి ఉంటుందన్నారు. వైద్య శిబిరంలో సిబిపి, సిఆర్‌పి, ఆర్‌పిఎస్, పిఎఫ్‌టి, ఇసిజి, ఎక్స్‌రే, సియూఇ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు జరుగుతాయన్నారు. అవసరమైన ఇతర పరీక్షలతో పాటు మందులను 20 శాతం రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు. తమతో పాటు జనరల్ ల్యాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ విజయ్‌కుమార్, చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ మౌనిక వైద్య సేవలను అందిస్తారని ఈ సందర్భంగా డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన యెనుముల

గురజాల, జూలై 30 ప్రభాతవార్తః వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డికి



పుష్పగుచ్ఛం అందించి తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీని అధికారంలోకి తీసుకురావడం కోసం నియోజకవర్గంలో అన్ని విధాల కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని మురళీధరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## వెంకయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, జూలై 30 ప్రభాతవార్తః** మండలంలోని తేలుకుట్ల గ్రామానికి



చెందిన టీడీపీ నేత నాగెండ్ల వెంకయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు బుధవారం వెంకయ్య గృహానికి చేరుకొని వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ చైర్మన్ పులుకూరి కాంతారావు, గురజాల టీడీపీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం


**ప్రత్తిపాడు, జూలై 30, (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమం



జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్ గా బొందలపాటి అమరేశ్వరి, వైస్ చైర్మన్ గా నార్నే శివ వరప్రసాద్(బాబు) లతోపాటు 17 మంది డైరెక్టర్లు చేత ఎమ్మెల్యే బూర్ల ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ శాసనసభ్యులు మాకినేని పెద్దరత్తయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు తిరుమలరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గం పరిశీలకురాలు భీమినేని వందన దేవి, రాష్ట్ర రైతు విభాగం మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, ఉగ్గిరాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎ.ఎస్ కళాశాలనుసందర్శించిన నాట్స్ బృందం

**పెదనందిపాడు జులై 30 (ప్రభాతవార్త):** పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను బుధవారం ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ బృందం (నాట్స్) చైర్మన్ .పిన్నమనేని ప్రశాంత్. నాట్స్ అధ్యక్షులు మందాడి శ్రీహరి, నాట్స్ ఉపాధ్యాయులు బీమినేని శ్రీనివాస్ రావు. మరియు పెదనందిపాడు కళాశాల పూర్వ



విద్యార్థి జి. చంద్రబాబు ఎ.ఎస్.పి (ఎ.పి జన్కో). సందర్శించారు. ఈ బృందం కళాశాలలోని లైబ్రరీ, జిమ్నాజియం, నూతనంగా మౌలిక వసతుల తో నిర్మించిన బాలికల వసతి భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భముగా వారిని కళాశాల పాలకవర్గ సభ్యులు నర్రా వీరయ్య . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య లు ఘనంగా సత్కరించినారు. ఈ గ్రామానికి చెందిన నాట్స్ మాజీ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి (బాపు) గత నాలుగు సంవత్సరాలుగా కళాశాలలోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు తమ తల్లిగారి పేరిట ఏర్పాటుచేసిన "నూతి సీతాదేవి స్కాలర్షిప్స్"ను బృందం ద్వారా విద్యార్థులకు అంద జేశారు. నాట్స్ వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలను మా సంస్థ ద్వారా కొనసాగిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే. ప్రతాప్ కుమార్ . ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్. పాతూరి శ్రీనివాస్. ఆఫీస్ ఇంచార్జి దగ్గుబాటి లక్ష్మీనారాయణ .నంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రామాంజినేయులు. అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సందర్శనకు విచ్చేసిన నాట్స్ బృందానికి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఇస్రేంత విజిలెన్స్ ఎస్ పి కాళహస్తి సత్యనారాయణ. విజ్ఞాన సంస్థల అధినేత కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య. ట్రెజరర్ లావు ఆదిశేషయ్య .జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ . తదితర పాలకవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## వరి సాగులో కలుపు లేకుండా చూచుకోవాలి

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

**కొల్లిపర,జూలై 30 ప్రభాతవార్త:** వెద పద్ధతిలో వరిని సాగు చేసిన రైతులు




కలుపు లేకుండా చూచుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని శిరిపురం, చివలూరు గ్రామాల్లో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మురళి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బాపట్ల,జులై30,ప్రభాతవార్త :** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీ ఎస్ డబ్ల్యూ సి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత తెలిపారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆమెకు బాపట్లలో బుధవారం ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ ఎండిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాలలో బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లోని గోదామును ఆమె పరిశీలించారు. చీరాల మార్కెట్ యార్డు గోదాము, కొనుగోలు కేంద్రం, పర్చూరు మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు గోదాము, ఎస్ డబ్ల్యూ సి గోదాములను ,బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు, గోదాములలో నిల్వ చేసిన పొగాకును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్లాక్ బర్లీ పొగాకును భద్రంగా నిల్వ చేయాలన్నారు.. రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసే సమయంలో అధికారులు తేమ శాతాన్ని కచ్చితంగా పరిశీలించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా పరిశీలించాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును ఎప్పటికప్పుడు గోదాములలో భద్రపరచాలని. గోదాముల నిల్వ సామర్థం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో ఉన్న



గోదాములు నిండితే ఇక్కడ ఉన్న పొగాకును పొరుగు జిల్లాలలోని గోదాములకు తరలించాలన్నారు. ముందస్తుగానే గోదాములను ఎంపిక చేసుకుని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలి

### ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి

**కొల్లిపర,జూలై 30 ప్రభాతవార్త:** ఇప్పటికే గ్రామాల్లో బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే



తొలగించాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు .బుధవారం మండల పరిధిలోని వల్లభాపురం పేరంటాలమ్మ ఆలయం వద్ద ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగల కొట్టాలని నారా లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేసారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లంకిరెడ్డి నాగేశ్వరరెడ్డి, బొట్టా ప్రసాదరెడ్డి, కేసరి మాధవరెడ్డి, కొండా లక్ష్మారెడ్డి, లంకిరెడ్డి పిచ్చిరెడ్డి, కొండా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

### సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరాములు

**కొల్లిపర,జూలై 30 ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తే మంచి దిగుబడులు దక్కటంతో పాటు ఆ ఉత్పత్తులకు



మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందని గుంటూరు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో ప్రాథమిక సహకార సంఘాలు, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో సమగ్ర పోషణ యాజమాన్యంపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ ఉయ్యూరు సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటశ్రీరాములు మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు పంటలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్లు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొంతు గోపాలరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కాప్స్‌రాక్స్ కో-అర్డినేటర్‌గా యర్రంశెట్టి

**నకరికల్లు, జూలై 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కాప్స్ రాక్స్ కో-అర్డినేటర్‌గా మండల కేంద్రమైన నకరికల్లు గ్రామానికి చెందినయర్రంశెట్టి మల్లికారు ్జనరావు నియమితులయ్యారు. బుధవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వ విజయానికి సోషల్ మీడియా వేదికగా కాప్స్ రాక్స్ కీలక భూమిక పోషించిందని



గుర్తు చేసారు. తన సేవలను గుర్తించిజిల్లా బాధ్యతలను అప్పగించిన కాప్స్ రాక్స్ ఫౌండర్ పెద్దిరెడ్డి శివభాస్కర్‌కు కృతఘ్నతలను తెలిపారు. కాపు సామాజిక వర్గాన్ని శక్తి వంచన లేకుండా ముందుకు నడిపేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా యర్రంశెట్టి మల్లికార్జున రావు తెలిపారు. నియోజకవం ్గప్రముఖులు పలువురు ఆయనకు శుభకాంక్షలు తెలిపారు.

## భావన డిగ్రీ కళాశాల విద్యార్థులకు అత్యధిక మార్కులు

**నకరికల్లు, జూలై 30 ప్రభాతవార్త :** భావన (విక్టరీ) డిగ్రీ కళాశాల విద్యార్థులకు రెండవ సెమిస్టర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు లభించాయి. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ లు అభినందించారు. బిఎస్సీలో ఎ.తిరుపతమ్మ, బిసిఏలో కె.త్రివేణి, బిఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో జె.విజయ కుమారి, బికాంలో నాగ అనూషలు యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు.

## మాచర్ల పట్టణంలో పొలం పిలుస్తోంది

**మాచర్ల, జులై 30 ప్రభాతవార్త:** మాచర్ల అర్బన్‌లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మాచర్ల మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ నెల 31వ తేదీలోపు పంటల బీమా చేయించుకోవాలని



తెలిపారు. పత్తిపంటకు ఎకరానికి రూ.1900 చెల్లిస్తే రూ.38 వేలు, మిరపకు రూ.360 చెల్లిస్తే రూ.90 వేలు, కందికి రూ.40 చెల్లిస్తే రూ.20 వేలు, వరి పంటకు రూ.80 చెల్లిస్తే రూ.40 వేలు బీమా లభిస్తుందన్నారు. పత్తి, మిరప, కంది పంటలకు జులై 31వ తేదీలోపు, వరి పంటకు ఆగస్టు 15వ తేదీలోపు బీమా చేయించాలన్నారు. మాచర్ల పట్టణం, మండల పరిధిలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎం.మార్కండేయులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది బి.అంజినాయక్, జి.ప్రతాప్‌కుమార్, మాచర్ల పట్టణ రైతులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం వాటిల్లితే ఊరుకునేది లేదు

### సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి

**మాచర్ల, జులై 30 ప్రభాతవార్త:** ఎరువులు, పురుగు మందుల అమ్మకాల విషయంలో డీలర్లు అవకతవకలకు పాల్పడి, రైతులకు నష్టం చేస్తే ఊరుకునేది లేదని రైతుల పక్షాన సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్టిఫైడ్ ఎరువులు, పురుగు మందులు మాత్రమే అమ్మకాలు జరపాల్సిన



డీలర్లు, నిబంధనలను అతిక్రమించి నాసిరకమైన ఎరువులను రైతులకు కట్టబెడుతున్నారని, రైతుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. వ్యవసాయాధికారులు లంచాలకు కక్కుర్తిపడితే ఊరుకునేది లేదన్నారు. మాచర్ల పట్టణం, పరిధిలోని పలు మండలాల్లో జరుగుతున్న విత్తనాలు, పురుగు మందుల డీలర్ల వ్యవహారంపై పాలకులు దృష్టిసారించాలన్నారు. భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసే రైతుల్లో మూడొంతులు చదువురానివారే ఉంటారని, వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దందాలకు పాల్పడుతున్న డీలర్లపై వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే సీపీఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమించక తప్పదని హెచ్చరించారు.

## రెంటచింతలలో పల్నాడు బైబిల్ క్విజ్ పోటీలు

**మాచర్ల, జులై 30 ప్రభాతవార్త:** పల్నాడు బైబిల్ కాలేజీ ఆధ్వర్యంలో బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శంకర్ తెలిపారు. యువతలో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుటకు, నైతిక విలువలు పెంచడంలో బైబిల్ పఠనం ఉపయోగపడుతుందని శంకర్ తెలిపారు. ఆగస్టు 9వ తేదీన రెంటచింతలలోని రైల్వేస్టేషన్ రోడ్డులో, హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో బైబిల్ గ్రంథంలో మత్తయి సువార్త అనే పుస్తకంపై బైబిల్ క్విజ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీమ్‌కు ముగ్గురు చొప్పున ముందుగానే పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు, తృతీయ బహుమతిగా రూ.వెయ్యి, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 6362218163, 929210102, 8309118960 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీలు పునరుద్దరించాలి

**గుంటూరు కల్చరల్,జూలై 30,ప్రభాతవార్త :** కరోనా వల్ల ఏర్పడిన ఆర్థికభారాన్ని పూడే ్చందుకు టిక్కెట్ రాయితీ నిలిపివేశామని ప్రకటించిన కేంద్రం కరోనా పోయి ఇన్నాళ్ళకైనా స్పందించక పోవడం విచారకరమని వెంటనే వృద్ధులకు రైల్వే రాయితీలు పునరుద్దరించాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ సిటిజన్స్ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్స్ సంస్థ అధ్యక్షుడు సిరసపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా 2020లో కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసిన రైల్వే రాయితీలను కరోనా తగ్గుముఖం పట్టి ఏళ్ళు గడుస్తున్నా ఆయా రాయితీలను పునరుద్దరించకపోగా శాశ్వతంగా రద్దుచేసేలా వ్యవహరించడం దారుణమన్నారు. సమావేశంలో సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి పి.భావన్నారాయణ మాట్లాడుతూ బ్రిటన్, కెనడా, జర్మనీ, జపాన్ దేశాలు వృద్ధుల ప్రయాణ అవసరాలను గుర్తించి ప్రత్యేక రాయితీలను కొనసాగిస్తున్నారని కేంద్రం ఇప్పటికైనా స్పందించి రాయితీలను పునరుద్దరించాలన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.

## అంతర్జాతీయ చదరంగం వేదికపై సరికొత్త అధ్యాయాన్ని లిఖించిన 19ఏళ్ళ దివ్యదేశ్‌ముఖ్

**గుంటూరు కల్చరల్,జూలై 30,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళల చెస్ పోటీల్లో చాంపియన్‌గా అవతరించి 19ఏళ్ళ దివ్యదేశ్‌ముఖ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందని అవగాహన సంస్థ అభినందనలు తెలియజేస్తుంది. ఫైనల్లో తనకంటే ఎంతో అనుభవజ్ఞురాలైన తెలుగమ్మాయి కోనేరు హంపిపై విజయం సాధించి చిరుప్రాయంలోనే ప్రపంచ కప్ గెలిచిన చరిత్ర సృష్టించిన దివ్య తన ఆట, ఆత్మవిశ్వాసంతో ఈ తరానికి స్ఫూర్తిగా నిలిచిందని అవగాహన సంస్థ అభినందిస్తుంది.



# తెర

తోట మాట్లాడుతూ... మా థాంక్యూ డియర్ చిత్రంను ప్రపంచంలో జరిగే ఒక బర్నింగ్ పాయింట్ను తీసుకొని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కలిపి ఫ్యామిలీ అంతా చూసే విధంగా చేసాము. సినిమాలో కథ ఎంత ముఖ్యమో స్క్రీన్ ప్లే కూడా అంతే ముఖ్యం. ఈ సినిమా అంతా కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే లో ఉండబోతుంది. ఒక మంచి సందేశం తో అందరూ కనెక్ట్ అయ్యే విధంగా ఈ సినిమాను ఉండబోతుంది. నిర్మాత బాలాజీ మాట్లాడుతూ... చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక బృందం అంతా సినిమాకు బాగా సపోర్ట్ చేశారు అన్నారు. హీరో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... హెబ్బా

# ఒక మంచి సందేశంతో థాంక్యూ డియర్

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో కృష్ణ వంశీ వద్ద అసోసియేట్ డైరెక్టర్ గా చేసిన తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాత గా ఆగస్టు 1వ తేదీన విడుదల అవుతున్న చిత్రం "థాంక్యూ డియర్". ఈ చిత్రంలో హీరోయిన్‌గా హెబ్బా పటేల్, త్రంత మూవీ ఫేమ్ ధనుష్ రఘుముద్రి హీరోగా, రేఖ నిరోషా మరో హీరోయిన్ గా నటిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కమర్షియల్ ఎలిమెంట్స్, కట్ బ్యాక్ స్క్రీన్ ప్లే తో వరల్డ్ బర్నింగ్ ఇష్యూ గురించి వివరించిన ఈ చిత్రం విడుదల కాకముందే హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో ప్రత్యేక ప్రదర్శన జరగడమే కాక 15 గోవా ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ డైరెక్టర్ అవార్డ్‌తో పాటు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కరెంట్ అఫైర్స్ చే రిజిస్టర్ కాబడిన బెంగళూరు ఇండియా ఆర్ట్ అండ్ లిబరేటర్ అసోసియేషన్, వెస్ట్ బెంగాల్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి హెబ్బా పటేల్ ఉత్తమ నటిగా, డెబ్యూ ప్రొడ్యూసర్‌గా పప్పు బాలాజీ రెడ్డి, సహాయ నటీనటులుగా నాగ మహేష్, రేఖ నిరోషా అవార్డ్స్ పొందారు. ఇటీవల విడుదలైన పాటకు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రవి ప్రకాష్, నాగ మహేష్, వీర శంకర్, ఛత్రపతి శేఖర్, మీనాకుమారి, బేబీ ప్రభావతి, బలగం సుజాత, సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు, వినీషా, వర్షిని, పప్పు చందు తదితరులు నటించగా పిఎల్కే రెడ్డి డీఓపీగా పని చేశారు. సుభాష్ ఆనంద్ సంగీతం అందించారు. విడుదల తేదీ దగ్గర పడిన సందర్భంగా ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ పటేల్‌తో అలాగే రేఖ నిరోషాతో కలిసి పని చేయడం అనేది సంతోషకరం. ఈ సినిమా నాకు స్పెషల్ గా ఉంటుంది. ఆగస్టు 1వ తేదీన మా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరికీ నచ్చుతుంది అని అనుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ... నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతకు, దర్శకునికి ధన్యవాదాలు. నాతో కలిసి నటించిన ధనుష్ గారికి, హెబ్బా గారికి థాంక్స్.

మా సినిమాను అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకులంతా థియేటర్లలో మా సినిమాను చూడాలని కోరుకుంటున్నాను అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ... "ఈ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థాంక్స్. ఆగస్టు 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆదరిస్తారని ఆశ కోరుకుంటున్నాను" అన్నారు. సంగీత దర్శకుడు సుభాష్ మాట్లాడుతూ... "నాకు ఈ చిత్రానికి పని చేసేందుకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ శ్రీకాంత్ గారికి, నిర్మాత బాలాజీకి నా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాకు పనిచేసే సమయంలో బాలాజీ గారు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఆ ఫ్రీడంతోనే మేము బాగా పని చేయగలిగాము. ఇటువంటి మరెన్నో సినిమాలు ఆయన చేయాలని కోరుకుంటున్నాను అంటూ ముగించారు. నటి నటులు హెబ్బా పటేల్, ధనుష్ రఘుముద్రి, రేఖ నిరోషా, వీర శంకర్, నాగ మహేష్ , రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు.

## ఉస్తాద్‌ని కలిసిన కింగ్డమ్ టీం

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ఉస్తాద్ భగత్ సింగ్ కూడా ఒకటి. జెట్ స్పీడ్ లో షూటింగ్ కొనసాగిస్తున్న ఈ సినిమాలో ఓ సాంగ్ షూటింగ్ చేస్తుండగా సినీ ప్రముఖులు షూటింగ్ లోకి వెళ్లి అక్కడ తాము చూసిన విజువల్స్‌తో ఎగ్జైట్ అయ్యారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ సెట్స్ లో కింగ్డమ్ యూనిట్ కూడా వెళ్లి సందడి చేసినట్టు తెలుస్తుంది. అన్నపూర్ణ స్టూడియోస్ లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతుండగా కింగ్డమ్ మెయిన్ యూనిట్ వెళ్లారట. పవన్ కళ్యాణ్ ని కూడా కలిసినట్టు సినీ వర్గాలలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇక ఫైనల్‌గా సితార టీం ఆ పిక్‌ని విడుదల చేసేసారు. మరి ఇందులో పవర్ స్టార్‌తో విజయ్ దేవరకొండ, నిర్మాత నాగవంశీ, శ్రీలీల, భాగ్యశ్రీ బోర్సే లు కనిపిస్తున్నారు. మరి ఈ పిక్ లో మాత్రం అందరూ డైనమిక్ గా కనిపిస్తుండగా పవన్ మాత్రం సూట్ లో ఫ్రేమ్ కి మరింత స్పెషల్ గా మారారని చెప్పవచ్చు. ఇది చూసిన ఫ్యాన్స్ మాత్రం మంచి ఎగ్జైట్ అవుతున్నారు. ఇక కింగ్డమ్ రేపు ఆగస్టు 31న గ్రాండ్ గా విడుదలకి రాబోతుండగా ఉస్తాద్ భగత్ సింగ్ ని మేకర్స్ వచ్చే ఏడాదికి ప్లాన్ చేస్తున్నారు



## సీన్ బాగానే వచ్చినా కొట్టేవాళ్లు


తెలుగులో నటించిన చంద్రలేఖ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఆసక్తికర సంఘటనను ఇషా కొప్పికర్ తాజా ఇంటర్వ్యూలో గుర్తుచేసుకుంది. నాగార్జున తనను కొట్టే సీన్‌లో మొదట మెల్లగా కొట్టగా సీన్ సరిగ్గా రాకపోవడంతో గట్టిగా కొట్టాలని చెప్పిందట. దీంతో నాగార్జున ఆమె చెంపపై ఏకంగా 14-15 సార్లు గట్టిగా కొట్టారట. సీన్ బాగానే వచ్చినా షూటింగ్ తర్వాత ఆమె ముఖం మొత్తం కందిపోయిందట. చెంపపై వాతలు పడటంతో నాగార్జున క్షమాపణలు చెప్పారని ఇషా కొప్పికర్ తెలిపింది. అక్కినేని నాగేశ్వరరావు నటన వారసుడిగా విక్రమ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన అక్కినేని నాగార్జున అగ్రహీరోగా ఎదిగారు. తండ్రికి తగ్గ వారసుడని ప్రశంసలు అందుకుంటూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు. అందరి హీరోల్లాగే ఆయన కెరీర్లోనూ హిట్లు, ఫ్లాపులున్నా ప్రేక్షకులని అలరించడమే తన మొదటి ప్రాధాన్యతగా భావిస్తారు నాగార్జున. స్క్రిప్ట్ విషయంలో వేలు పెట్టకుండా దర్శకుడు ఏది చెబితే అది చేసుకుని వెళ్లిపోవడమే ఆయన నైజం. ఇక హీరోయిన్లతో ఆయన రిలేషన్ గురించి ఎన్నో ప్రచారాలు జరిగినా పట్టించుకోకుండా తన సినీ కెరీర్‌ని, ఫ్యామిలీని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందు కెళ్లిపోతున్నారు. హీరోగా వరుస ఫ్లాపులు రావడంతో రూటు మార్చి క్యారెక్టర్ ఆర్టిస్టు అవతారమెత్తారు. ఇటీవల వచ్చిన "కుబేర"లో ఆయన పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబోలో వస్తోన్న కూలీలలోనూ కీలకపాత్ర పోషిస్తున్నారు. తాజాగా నాగార్జునపై ఓ బాలీవుడ్ హీరోయిన్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇంతకీ మేటర్ ఏంటంటే.. ఓ సినిమా షూటింగ్ సమయంలో నాగార్జున ఆమెను 14 సార్లు చెంపపై కొట్టారట.

## తెలుగు ప్రేక్షకుల ఆదరణ అమోఘం



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటించిన రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా సార్ మేడమ్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఇటీవలే తమిళ్ లో విడుదలైన ఈ చిత్రం బిగ్గెస్ట్ హిట్ ని అందుకుంది. ఆగస్ట్ 1న తెలుగులో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహిచారు. ప్రెస్ మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా తమిళ్‌లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది. నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చిన తెలుగు ప్రజలు ఎంతగానో ప్రేమ అభిమానాన్ని చూపిస్తారు. ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి తెలుగు పాటలు రాంబాబు చాలా చక్కగా రాశారు. వినసొంపుగా వున్నాయి. అందరూ రిలేట్ చేసుకునే కథ ఇది. ఈ సినిమా కోసం పరాటా చేయడం నేర్చుకున్నాను. రెండు నెలల కోర్స్ కూడా చేశాను (నవ్వుతూ) డైరెక్టర్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. నేను ఏ క్యారెక్టర్ చేసిన ప్రతి సినిమాని ఎంజాయ్ చేస్తూనే చేశాను. ఈ సినిమా కూడా చాలా అద్భుతమైన ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ ఈ కథని చాలా అద్భుతంగా రాశారు. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాము. నిత్యతో వర్క్ చేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. మేము సినిమా గురించి, కథ గురించి. పాత్రల గురించి చాలా విషయాలు చర్చించుకుంటాము. ఈ సినిమా అంతా ఒక ఫ్యామిలీ ఎట్మాస్పియర్ లో జరిగింది. అందరూ థియేటర్స్‌లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు అన్నారు. హీరోయిన్ నిత్యామీనన్ మాట్లాడుతూ.. తెలుగులో సినిమా చేసి చాలా రోజులు అయింది. అందుకే ఈ సినిమాకి తెలుగులో నేనే డబ్బింగ్ చెప్పాలని అనుకున్నాను. ఈ సినిమా విషయంలో చాలా ఆనందంగా ఉంది. విజయ్‌తో నేను ఆల్రెడీ ఒక సినిమా కలిసి చేశాను. అదొక డిఫరెంట్ సినిమా. అందులో సైలెన్స్ చాలా ఎక్కువ ఉంటుంది. ఇందులో వైలెన్స్ ఎక్కువ ఉంటుంది (నవ్వుతూ). పాండిరాజ్ అద్భుతమైన డైరెక్టర్. ఈ కథ వినగానే ఓకే చేశాను. ఇది ఒక హీరో హీరోయిన్స్ సినిమా కాదు ఒక ఫ్యామిలీ లాగా ఉండే సినిమా. ఆఫ్ స్క్రీన్ కూడా మేము అందరం ఒక ఫ్యామిలీ లాగే ఉన్నాం. ఈ సినిమా కెమెరా వర్క్, మ్యూజిక్ ఫెంటాస్టిక్ గా ఉంటాయి. నేను నందిని ఇద్దరం కలిసి సినిమా చూసాము. చాలా ఎంజాయ్ చేసాము. తమిళ్లో సినిమా చాలా పెద్ద హిట్ అయింది. నెంబర్స్ తో పాటు అందరి మనసులో కూడా చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా అంత పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే స్టోరీ. తమిళ్ లాగే తెలుగులో కూడా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానుఖిఅన్నారు. డైరెక్టర్ పాండిరాజ్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. కార్తిగారు నటించిన చిన్న బాబు సినిమా తెలుగులో చాలా పెద్ద హిట్ అయింది. ఆ సినిమాకి నేనే దర్శకత్వం వహించాను. సార్ మేడం భార్యాభర్తల మధ్య జరిగిన ఒక బ్యూటిఫుల్ స్టోరీ. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. విజయ్ సేతుపతి, నిత్య చాలా అద్భుతంగా నటించారు. లవ్ కామెడీ యాక్షన్ మాస్ ఎమోషన్స్ అన్ని ఉన్న పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్. మీరందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారు అన్నారు. డైరెక్టర్ బి నందిని రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నేను గెస్ట్‌గా రాలేదు. ఆల్రెడీ ఈ సినిమా చూసిన ఆడియన్ వచ్చాను. విజయ్ నిత్య ఇద్దరినీ స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు రెండు పాత్రలు గానే కనిపించాయి. సినిమాని తప్పకుండా మీరందరి ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమా చూసిన థియేటర్స్ లో ఆడియన్స్ క్లాప్స్ కొడుతున్నారు అంతలాగా కరెక్ట్ అవుతున్నారు. ఒక మంచి హోమ్ ఫుడ్ లాంటి సినిమా ఇది. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఈ మధ్యకాలంలో నేను చూసిన వెరీ క్యూట్ అండ్ హార్ట్ టచింగ్ మూవీ ఇది. చాలా రిపీట్ వాల్యూ ఉన్న సినిమా ఇది. సినిమా తెలుగులో కూడా చాలా పెద్ద హిట్ అవుతుంది అన్నారు. డిఓపి సుకుమార్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. నేను తెలుగులో యశోద సినిమా చేశాను. ఆ సినిమాతో నాకు చాలా గౌరవం వచ్చింది. ఈ సినిమాతో ఆ గౌరవం మరింత పెరుగుతుందని నమ్ముతున్నాను. సినిమాని అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను.

లిరిక్ రైటర్ రాంబాబు గోసాల మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. పాటలు అద్భుతంగా వచ్చాయి. ఫ్యామిలీ అందరూ హాయిగా ఎంజాయ్ చేసే సినిమా ఇది. డైరెక్టర్ గారు అద్భుతంగా తీశారు. విజయ్ సేతుపతి గారు నిత్యామీనన్ గారు అద్భుతంగా పెర్ఫార్మన్స్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది అన్నారు. ఎన్ వి ఆర్ సినిమాస్ సురేష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇది ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే సబ్జెక్టు. ప్రతి ఫ్యామిలీ చూడాల్సిన సినిమా. తమిళ్లో చాలా పెద్ద హిట్ అయింది. తెలుగులో కూడా పెద్ద హిట్ కావాలని ఆశిస్తున్నాం. అందరికీ థాంక్స్. ప్రొడ్యూసర్ త్యాగరాజన్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. విజయ్ సేతుపతి గారు గారితో ఈ సినిమా చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ గారు చెప్పిన కథ చాలా నచ్చింది. అప్పుడే ఒక సక్సెస్ఫుల్ సినిమా తీస్తున్నాననే నమ్మకం వచ్చింది విజయ్ సేతుపతి గారు నిత్యామీనన్ గారి లాంటి యాక్టర్స్ ప్రాజెక్టు లోకి వచ్చిన తర్వాత ఆ నమ్మకం మరింతగా పెరిగింది. దర్శకుడు మనసులో స్క్రిప్ట్ ఫీల్ అయితే అది కచ్చితంగా అద్భుతంగా వస్తుంది. ఇంత అద్భుతమైన సినిమా ఇచ్చిన విజయ్ సేతుపతి గారి,కి డైరెక్టర్ పాండిరాజు గారికి థాంక్యూ. ఇది యూనివర్సల్ సబ్జెక్టు. అందరూ రిలేట్ చేసుకుంటారు. తెలుగు ఆడియన్స్ కూడా ఈ సినిమాని అద్భుతంగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. తమిళ్లో చాలా పెద్ద విజయాలు సాధించాము. తెలుగు వర్షన్ కూడా గొప్ప అద్భుతమైన విజయాన్ని అందుకుంటుందని నమ్మకం ఉంది. మీ అందరి మీ అందరి ఆదరణ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.



## కూలీ పవర్ ఫుల్ జోష్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కూలీకి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేరతో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. చికిటు, మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ కూలీ నుంచి పవర్‌హౌస్ సాంగ్ రిలీజ్ చేశారు. రాక్ స్టార్ అనిరుధ్ ఈ పాటని పవర్ ప్యాక్డ్ సెన్సేషనల్ నెంబర్ కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల రాసిన లిరిక్స్ సూపర్ స్టార్ రజనీ ఇమేజ్‌కి పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యాయి. అరివు కోరస్ వోకల్స్ మెస్మరైజింగ్ వున్నాయి. పవర్‌హౌస్ సాంగ్‌లో రజనీ పవర్ ఫుల్ ప్రజెన్స్ నెక్స్ట్ లెవల్ లో వుంది. అందరినీ ఆకట్టుకున్న ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది.

## ఇక నుంచి బెట్టింగ్ ప్రచారం చేయను

'ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో భాగంగా సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) విచారణ ముగిసింది. 2025 జులై 30వ తేదీ ఉదయం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో గల ఈడీ కార్యాలయానికి ప్రకాష్ రాజ్ చేరుకున్నారు. దాదాపుగా 5 గంటల పాటు అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రకాష్ రాజ్ ఈడీ అధికారులు తన అకౌంట్స్ మొత్తం చూశారన్నారు. అంతేకాకుండా స్టేట్ మెంట్ కూడా రికార్డు చేశారని, తనని మళ్లీ విచారణకు రమ్మని పిలువలేద్దన్నారు. 2016లో తాను ఓ యాప్ కు మాత్రమే ప్రమోట్ చేశానని, అందుకు తాను డబ్బులు కూడా తీసుకోలేదని ప్రకాష్ రాజ్ వెల్లడించారు. ఇక నుంచి అలాంటి యాప్ లను తాను ప్రమోట్ చేయనని తెలిపారు ప్రకాష్ రాజ్.



కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపడుతోంది. ప్రకాష్ రాజ్ జంగ్లీ రమ్మీ వంటి బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రకాష్ రాజ్‌తో పాటుగా సినీ సెలబ్రేటీలు రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి ్మ వంటి పలువురు సినీ ప్రముఖులకు కూడా ఈడీ నోటీసులు పంపించింది. విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మి ్మ ఆగస్టు 13న ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల ద్వారా వేల కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. దుబాయ్ నుండి ఆపరేట్ అవుతున్న బెట్టింగ్ యాప్‌ల ద్వారా వచ్చిన సొమ్మును దుబాయ్‌లోనే పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ విచారణ ఇంకా కొనసాగుతుంది, భవిష్యత్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**లక్షలు పోగొట్టుకుని, ప్రాణాలు తీసుకుని**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వలన చాలామంది యువకులు తమ ప్రాణాలను కోల్పోయారు. ముఖ్యంగా యూత్ ఈజీ మనీకి అలవాటు పడి లక్షలు పోగొట్టుకుని తమ ప్రాణాలు తీసుకున్నారు. డబ్బు పోగొట్టుకున్నవారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై డిప్రెషన్‌లోకి వెళ్లడం. ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి వాటిని సినీ సెలబ్రేటీలు ప్రమోట్ చేసి కోట్లు దండుకున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో రంగంలోకి దిగిన ఈడీ సెలబ్రేటీలకు నోటీసులు పంపి విచారణ చేబడుతోంది.



## తిరుగుబాటుదారుడి కథ

ప్రేక్షకులకు వైవిధ్యభరితమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలతో దూసుకుపోతోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ఇప్పుడు ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కాంతార చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ అగ్ర కథానాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓ భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం కాంతార 2 చిత్ర పనుల్లో నిమగ్నమై ఉన్న రిషబ్, ఒక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా కోసం సితారతో చేతులు కలిపారు. 18వ శతాబ్దంలో భారతీలోని అల్లకల్లోలంగా ఉన్న బెంగాల్ ప్రావిన్స్‌లో ఒక తిరుగుబాటుదారుడు ఎదిగిన క్రమం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. మంచి కథకుడిగా పేరు గాంచిన, ప్రతిభావంతులైన అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన ఓ అద్భుతమైన కథతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఏక కాలంలో చిత్రీకరించబడుతుంది. తెలుగు, కన్నడతో పాటు తమిళం, హిందీ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. ప్రొడక్షన్ నెం.36గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నటీనటులు, ప్రతిభగల సాంకేతిక నిపుణులు ఈ చిత్రం కోసం పని చేయనున్నారు. కేవలం ప్రకటనతోనే భారతీయ సినిమాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారిన ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను త్వరలో నిర్మాతలు వెల్లడించనున్నారు.

## అవి మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు

తెలుగు ప్రేక్షకులకు క్వాలిటీ కంటెంట్ అందించడంలో ముందున్న ఆహా ఓటీటీలో ఇప్పుడు మరో ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్ "నెట్‌వర్క్"తో ముందుకొస్తోంది. శ్రీకాంత్ శ్రీరామ్, కామ్నా జెత్మలానీ, ప్రియా వడ్లమాని, శ్రీనివాస్ సాయి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ స్క్రీన్‌ప్లే, అత్యద్భుత విజువల్స్‌తో మొదటి సన్నివేశం నుంచి చివరిదాకా కట్టిపడేసే ఈ సిరీస్‌కు సతీష్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వం వహించారు. రమ్య సినిమా బ్యానర్‌పై లావణ్య యన్ఎస్, ఎంజి జంగం నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సిరీస్‌పై భారీ అంచనాలను పెంచింది. ఆన్లైన్ డిపెండెంట్, ఆన్లైన్ గ్యాంబ్లర్, ఆన్లైన్ డేటింగ్, ఆన్లైన్ ఇన్ఫ్లుయన్సర్.. ఇలా నాలుగు పాత్రలు నెట్‌వర్క్ బ్యాక్‌డ్రాప్‌తో ముందుకు సాగడం, ఆ తర్వాత కథలో వచ్చే మలుపులు చాలా ఎక్సైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. మనం డైరెక్షన్స్ ఇస్తే పని చేయాల్సిన వస్తువు.. మన లైఫ్‌ని డైరెక్ట్ చేయకూడదు అనే డైలాగ్ నెట్‌వర్క్ కథ డెప్త్‌ను ప్రజెంట్ చేస్తోంది. తాగుబోతు రమేష్, సమ్మెట గాంధీ, జోష్ రవి, మీనా కుమారి, ఛత్రపతి శేఖర్, శివ (హిట్ 2), పద్మంజలి, కల్పలత (పుష్ప తల్లి), జెమినీ సురేష్, సిద్ధార్థ మీనన్, మహేష్ విట్టా, శివాని, మహి, మోనిక రెడ్డి, జబర్దస్త్ ఫణి, చిత్రం శ్రీను, సుమన్ సెట్టి, ఫన్ బకెట్ భార్గవి, ఫన్ బకెట్ ఫణి లాంటి ప్రముఖ నటులు ఈ సిరీస్‌లో కీలక పాత్రల్లో కనిపించడం విశేషం. స్టార్ కంపోజర్ శేఖర్ చంద్ర మ్యూజిక్ ఈ వెబ్ సిరీస్‌కి హైలెట్‌గా ఉండబోతుంది. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఎక్స్ లెంట్ పెర్ఫార్మెన్స్, టెక్నికల్ బ్రిలియన్స్‌తో నెట్‌వర్క్ వెబ్ సిరీస్ ఆడియన్స్‌కి సీట్ ఎడ్జ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతుంది. నేటి నుంచి ఆహా ఓటీటీలో ప్రసారం కానున్న ఈ వెబ్ సిరీస్‌ను ఈ వీకెండ్‌లో మిస్ అవ్వద్దు.



## లైఫ్ అన్నీ నేర్పిస్తుంది



రౌడీ బాయ్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా"కింగ్డమ్". విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రమిది. ఇందులో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించగా, సత్యదేవ్ ముఖ్య పాత్ర పోషించారు. సూర్యదేవర నాగ వంశీనిర్మించిన ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని థియేటర్లలోకి రావడానికి రెడీ అయింది. గురువారం తెలుగు తమిళం హిందీ కన్నడ మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ దేవరకొండ తన సినిమాలతో పాటుగా రియల్ లైఫ్ యాటిట్యూడ్ తో వార్తల్లో నిలుస్తుంటారనే సంగతి తెలిసిందే. అయితే కింగ్డమ్ ప్రమోషన్స్ లో ఆయన్ని చూస్తే, మునుపటి కంటే కాస్త దూకుడు తగ్గించినట్లుగా, చాలా మెచ్యూర్ గా మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. ఇదే విషయాన్ని విజయ్ దగ్గర ప్రస్తావించగా.. పెద్దోడ్ని అవుతున్నానని, వయసు పెరుగుతున్న కొద్దీ మెచ్యూర్ రావాలని అన్నారు. ఏదేమైనా తన మనసుకు అనిపించిందే మాట్లాడతానని, ఎవరి కోసమో తాను మారనని అన్నారు. జీవితం అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ ప్రారంభం నుంచీ మీరు అగ్రెసివ్‌గా మాట్లాడుతున్నారు. కానీ ఈరోజు"కింగ్డమ్" ప్రెస్ మీట్ లో స్కూల్ కి వచ్చిన పిల్లాడిలా చాలా పద్ధతిగా మాట్లాడుతున్నారు. ఈ మార్పుకు కారణమేంటి? అని విలేఖలు ప్రశ్నించగా.. నేనెప్పుడూ లోపల నాకు ఏది అనిపిస్తే అదే మాట్లాడతా. ఇప్పుడు ఇలా అనిపిస్తుందేమో.. అందుకే ఇట్లా మాట్లాడుతున్నా. కెరీర్ ప్రారంభంలో దూకుడుగా ఉన్నప్పటికీ మనసులో అనిపించిందే మాట్లాడేవాడిని. ఎవరి కోసమో నేను మారను. ఎప్పుడు ఎలా అనిపిస్తే అలా ఉంటా. కానీ బిగినింగ్ డేస్‌లో డిఫెన్స్ మెకానిజంలో ఆ అగ్రెషన్ వస్తుందేమో.. ఎవరూ నన్ను తక్కువ చేసి మాట్లాడకూడదు. నన్ను నేను ప్రొటెక్ట్ చేసుకోవాలి. నేను అనుకున్నది సాధించాలి అనే ఆలోచనలతో అలా మాట్లాడతాం. సినిమాల్లో చూపించినట్లుగా హీరో ముందుగా పవర్‌ఫుల్‌గా ఉంటాడు. ఆ తర్వాత అమ్మ, అమ్మాయి ఎవరో ఒకరి వల్ల సాఫ్ట్ అయిపోతాడు అని విజయ్ దేవరకొండ అన్నారు. కింగ్డమ్‌లో పోషించిన పాత్ర వల్ల వచ్చినా మెచ్యూరిటీనా? గత అనుభవాల వల్ల వచ్చిన మార్పా? అని అడగ్గా.. వయసు పెరుగుతోంద, నేనూ పెద్దోడ్ని అవుతున్నా అని నవ్వుతూ బదులిచ్చారు. లైఫ్ అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు. కింగ్డమ్ అవుట్ పుట్ తో మేము చాలా సంతృప్తిగా ఉన్నాం. బుకింగ్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చూసి మాకెంతో హ్యాపీగా ఉంది. తెలుగు ఆడియన్స్ ఇస్తున్న భరోసాతోనే.. మేము సినిమా రిలీజ్ ముందు ఇంత ప్రశాంతంగా ఉండగలుగుతున్నాం. ఇది విజయ్ దేవరకొండ కింగ్డమ్ మాత్రమే కాదు."జెర్సీ" సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి కింగ్డమ్ ఇది. ఇందులో ఎమోషన్స్ కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ఆడియన్స్ కింగ్డమ్ ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి ఎక్స్ పీరియన్స్ ఇస్తుందిఖిఖి అని విజయ్ దేవరకొండ అన్నారు.

## సెప్టెంబర్‌లో ఓటిటికి సైయారా ?

లేటెస్ట్‌గా బాలీవుడ్ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన చిత్రం సైయారా యంగ్ హీరో ఆహాన్ పాండే హీరోగా పరిచయం అవుతూ నటించిన ఈ సినిమా పెను సంచలనంగా నిలిచింది. ఇండియన్ సినిమా దగ్గర ఏ హీరో డెబ్యూకి కూడా రాని రేంజ్ వసూళ్లు ఈ చిత్రానికి ఇప్పుడు వస్తున్నాయి. ఆల్రెడీ 400 కోట్ల మార్క్ ని దాటిన ఈ సినిమా ఇప్పటికీ స్ట్రాంగ్ రన్‌తో దూసుకెళ్తుంది. అయితే థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా కొనసాగుతున్న ఈ సినిమా ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం మేకర్స్ రానున్న సెప్టెంబర్ 12 నుంచి అందుబాటులోకి తెచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా ఇప్పుడు బజ్ వినిపిస్తుంది. ఈ సినిమా హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అందులో కేవలం హిందీలోనే స్ట్రీమింగ్ కి వస్తుందట. ఇక దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.

### వీక్ డేస్‌లో కూడా మహావతార్ నరసింహ గర్జన

రీసెంట్‌గా ఇండియన్ సినిమా దగ్గర ఒక సర్ప్రైజింగ్ బ్లాక్ బస్టర్ చిత్రం ఏదన్నా ఉంది అంటే అది యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ అని చెప్పాలి. దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించిన ఈ డివోషనల్ యాక్షన్ డ్రామా లిమిటెడ్ గా రిలీజ్ అయ్యి ఇప్పుడు బాక్సాఫీస్ దగ్గర గర్జిస్తోంది. వీకెండ్ అయ్యి వీక్ డేస్‌లోకి వచ్చిన తర్వాత కూడా సెన్సేషనల్ రన్‌ని ఈ సినిమా చూపించడం గమనార్హం.

# పహల్గాం దాడిలో టిఆర్‌ఎఫ్‌దే కీలక పాత్ర



## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నివేదిక వెల్లడి

**న్యూయార్క్,జూలై 30:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 'ది రెసిస్టెన్ ఫ్రంట్' పాత్ర ఉందని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి నివేదిక స్పష్టం చేసింది. ఇది భారతదేశానికి గొప్ప దౌత్య విజయమని చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి ఆంక్షల కమిటీ మానిటరింగ్ టీమ్ ఓ నివేదిక విడుదల చేసింది. అందులో పహల్గాం ఉగ్రదాడి చేసింది టీఆర్‌ఎఫ్ అని పేర్కొంది. హిందూ పురుషులే లక్ష్యంగా దాడి జరిగిందని వెల్లడించింది. "2025 ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో లష్కరే తోయిబాకు చెందిన అనుబంధ సంస్థ టీఆర్‌ఎఫ్ ప్రమేయం ఉంది. ఈ దాడిలో 26 మంది మరణించారు. యూఎన్‌ఎస్‌సీ రిపోర్ట్ 2019 తరువాత ఒక నివేదికలో పాక్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ గురించి ప్రస్తావించడం ఇదే మొదటిసారికావడం గమనార్హం. యూఎన్ ఎస్‌సీ నివేదికలోని దక్షిణాసియా విభాగం కింది మొదటి భాగం చాలాపెద్దది. అందులో టీఆర్‌ఎఫ్, పహల్గాం ఉగ్రదాడి గురించి వివరించారు. ఇందులోనే లష్కరే తోయిబా, టీఆర్‌ఎఫ్‌లకు ఉన్న సంబంధాలు గురించి, ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఇస్తున్న మద్దతు గురించి ప్రస్తావించారు. భారతదేశం ఇప్పటి వరకు ఏం చెబుతోందో, అదే యూఎన్‌ఎస్‌సీ నివేదిక కూడా చెప్పిందని ప్రభుత్వ వర్గాలుపేర్కొన్నాయి. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పర్యాటక ప్రదేశం పహల్గాంలోకి ఐదుగురు ఉగ్రవాదులు చొరబడ్డారు. వీరు చేసిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. టిఆర్ఎఎ ఈ దాడి చేసింది తామే నని ప్రకటించింది. అంతేకాదు దాడి జరిగిన ప్రదేశానికి సంబంధించిన చిత్రాన్ని కూడా ప్రచురించింది. మరుసటి రోజు ఆదాడి చేసింది తామేనని టిఆర్‌ఎఫ్ పునరుద్ఘాటించింది. అయితే అనూహ్యంగా ఏప్రిల్ 26న టిఆర్‌ఎఫ్ తన వాదనలను ఉపసంహరించుకుంది. ఆ తరువాత ఎలాంటి ప్రకటనలుచేయలేదు. మరో ఇతర ఉగ్రవాద సంస్థకూడా ఈ దాడికి బాధ్యత వహించ లేదు. అయితే లష్కరే తోయిబా, టిఆర్‌ఎఫ్ మధ్య సంబంధాలను తోసిపుచ్చలేము. కనుక జమ్మూకశ్మీర్ ఉగ్రవాదుల దాడులకు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం భారత ఉపఖండంలో ప్రాంతీయ సంబంధాలు చాలా బలహీనంగా ఉన్నాయి. అందువల్ల ప్రాంతీయ ఉద్రిక్తతలను ఉగ్రవాద గ్రూపులు ఉపయోగించుకునే ప్రమాదం ఉంది. లష్కరే తోయిబా మద్దతు లేకుండా టీఆర్‌ఎఫ్ ఆ దాడి చేయలేదు.

ఈ నివేదికను 1267 ఆంక్షల కమిటీ, మానిటరింగ్ బృందం సహా, భద్రతా మండలి సభ్యులు అందరూ ఏకాభిప్రాయంతో ఆమోదించారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ గతంలో పాక్ జాతీయ అసెంబ్లీలో, పహల్గాం దాడిని ఖండిస్తూ యూఎన్‌ఎస్‌సీ చేసిన పత్రికా ప్రకటనలో టిఆర్‌ఎఫ్ పేరును తొలగించాలని తాను బలవంతం చేసినట్లు గొప్పలు చెప్పుకున్నారు. ఈ నేపథ్యంలో "ఎంటీ నివేదికలో టిఆర్‌ఎఫ్ గురించి ప్రస్తావించడం వల్ల పాకిస్థాన్ చెప్పే అబద్ధాలను, మోసపూరిత కథనాలను ప్రపంచం ఎలా చూస్తుందో తెలుస్తుంది" అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ వంటి ఉగ్రసంస్థలు తమ నుంచి దృష్టి మళ్లించడానికి జమ్మూ కశ్మీర్‌లో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ లాంటి లౌకిక పేర్లతో ప్రాక్సీ ఉగ్రవాద సంస్థలను ఏర్పాటు చేశాయి. వీటికి పాకిస్థాన్ అండదండలు ఉన్నాయి. అయితే ఇప్పుడు ఆ ఉగ్రవ్యూహాన్ని పంక్చర్ అయ్యిందని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. వాస్తవానికి 2023 నుంచి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ టిఆర్‌ఎఫ్ ఉగ్రవాద సంస్థ గురించి యూఎన్ మానిటరింగ్ కమిటీకి వివరాలు అందిస్తోంది. 2024లో కనీసం రెండు సందర్భాల్లో ఎంఇఎ లష్కరే తోయిబా, టిఆర్‌ఎఫ్ కార్యకలాపాలపై, ఎల్‌తో టిఆర్‌ఎఫ్ సంబంధాల గురించి మానిటరింగ్ కమిటీకి తెలియజేసింది. జులై నెలలో యూఎన్ సంస్థకు పాకిస్థాన్ అధ్యక్షత వహించింది. ఆ సమయంలో మానిటరింగ్ కమిటీ నివేదిక నుంచి టీఆర్‌ఎఫ్ పేరును తొలగించేందుకు పాక్ చాలా ప్రయత్నించింది. అయితే యూఎన్‌ఎస్‌సీ నివేదికలో టీఆర్‌ఎఫ్ పేరును చేర్చారు. మొత్తానికి దీని వల్ల ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో పాకిస్థాన్ తిరుగులేని ప్రమేయాన్ని ఇది సూచిస్తుంది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో భారత్ విశ్వసనీయతను ఇది ధ్రువీకరిస్తుంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తరువాత, 2019లో టీఆర్‌ఎఫ్ ఉగ్రవాద సంస్థ మనుగడలోకి వచ్చింది. పాక్ ఐఎస్ఐ మద్దతు కూడా ఉంది. ఈ ఉగ్రసంస్థ భారత పౌరులు, మైనారిటీలు, పర్యాటకులు, భద్రతా దళాలను లక్ష్యంగా పనిచేస్తోంది.



## బుల్లెట్లు పేల్చిన వారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది

### రాజ్యసభలో ఆపార్టీపై మండిపడ్డ కేంద్ర మంత్రి నడ్డా!

**న్యూఢిల్లీ, జులై 30:** కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పాలనలో బాంబు పేలుళ్లు జరగని నగరమే లేదని కేంద్ర మంత్రి జెపి నడ్డా దుయ్యబట్టారు. వారి హయాంలో ఉగ్రవాదాన్ని చూసీ చూడనట్లుగా వదిలేశారని మండిపడ్డారు. రాజ్యసభలో జరుగుతున్న 'ఆపరేషన్ సిందూర్'పై చర్చలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పహల్గాందాడి, అనంతరం చర్యలపై ఇప్పుడు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నవారు గతంలో వారి పాలనను గుర్తుచేసుకోవాలి. వారి హయాంలో ఢిల్లీ, వారణాసి, ముంబయి ఇలా ఎన్నోచోట్ల బాంబుపేలుళ్లు సంభవించాయి. అప్పట్లో పేలుళ్లు జరగని నగరమనేదే లేకుండా పోయింది. వందల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పాకిస్తాన్‌పైఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదు. మనపై బుల్లెట్లు పేల్చినవారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టింది. ఉగ్రదాడులు చేస్తున్న వారితో వాణిజ్యబంధాలు పెంచుకుంది అని జెపి నడ్డా మండిపడ్డారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిపివేతను కూడా కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయిందన్నారు. దేశభద్రతకు సంబంధించిన విషయాల్లో మోడీ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని నడ్డా ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రదాడుల ఘటనలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఉరిలో ఉగ్రదాడి తర్వాత ప్రధాని మాట్లాడుతూ బాధ్యులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మూడు రోజుల తర్వాత మెరుపుదాడులు చేపట్టి ఉగ్ర లాంఛ్ ప్యాడ్లను భారత్ ధ్వంసం చేసింది. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరి మారిందని చెప్పేందుకు ఆ ఘటనే ఉదాహరణ. మన ప్రతిస్పందన ఎలా ఉంటుందో శత్రువులకు ఈ పాటికే అర్థమై ఉంటుంది అని నడ్డా పేర్కొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో 23వేల మంది మహిళలు, బాలికలు మిస్సింగ్

### సిఎం మోహన్ యాదవ్ స్వయంగా లిఖితపూర్వక జవాబు

**భోపాల్,జూలై 30:** మధ్యప్రదేశ్‌లో 23,000 మందికి పైగా మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారని, అలాగే మహిళలపై అత్యాచారం, ఇతర నేరాలకు సంబంధించిన 1,500 మంది నిందితులు పరారీలో ఉన్నారని ప్రభుత్వం అసెంబ్లీకి తెలియజేసింది. సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ హోం మంత్రి బాలా బచ్చన్ లేవనెత్తిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు వెలుగులోకి వచ్చాయి. 2024 జనవరి 1 నుంచి 2025 జూన్ 30వరకు రాష్ట్రంలో నమోదైన అత్యాచారం, లైంగిక వేధింపుల కేసులపై, అలాగే అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్యపై ఆయన జిల్లాల వారీగా వివరణాత్మక డేటాను బాలా బచ్చన్ కోరారు. అదృశ్యమైన బాధితుల్లో ఎంత మంది ఒక నెల కంటే ఎక్కువ కాలం నుంచి కనిపించడం లేదు, ఎంత మంది నిందితులను అరెస్టు చేశారు, ఎంత మంది ఇంకా పరారీలో ఉన్నారు అని కూడా బచ్చన్ ప్రశ్నించారు. నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు, పరారీలో ఉన్న నిందితులను అరెస్టుకు గడువు గురించి కూడా ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అసెంబ్లీకి సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో ఈ షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. 2025 జూన్ 30 నాటికి, మొత్తం 21,175 మంది మహిళలు, 1,954 మంది బాలికలు ఏడాదికిపైగా అదృశ్యమయ్యారు. రాష్ట్రంలో అదృశ్యమైన మహిళలు, బాలికల సంఖ్య మొత్తం 23,129కి చేరుకుంది. మహిళలపై 292 మంది నిందితులు లైంగిక దాడికి పాల్పడగా, 283 మంది బాలికపై అత్యాచారానికి తెగబడ్డారు. ఇతర రకాల లైంగిక హింస కేసులలో 610 మంది నిందితులు (మహిళలపై 443 మంది, బాలికలపై 167 మంది) ఉన్నారు.

అదృశ్య కేసులకు సంబంధించిన ఇతర నేరాలలో 320 మంది నిందితులు (మహిళలకు సంబంధించిన 76 మంది, బాలికలకు సంబంధించిన 254 మంది) ఉన్నారు. మొత్తంగా రాష్ట్రంలో మహిళలు, బాలికలపై తీవ్రమైన నేరాలకు పాల్పడిన 1,500 మందికి పైగా నిందితులు ప్రస్తుతం గుర్తించబడకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారు. అనేక జిల్లాలు అదృశ్య మహిళల కేసుల్లో ప్రధాన హాట్‌స్పాట్‌లుగా నిలిచాయి, ప్రతి జిల్లాలో 500 కంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా సాగర్‌జిల్లాలో 1,069 మంది మహిళలు అదృశ్యమైనట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత జబల్పూర్‌లో 946, ఇండోర్‌లో 788, భోపాల్ (గ్రామీణ)లో 688, ఛతర్పూర్‌లో 669, రేవాలో 653, ధార్‌లో 637, గ్వాలియర్‌లో 617 కేసులు నమోదయ్యాయి. ఈ గణాంకాలు మధ్యప్రదేశ్‌లో మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనను స్పష్టం చేస్తున్నాయి. గత డేటా ప్రకారం 2021 నుంచి 2024 వరకు 28,857 మంది మహిళలు, 2,944 మంది బాలికలు అదృశ్యమైనప్పటికీ, కేవలం 724 కేసులు మాత్రమే అధికారికంగా నమోదయ్యాయి. ఇండోర్‌లో 2,384 మంది మహిళలు అదృశ్యమైతే 15కేసులు మాత్రమే నమోదయ్యాయి. సాగర్ జిల్లాలో అత్యధికంగా 245



మంది బాలికలు అదృశ్యమైనట్లు కేసులు నమోదయ్యాయి. అత్యాచార కేసుల విషయంలో 2024లో రోజుకు సగటున 20 కేసులు నమోదయ్యాయి. 2020లో 6,134 కేసుల నుంచి 2024లో 7,294 కేసులకు 19 శాతం పెరుగుదల కనిపించింది. ధార్ జిల్లా గిరిజన మహిళలపై అత్యాచార కేసులు అత్యధికంగా నమోదయ్యాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 26 శాతం పెరుగుదల నమోదైంది. అయితే, ఈ కేసుల్లో దోషులకు శిక్షలు పడటం చాలా తక్కువగా ఉంది. గత ఐదేళ్లలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 2,739 కేసుల్లో కేవలం 23 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో 22 శాతం, ఇతర వెనుకబడిన తరగతులలో 21 శాతం, జనరల్ కేటగిరీలో 18 శాతం మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి. ఈ అదృశ్య కేసుల వెనుక మహిళలు, బాలికలను ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే రాకెట్‌ఉందని, ఎక్కువగా ఆర్థికంగా బలహీన వర్గాలనుంచి వచ్చేమహిళలు ఈ పథకాలకు బాధితులవుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలా బచ్చన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బుర్కినాఫాసో సైనిక స్థావరంపై ఉగ్రవాదుల దాడి

### 50 మంది సైనికులు దుర్మరణం

**బురుండి,జూలై 30:** బుర్కినాఫాసో దేశంలోని ఉత్తర ప్రాంతంలోగల ఓ సైనిక స్థావరంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సుమారుగా 50 మంది సైనికులు మరణించారు. సోమవారం బౌల్సా ప్రావిన్స్‌లోని దార్గోలో ఉన్న సైనిక స్థావరంపై ఈ దాడి జరిగింది. జమాత్ నస్ర్ అల్‌ఇస్లామ్ వాల్‌ముస్లిమీన్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. సుమారు 100 మంది ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. దాడి అనతరం సైనిక స్థావరాన్ని తగలబెట్టి ఆయుధాలను దోచుకున్నారు. పశ్చిమ ఆఫ్రికా అంతటా దాడులు చేస్తున్న అనేక సాయుధ సమూహాల్లో జమాత్‌నస్ర్ కూడా ఒకటిగా ఉంది.

ఇది అల్‌ఖైదాకు అనుబంధంగాపశ్చిమ ఆఫ్రికాలో పనిచేస్తున్న సంస్థ. ఇది వందలాది మంది పౌరులు, సైనికుల మరణాలకు కారణమవుతోంది. బుర్కినా ఫాసోలో ముఖ్యంగా రాజధానికి వెలుపల, దేశంలోని చాలా భాగాలను సాయుధ సమూహాలు నియంత్రిస్తున్నాయి. ఈ సాయుధ సమూహాల దాడులు ఇటీవల బాగా పెరిగాయి. సైనికనాయకుడు ఇబ్రహీం ట్రాయోర్ రాజకీయ, సైనిక మిత్రదేశాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ ఇస్లామిస్ట్ సమూహాలను నియంత్రించడంలో విఫలమయ్యారు.

## అదుపుతప్పి తావీనదిలో పడిపోయిన ఐటిబిపి బస్సు

**జమ్ము,జూలై 30:** ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్‌కు సంబంధించిన బస్సు అదుపుతప్పి తావి నదిలో పడింది. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఐటిబిపికి చెందిన జవాన్‌లను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకొచ్చేందుకు వెళ్తుండగా బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో డ్రైవర్, ఆయుధాలు మాత్రమే ఉండటంతో భారీ ప్రాణ నష్టం తప్పింది.

బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు సంబంధించిన టీమ్స్ ఘటనా ప్రాంతానికి వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన డ్రైవర్ బయటికి తీసి ఆస్పత్రికి తరలించాయి. పరీక్షించిన వైద్యులు అతడికి ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. బస్సును, బస్సులోని విలువైన ఆయుధాలను బయటికి తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## మద్యనిషేధం అమలయ్యాక బీహార్‌లో 6.40 లక్షలమందికి జైలు శిక్షలు!

**పాట్నా,జూలై 30:** బీహార్‌లోని ఎక్సైజ్‌నిషేధ అమలుచట్టం 2016లో అమలుకు వచ్చినప్పటి నుంచి నేటివరకూ 6.40 లక్షలమందికి శిక్షలు పడ్డాయని కోర్టులు తొమ్మిది మందికి మరణ శిక్షను కూడా విధించాయని, 18 మందికి జీవితఖైదు, 222మందికి పదేళ్లపాటు అంత కంటే ఎక్కువ జైలుశిక్షలు పడినట్లు అదనపు డైరెక్టర్ జనరల్ ఎక్సైజ్‌శాఖ అమిత్‌కుమార్‌జైన్ వెల్లడించారు. మొత్తంగా 6,40,379 మంది వ్యక్తులకు శిక్షలు పడ్డాయన్నారు. వీరంతా కూడా ఎక్సైజ్ మద్యనిషేధ చట్టం ఉల్లంఘించిన వారేనన్నారు. చట్టంలోని సెక్షన్ 37 ప్రకారం మొత్తం 6,38,574 మంది నిందితులుగా తేలారని బహిరంగ ప్రదేశాల్లో ఇబ్బందులు కలిగించే ప్రవర్తన, మద్యం సేవించి దుష్ప్రవర్తన వంటి వాటికింద కేసులు నమోదయితే 18095 మందిని సెక్షన్ 30 కింద శిక్షలుపడ్డాయన్నారు. సెక్షన్ 30 కింద 1805 మందిలో 18 మందికి జీవితఖైదు, 222మందికి 10ఏళ్లకుపైగా జైలు శిక్షపడితే 935 మందికి రెండునుంచి పదేళ్లపాలు జైలుశిక్షలు పడ్డాయి. 621 మందికి రెండేళ్లలోపు కారాగార శిక్షలు వేసినట్లు ఎక్సైజ్ ఎడిజి తెలిపారు. మొత్తంగా 10,85,951 కేసులు



నమోదు చేసామని, వాటిలో 4,16,081 కేసులు కేవలం ఎక్సైజ్‌శాఖ మాత్రమే నమోదు చేస్తే మరో 5,59,870 కేసులను రాష్ట్ర పోలీసులు నమోదుచేసారన్నారు. అధికారిక గణాంకాలప్రకారం 5,36,921 కేసులు నమోదు కాగా 4,49,030 కేసులు సెక్షన్ 30 కింద నమోదు చేసామన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కూడా 63,442 మందిని అరెస్టుచేసామన్నారు.

అక్రమ మద్యం తయారీ, విక్రయం, నిషేధిత మద్యం విక్రయాలు కింద వీరిపై చర్యలు తీసుకున్నామన్నారు. వారిలో 38,781 మంది మద్యంసేవిస్తుండగా పట్టుకున్నామని, 24,701 మంది అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నం అయినందుకు అరెస్టుచేసినట్లు చెప్పారు.వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు కూడా 13,921 మంది ఉన్నారని, 305 మంది ఇతర రాష్ట్రాలనుంచి ఎక్సైజ్ వాంటెడ్ నిందితులను తీసుకువచ్చామన్నారు. అక్రమ మద్యంతోనే కోట్లుకూడబెట్టిన 240 మంది వ్యక్తులను గుర్తించామని ఎడిజి చెప్పారు. 76మంది వ్యక్తుల ఆస్తులను జప్తుచేసామన్నారు. ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా 16,21,430 లీటర్ల మద్యం ధ్వంసంచేసిందని, అలాగే 8,04,888 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం కూడా ధ్వంసంచేసిందని వీటి విలువ 74.18 కోట్ల వరకూ ఉంటుందన్నారు. పోలీసు స్టేషన్లలోని గూండా రిజిస్టర్లలో 8546 మంది వ్యక్తులపేర్లు చేర్చామన్నారు. 1344 మంది వ్యక్తులను క్రైమ్ కంట్రోల్ యాక్ట్(సిసిఎ)కింద అదుపులోకి తీసుకుని కేసులు నమోదుచేసినట్లు చెప్పారు. 2016 ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి బీహార్ సంపూర్ణ మద్యనిషేధ రాష్ట్రంగా అమలులోకి వచ్చింది. దీనితో ఎక్సైజ్, పోలీసులు సంయుక్తంగా దాడులునిర్వహించి వేలాదిగా కేసులు నమోదుచేసారు.



# చీఫ్ జస్టిస్ ఆఫీసంటే పోస్టాఫీస్ కాదు!

## జస్టిస్ వర్మ కేసు విచారణలో ధర్మాసనం చురకలు

**న్యూఢిల్లీ, జూలై 30:** భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం అంటే పోస్టాఫీస్ కాదని, ఈ అత్యున్నతస్థానంలో ఆసీనులైన వ్యక్తి జాతికి సేవలందించేందుకేనని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ యశ్వంత్‌వర్మకు కఠిన సంక్లిష్టప్రశ్నలువేసింది. ఆయన ఢిల్లీ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో నగదు రికవరీ కట్టలవిచారణకేసుకు సంబంధించి సుప్రీం కార్యాలయం తీవ్రస్థాయి ప్రశ్నలువేసింది. జస్టిస్ వర్మ ముగ్గురుసభ్యుల టాప్‌కోర్టు ప్యానెల్ దర్యాప్తును సవాల్‌చేసారు. తనపై నమోదుచేసిన ఆరోపణలు, ఆపై తనను తొలగించాలని చేసిన సిఫారసులు ఏకపక్షంగా జరిగాయని ఆయన వాదించారు.

ఇదంతా కూడా మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా హయాంలోనే జరిగిందన్నారు. జడ్జితరపున విచారణ బెంచ్‌లో జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిమ్‌లు ఉండగా సీనియర్ న్యాయవాది కపిల్‌సిబాల్ మాట్లాడుతూ టాప్ కోర్టు ఇన్‌హౌస్ కమిటీ జడ్జితొలగింపును సిఫారసుచేసే సాధికారత లేదని కేవలం చీఫ్‌జస్టిస్‌కు సలహా ఇచ్చేంతవరకూ మాత్రమేనన్నారు. అంతేకాకుండా రాజ్యాంగంలోని 124వ అధికరణాన్ని గుర్తుచేస్తూ జడ్జిల విచారణచట్టంలో స్పష్టంగా పొందుపరిచినట్లు చూపించారు. ఈ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించడం అంటే రాజ్యాంగ వ్యవస్థలనున తమ చేతుల్లోకి తీసుకున్నట్లుగానే భావించాలని కూడా సూచించిందని గుర్తుచేసారు. ఇలాంటి కేసుల్లో టాప్‌కోర్టు అధికారాలపైకి విచారణ మళ్లింది. జస్టిస్ దత్తా మాట్లాడుతూ చీఫ్‌జస్టిస్ కార్యాలయం అంటే ఒక పోస్టాఫీసు వంటిది కాదని, జాతికి న్యాయసేవలు అందించే అత్యున్నత సీటులో ఆసీనులు అయిన వ్యక్తికి కీలక బాధ్యతలుంటాయన్నారు. అనైతిక శైలి వంటిఫిర్యాదులపరంగా చీఫ్‌జస్టిస్‌కు వాటిని రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పంపించే అధికారాలున్నాయన్నారు.

అయితే జస్టిస్ వర్మ అనైతిక ప్రవర్తనతో ఉన్నారని రుజువుకాకుండానే ఎలా నిర్ధారిస్తారన్నారు. బెంచ్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేసిందని చెప్పడంతో జస్టిస్ దత్తా స్పందిస్తూ మేం ఒకభావనకువస్తే మేం మౌనంగా ఉండి మీ వాదనలను కొనసాగించేవారమని, ఆపై తీర్పు ప్రకటించే వారమన్నారు. అయితే ఇది ఎంత మాత్రం సహేతుకన్యాయం కాదని, అందువల్లనే మేం 141వ అధికరణం పైమాట్లాడుతున్నామని, వాటిని అనుసరించాల్సిందేనన్నారు. ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికపై సిబాల్ స్పందిస్తూ జస్టిస్ వర్మ ప్యానెల్‌రిపోర్టు ఎంత మాత్రం పార్లమెంటరీ ప్రక్రియ కొనసాగించేందుకు వీలుకాదని అయితే రాజకీయం చేసారన్నారు.

దీనిపై ముగ్గురుసభ్యుల ధర్మాసనం ఇది కేవలం నివేదిక మాత్రమేనని, ప్రాథమిక నివేదిక భవిష్యత్తు విచారణను ఎలాంటి ప్రభావితం చేయదని అన్నారు. చీఫ్‌జస్టిస్ సిఫారసులు పార్లమెంటుపై ప్రభావితంచేయవని, పార్లమెంటు సొంతంగా ఒక నిర్ణయానికి వచ్చే అధికారం ఉందని సిజెఐ ఒక సిఫారసు ఇచ్చిన తర్వాత ఏ ఎంపి నమ్మకుండా ఉంటారని దీపాంకర్‌దత్తా ప్రశ్నించారు. జస్టిస్ వర్మను ఇన్‌హౌస్ దర్యాప్తులో విచారణచేయలేదని, అందువల్లనే నివేదికపై సవాల్ చేయాల్సివచ్చిందని కపిల్‌శర్మ చెప్పడంతో సుప్రీం తన తీర్పును రిజర్వు చేసింది.

## సంక్షిప్తంగా..

### అల్‌ఖైదా ఉగ్రనాయకురాలు షామాపర్వీన్ అరెస్టు

**బెంగళూరు,జూలై 30:** అల్‌ఖైదా సూత్రధారి షామా పర్వీన్(30) అరెస్టు అయ్యారు. షామా పర్వీన్‌ను గుజరాత్ ఎటిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకనుంచి ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నెల 22న నలుగురు అల్‌ఖైదా సభ్యులను అరెస్టు చేయడంతో.. షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. విచారణలో తమ నాయకురాలు పర్వీన్ అని ఉగ్రవాదులు చెప్పారు. రహస్య, ఆటో డిలీటెడ్ యాప్ ద్వారా సంప్రదింపులు జరిపినట్టు గుర్తించారు. సోషల్ మీడియా గ్రూపులో అన్ని రాష్ట్రాల సభ్యులు ఉన్నట్లు తేలింది. ఈ నెల 22న ఫర్దీన్ షేక్(అహ్మదాబాద్), సైఫుల్లా ఖురేషి(గుజరాత్), మహమ్మద్ ఫాయిక్(ఢిల్లీ), జీషన్ అలీ(ఉత్తరప్రదేశ్)ని అరెస్టుచేశారు. వీరిని విచారిస్తున్న క్రమంలో తమ నాయకురాలు షామా పర్వీన్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ గ్రూపులోని ఇతర సభ్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

### తీవ్రస్థాయి భూకంపం వచ్చినా ఆపరేషన్ సక్సెస్



**మాస్కో,జూలై 30:** రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత నమోదవడంతో రష్యాలోని కమ్చట్కా ద్వీప కల్పం అతలాకుతలమైంది. భవనాలు ఊగిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ప్రకంపనలు సంభవించిన సమయంలో ఆపరేషన్ థియేటర్ ఊగిపోతున్నప్పటికీ, ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్సను పూర్తి చేసిన ఘటన కమ్చట్కా ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈ ఆసుపత్రికి సంబంధించిన దృశ్యాలను రష్యన్ న్యూస్ నెట్‌వర్క్ 'ఆర్టీ' సామాజిక మాధ్యమంలో పంచుకుంది. ఆపరే షన్ థియేటర్‌లో శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలో భూకంపం సంభవించింది. ప్రకంపనల ధాటికి భవనం మొత్తం ఊగిపోయింది. అయినప్పటికీ, వైద్యులు మాత్రం భయపడకుండా ప్రశాంతంగా ఉండి శస్త్రచికిత్సను పూర్తి చేశారు.

### సభలో చైనా గురూలు కూడా ఉన్నారు: జైశంకర్

**న్యూఢిల్లీ, జూలై 30:** ఆపరేషన్ సింధూర్‌పై జరుగుతున్న చర్చలో విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ కాంగ్రెస్‌నేతల వాఖ్యలు,నిరసనలను తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు. సభలో ఎక్కువమంది 'చైనాగురు'లు ఉన్నారని వారే పాకిస్తాన్‌చైనా అత్యంత సన్నిహిత సంబంధాలతో పనిచేస్తున్నాయంటూ గగ్గోలుపెడుతున్నారని, ఈసమాచారం మాకు పదేళ్లకిందటనే తెలుసునని, దీనికంతటికీ కారణం యుపిఎ పాలనలోని నిర్ణయాలేనని జైశంకర్ దుయ్యబట్టారు.సభలో తనముందు ఇపుడు ఒక చైనా గురు ఒకరు కూర్చుని ఉన్నారంటూ జైరామ్‌రమేష్‌పై పరోక్షవ్యాఖ్యలుచేయడంతో విపక్ష సభ్యులంతా లేచి నిరసనతెలిపారు. చిన్‌ఇండియాగా పేర్కొన్న జైరామ్‌రమేష్ అసలు ముందు చైనా గురువులను రప్పించుకుని ట్యూషన్లు చెప్పించుకున్న సందర్భాలనేమంటారని ప్రశ్నించారు. చైనా గురూస్ ఇపుడు పాకిస్తాన్,చైనాలకు సన్నిహిత బంధం ఉందని చెపుతున్నారని, మాకు అంతా సమాచారం ఉందని, మేంవాటిని ఎలా అధిగమించేదీ కూడా ప్రణాళిక సిద్ధంచేసినట్లు చెప్పారు.

### బీహార్‌లో ట్రాక్టర్‌కు రెసిడెన్సీ సర్టిఫికేట్‌కోసం దరఖాస్తు

**మోతిహరి,జూలై 30:** బీహార్‌లోని పట్నాలో కుక్కకు నివాస ధ్రువీకరణ పత్రం జారీ చేసిన విషయంపై విమర్శలు ఆగకముందే, మోతిహరిలో ట్రాక్టర్‌కు నివాస ధ్రువీకరణ ప్లికేషన్ పెట్టుకున్నాడు. ఇంకా ఆశ్చర్యకరంగా ఆ దరఖాస్తులో భోజ్‌పురి నటి మోనాలిసా ఫొటోను జత చేశాడు. మోతిహరి జిల్లాలోని కోట్వా జోన్ కార్యాలయంలో జరిగింది. ఆశ్చర్యకరంగా దరఖాస్తుదారుడి పేరు సోనాలికా ట్రాక్టర్ అని అప్లికేషన్‌లో రాశారు. తండ్రి పేరు స్వరాజ్ ట్రాక్టర్, తల్లి పేరు కర్ దేవిఅని అప్లికేషన్‌లో నింపాడు. దరఖాస్తు అందిన వెంటనే కోట్వా జోన్ కార్యాలయంలో కలకలం రేగింది.

### హిట్‌అండ్‌రన్ కేసులో నటి నందిని అరెస్ట్

**గువాహతి,జూలై 30:** హిట్ అండ్ రన్ కేసులో ప్రముఖ నటి అరెస్టయ్యారు. అస్సామీ నటి నందిని కశ్యప్ 120 కిలోమీటర్ల కంటే వేగంతో కారు నడుపుతూ ఓ విద్యార్థిని ఢీ కొట్టింది. సదరు విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గువాహటి పోలీసులు నటిని మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. జులై 25న తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నందిని కష్యప్ కారు నడుపుకుంటూ వెళ్తోంది. షూటింగ్‌ను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా.. గువాహటిలోని దఖింగావ్ ప్రాంతంలో ఆమె కారు 21 ఏళ్ల విద్యార్థిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే, గాయపడిన విద్యార్థికి సాయం చేసేందుకు కూడా నటి ముందుకు రాలేదు.

31-7Pg6exHMNWJQE.qxd:31-7Pg6exHMNWJQE.qxd 01/01/01 9:18 AM Page 1



# మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## : డిజిపి హరీష్‌కుమార్ గుప్తా



మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోస్టరు ఆవిష్కరిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా,ఇతర కీలక పోలీసు అధికారులు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** మానవ అక్రమ రవాణాను నియంత్రించడం పౌరుల కనీస బాధ్యతని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. పిల్లలను, బాలికలను కిడ్నాప్ చేయడం, పనివారిగా బలవంతపు వత్తిడిపై శ్రామీకులను తీసుకుని వెళ్ళడం నేరమన్నారు. ఇటువంటి అంశాలను గమనించినప్పుడు పోలీసుకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇలా సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మానవ హక్కులు అందరికి వర్తించే దిశలో పౌరుల ఆలోచనా విధానం ఉండాలన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తన కార్యాలయంలో "మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం " దోపిడీని అంతం చేయండిఅనే నినాదంతో కూడిన పోస్టర్ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ హ్యూమన్ ట్రాఫికింగ్ కు పాల్పడే వారి పట్ల ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛను, హక్కులను, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూలై 30వ తేదీని ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగాఖిఖి జరుపుకుంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. మానవ అక్రమ రవాణా బాధితుల హక్కుల పరిరక్షణ కొరకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నందు ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం వారి భద్రతే ప్రధాన అంశంగా పనిచేస్తూ, చట్టాలను కఠినంగా అమలు చేస్తూ, అక్రమ రవాణాదారులకు మరియు వారికి సహకరించే వారికి కఠిన శిక్షలు పడేలా చేయడం ద్వారా వారి నెట్‌వర్కున్న పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలు మరియు బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని మరియు అక్రమ రవాణా నిర్వహించే వారిని జవాబుదారీ చేయడం, అక్రమ రవాణా బాధితులకు రక్షణ మరియు నష్టపరిహారం, పునరావాసంతో పాటుగా వారికి తగన న్యాయం అందించేందుకు మనమందరం కలసికట్టుగా కృషి చేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ యంత్రాంగానికి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఇటీవల గుంటూరు జిల్లా పరిధిలో పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నం. 169/2020కు సంబంధించిన మానవ అక్రమ రవాణా కేసులో ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు మరియు 10 వేల రూపాయల జరిమానా విధించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లా, ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో ఖిఖిహ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్ఖిఖి కేసులో ముద్దాయికి న్యాయస్థానం 7 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నంబర్కు ఫోన్ చేయడం ద్వారా లేదా శక్తి యాప్ లో ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా లేదా శక్తి యాప్ నంబర్ 79934 85111 డయల్ చేయడం ద్వారా తెలియాజేయల్సిందిగా కోరారు.

# భూముల రీసర్వేలో మార్పులు

## - గ్రామాల సరిహద్దులు, ప్రభుత్వ భూములు గుర్తింపు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం నాలా చట్టం రద్దు నిర్ణయానికి అనుగుణంగా భూముల రీ సర్వేలో మార్పులు చేసింది. రీ సర్వే చేయాల్సిన గ్రామాల్లో తొలుత సరిహద్దులు,ప్రభుత్వ భూములను సర్వేయర్లు గుర్తిస్తున్నారు. తర్వాత ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు సదరు గ్రామాలలోని ప్రైవేటు భూములకు కొలతలు వేస్తారు. భూ వినియోగ మార్పిడి (నాలా) అనుమతుల జారీ ప్రక్రియ ప్రస్తుతం రెవిన్యూ శాఖ ద్వారా జరుగుతోంది. ఆ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ చట్టాన్ని ఉపసంహరించుకున్న అనంతరం భూ వినియోగ మార్పిడికి అనుమతుల జారీ భాధ్యతను స్థానిక సంస్థలకు అప్పగిస్తారు. అయితే...స్థానిక సంస్థల వద్ద భూములకు సంబంధించిన సమాచారం ఉండదు. నాలా అనుమతుల జారీలో ధరఖాస్తులో పేర్కొన్న భూమి ప్రభుత్వానిదో కాదో ముందుగా పరిశీలిస్తారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ భూముల సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువస్తే స్థానిక సంస్థల అధికారుల పని సులువుగా ఉంటుంది. అందుకే రీ సర్వేలో మార్పులు చేశారు. సర్వేయర్లు ఆగస్టు 5 లోగా గ్రామల సరిహద్దులను,ఆగస్టు చివరి నాటికి ప్రభుత్వ భూములను గుర్తిస్తారు.



# ఆగస్టులో ఐదురోజులు తిరుపతిలో మద్యపానం నిషేధించండి

## - వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ

**తిరుపతి,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్య క్షేత్రం,ఆధ్యాత్మికనగరం తిరుపతిలో వినాయక చవితి పర్వదినాన్ని తెలంగాణా హైదరాబాద్ మహానగరం తరహాలో జరుపుకుంటామని, ఈ కారణంగా ఆగస్టులో 27వతేదీ నుండి 31వరకు ఐదురోజులు మద్యం విక్రయాలను నిషేధించాలని కమిటీ కోరింది. ఈ మేరకు వరసిద్దివినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, భాస్కర్‌నాయుడు, ఆకులసతీశ్, నవీన్,పార్థు,రెడ్డిబాబు,ఆనంద్, వాసు ,సుబ్రమణ్యంరెడ్డి,కరాటే శ్రీనివాస్ బుధ వారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. వినాయకచవితి పర్వదినాన్ని తిరుపతిలో అత్యంత వేడుకగా జరుపుకోవడం సాంప్రదాయమని,ఈ ఆనవాయితీ మేరకు తిరుపతిలో ప్రశాంత వాతావరణం, భక్తిభావం కల్పించేందుకు మద్యపాన నిషేధం ఐదురోజులు విధించాలని కోరారు. వెయ్యికిపైగా విగ్రహాలు ఏర్పాటు జరుగు తుందని, ఎంతో పవిత్రంగా జరిగే ఈ పండుగను 3లక్షలమంది జరుపుకుంటారన్నారు. ఆగస్ట్ 27వతేదీ వినాయకచవితి పర్వదినం ,ఆ తరరువాత 31వతేదీ వినాయక విగ్రహాల సామూహిక నిమజ్జనాలు జరుగుతాయన్నారు.

# ఇస్రోకు అభినందనలు

## మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** బహుళ ప్రయోజనకరమైన నైసార్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోనికి ప్రవేశపెట్టిన ఇస్రో బృందానికి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు..అమెరికా అంతరిక్ష సంస్థ ఖినాసాఖితో కలిసి రూ.11,000 కోట్లకు పైగా వ్యయంతో ఖినైసార్ఖి ఉపగ్రహాన్ని నిర్మించి ఇస్రో తమ దేశీయ జిఎస్ఎ ల్వీఎఫ్ 16 రాకెట్ ద్వారా బుధవారంనాడు సూర్య అనువర్తన కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ మరో ముందడుగు వేసిందని మంత్రి తెలిపారు. భూమండలాన్ని నిశితంగా పరిశీలించి పలు మార్పుల్ని ముందుగానే అంచనా వేయడానికి ఖినైసార్ఖి ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

# మంచి చేయాలనుకుంటే నిందలు మోపుతున్నారు

## - నీతి నిజాయితీలకు కట్టుబడి కంపెనీ పెట్టాలని భావించాన

## - క్వార్ట్జ్ బిజినెస్‌ను వదిలేస్తున్నా.. ఎవరైనా ముందుకు వస్తే తప్పకుండా సహకరిస్తా: ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు, జూలై 30, ప్రభాతవార్త-వైద్యం :** క్వార్ట్జ్ ఎక్స్‌పోర్ట్స్ విషయంలో తప్పు డు ప్రచా రాలపై నెల్లూరు పార్లమె ంట్ సభ్యులు వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కొట్టి పడేశారు. తాను కూటమి ప్రభుత్వ అనుమతితో, నిజా యతీకి కట్టుబడి కంపెనీ పెట్టాలని భావిం చానని, కానీ రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తుంటే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు బాధిస్తున్నాయని చెప్పారు. ఇకపై క్వార్ట్జ్ కి తనకు ఎలాంటి సంబంధం లేదని, కంపెనీ పెట్టాలన్న ఆలోచనను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. చట్టబద్ధంగా ఈ ఏడాది కాలంలో నా కంపెనీల ద్వారా 19 వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే తాను కోట్లు కొట్టగొట్టానని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. తన వ్యాపారంలో వస్తున్న టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత అని ప్రశ్నించారు. క్వార్ట్జ్ వ్యవహారంలో తాను కోట్లు కొల్లకొడుతున్నారంటూ చేస్తున్న విమర్శలకు ఆయన కొట్టిపడేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జులై 2024 నుంచి జూన్ 2025 మధ్య 96 కంపెనీల ద్వారా చైనాకు చెన్నై పోర్టు ద్వారా 1,60,604 టన్నులు ఎక్స్‌పోర్ట్ అయితే.. తాను ఏర్పాటు చేసిన కంపెనీలు ఫినీ క్వార్ట్జ్, లక్ష్మీ క్వార్ట్జ్ శాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ద్వారా 19,608 వేల టన్నులు ఎక్స్‌పోర్ట్స్ చేసినట్లు వివరించారు. ఈ 19 వేల టన్నులతో తాను సంపాదించింది ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో జనవరి 2023 నుంచి జూన్ 2024 మధ్య ఇదే పోర్టు ద్వారా ఎక్స్‌పోర్ట్ చేసింది అక్షరాలా 967186 వేల టన్నులని ఆయన వివరించారు. చెత్తా చెదారాన్నంతా ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల చైనా కంపెనీలు మూత పడే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా, అన్ని అనుమతులు తీసుకుని తాను క్వార్ట్జ్ కు సంబంధించి కంపెనీ పెట్టాలని భావించానని, అందుకు అనుగుణంగా 400 కోట్ల వ్యయంతో కంపెనీ ఏర్పాటు చేసేలా చైనాకు ప్రత్యేక బృందాన్ని పంపించామన్నారు. తన కంపెనీల ద్వారా క్వార్ట్జ్‌ను చైనాలో క్రూసిబుల్స్ తయారీలో ఇన్నర్ లేయర్, ఔటర్ లేయర్ కు ఉపయోగకరంగా ఉంటుందా అని టెస్టింగ్ కోసం పంపామన్నారు. అయితే ఈ ఆరోపణలతో ఇక కంపెనీ ఏర్పాటు ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ఇకపై ఈ విషయంలో తనపై ఆరోపణలు చేస్తే వాళ్ల ఖర్మకు వదిలేస్తున్నానన్నారు. తాను నీతి నిజాయతీలకు కట్టుబడి వ్యాపారాలు చేసే వ్యక్తినని, అందుకే ఆరోపణలను సహించలేనన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందు నుంచే జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఇటీవల తన సొంత నిధులు తెచ్చి దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై

# దళిత హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నాం

## :ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్



**విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి:** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఆ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తా మన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతా యుతంగా పనిచేసి బాధలో ఉన్న వాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు.

# రాయలసీమ అభివృద్ధికి బిజెపి కృషి చేస్తోంది

## :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



పార్టీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**అనంతపురం, జులై 30 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ సమస్యలపై 2007లో చేసిన తీర్మాణాన్ని అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లాలో హార్టికల్చర్ హబ్‌తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా బిజెపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కిసాన్ రైలును అనంతపురం నుంచి ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం శుభ పరిణామం అని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమతోపాటు టమోటా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా త్వరలో రాయలసీమకు రాబోతోందని ఆయన పేర్కొన్నారు. పాడి పరిశ్రమలు కొంత మంది శాసిస్తుండటం వల్లే పాడి రైతులకు మంచి రేటు రావడం లేదని ఆయన అభిప్రాయ పడ్డారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకై రుణాలను అందించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

జిల్లాలో పెనుకొండ, కళ్యాణదుర్గంతోపాటు అనేక చారిత్రాత్మక కోటలు, దేవాలయాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి జిల్లా సాంస్కృతిక వైభవాన్నిప్రపంచానికి చాటి చెప్పే దిశగా కేంద్రంతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆలోచన విధానాలను తెలుసుకుంటున్నామని వారి ఆలోచన విధానాలకు అనుగుణంగా పథకాలను తీసుకురానున్నామన్నారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలో వచ్చిన తర్వాత అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, ప్రతి ఇంటి తలుపు తట్టి కేంద్రం అందించిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు.

# సింగపూర్ లో కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

## - రేపు సింగపూర్ నుంచి మలేషియాకు మంత్రి - ఆగస్ట్ 1,2 తేదీల్లో పుత్రజయ,కౌలాలంపూర్

విజయవాడ, జూలై30, ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలను సింగపూర్ పర్యటనలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ. అధ్యయనం చేస్తున్నారు. రాజధానిలో మౌళికవసతుల నిర్మాణం, భవనాలు, భారీ కన్వెన్షన్ సెంటర్ల కు సంబంధించి పలు అంశాలపై సవివరంగా మంత్రి నారాయణ తెలుసుకుంటున్నార ఈ క్రమంలో సింగపూర్ లో మంత్రి పొంగూరు నారాయణ పర్యటన కొనసాగుతుంది...ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ...అయితే సీఎం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని తిరిగి ఏపీకి బయలుదేరగా...మంత్రి నారాయణ మాత్రం అమరావతి నిర్మాణానికి సంబంధించిన మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసేందుకు సింగపూర్ లోనే ఉన్నారు...బుధవారం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి మంత్రి నారాయణ పలు అంశాలను అధ్యయనం చేసారు..సింగపూర్ లో ఉన్న ఎస్ జె సంస్థ(సుర్బానా జురాంగ్)కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు. పట్టణ మౌలిక వసతుల కల్పనకు సంబంధించి డిజైన్ల రూపకల్పనలో శీరి సంస్థ కు దశాబ్దాల అనుభవం ఉంది...అమరావతిలో సూక్ష్మ స్థాయిలో పచ్చదనం అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యలపై శీరి సంస్థ ప్రతినిధులతో చర్చించారు మంత్రి. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం పచ్చదనం పెంపునకు సంబంధించి గతంలో సింగపూర్ స్థూల ప్రణాళిక ఇచ్చింది..అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తూ బ్లూ గ్రీన్ సిటీగా నిర్మిస్తుంది ప్రభుత్వం..... అమరావతిలో పెద్ద ఎత్తున నిర్మిస్తున్న రోడ్లు, భవనాలు, ఎల్పీఎస్ లే అవుట్ లు, పార్కుల్లో గ్రీనరీ ఏ విధంగా ఉండాలనేదానిపై ఎస్ జె సంస్థ ప్రతినిధులు పలు ప్రణాళికలను మంత్రి ముందుంచారు... ఇక బుధవారం మధ్యాహ్నం సింగపూర్ లోని మెరీనా శాండ్స్ బే వద్ద ఉన్న శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు పరిశీలించారు. ఈ కన్వెన్షన్ సెంటర్ సింగపూర్ లోనే అతిపెద్దది...సుమారు 45 వేల సీటింగ్ తో పలు మీటింగ్ హాల్స్ ఈ కన్వెన్షన్ సెంటర్ లో ఉన్నాయి. ఇదే కన్వెన్షన్ సెంటర్ లో 11 వేల సీటింగ్ ఉన్న బాల్ రూం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దతి...కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం, ఉపయోగించిన సాంకేతికత గురించి మంత్రి నారాయణకు సింగపూర్ ప్రతినిధులు వివరించారు...ఇప్పటికే అమరావతిలో నాలుగు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సింగపూర్ శాండ్స్ ఎక్స్ పో అండ్ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంలో ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీని అమరావతిలో పలు నిర్మాణాల్లో ఉపయపడు తుందని మంత్రి నారాయణ భావిస్తున్నారు... గురు, శుక్రవారం కూడా సింగపూర్ లో పలు ప్రాంతాలను సందర్శించనున్నారు మంత్రి నారాయణ.. .ఎల్లుండి సింగపూర్ నుంచి బయలుదేరి మలేషియా కు వెళ్లనున్నారు.. మలేషియా ఆర్థిక రాజధాని పుత్రజయతో పాటు కౌలాలంపూర్ లో పలు ప్రాంతాల్లో అధ్యయనం తర్వాత ఈనెల రెండో తేదీ రాత్రికి ఏపీకి రానున్నారు.

# లిక్కర్ కేసులో ప్రభుత్వం, పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారు : పేర్నినాని

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ కేసులో ప్రభుత్వం, పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లిక్కర్ కేసులో జగన్‌పై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో రూ.11 కోట్లు లిక్కర్ కేసుకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి మాస్టర్ మైండ్ అని చెబుతూనే అట్టపెట్టెల్లో రూ.11 కోట్లు దాచాడని చెబుతున్నారని, మాస్టర్ మైండ్ అలా చేస్తారా అని అన్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో నెల్లూరులో వైసిపి కార్యకర్తలందరికీ నోటీసులు ఇస్తున్నారని వివరించారు.

# తిరుమల సమాచారం

# రికార్డుస్థాయిలో పెరిగిన భక్తులు

## - 29రోజులకు హుండీ కానుకల ఆదాయం రూ.120.83కోట్లు

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి జూలైనెలలో అనూహ్యంగా రికార్డుస్థాయిలో భక్తుల సంఖ్య పెరిగింది. పెరిగిన భక్తులకు అనుగుణంగా మొక్కుబడులుగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం కూడా అదేస్థాయిలో రెట్టింపయింది. గత 29రోజులకు గాను 120.83కోట్లు రూపాయలు ఆదాయం రావడం ప్రత్యేకత. సాధారణంగా మే,జూన్, సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో హుండీ ఆదాయం గణనీయంగా నమోదవుతుంది. అలాంటిది ఈ ఏడాది జూలైనెలలో 29రోజులకు 120.83కోట్లు రూపాయలు ఆదాయం లభించడం ప్రత్యేకతే. సహజంగా ప్రతినెలా 110నుండి 120కోట్ల రూపాయల మధ్యనే హుండీ ఆదాయం నమోదైంది. ఈ ఏడాది వరుసగా జనవరిలో 106కోట్లు రూపాయలు,ఫిబ్రవరిలో 100కోట్లు ,మేనెలలో 106.20కోట్లు, జూన్‌లో 119.86కోట్లు రూపాయలు ఆదాయం రాగా జూలైలో ఇప్పటికే 120.83కోట్లు రూపాయలు ఆదాయం రావడం టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే 22,21లక్షలమంది భక్తులుపైగా దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు కానుకల రూపంలో హుండీకి ఆదాయం లభించింది. జూలై నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 28న 5.44కోట్లు రూపాయలు, 14న 4.72కోట్లు,10, 4.54కోట్లు, 8న 4.33కోట్లు, 7న 4.43కోట్లు, 6న 4.39కోట్లు, 29న 4.89కోట్లు రూపాయలు, 23న 4.55కోట్లు, 22వతేదీ 4.42కోట్ల రూపాయలు ఇలా వరుసగా సరాసరి రోజుకు 4కోట్లరూపాయలు దాటిన రోజులే ఎక్కువ. ఈనెలలో వరుసగా సరాసరి 3.40కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరడంతో 29రోజులకు సంబంధించి 120.83కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం.

# త్వరలో ప్రీపెయిడ్ టాక్సీ సదుపాయం

## - పాతవాహనాల పర్యావరణ కాలుష్యం నియంత్రించాలి

## - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు సులభంగా రవాణాసౌకర్యం కల్పించేందుకు ప్రీపెయిడ్ టాక్సీ విధానం అమలుచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఇందుకు ప్రత్యేక పార్కింగ్ స్థలం గుర్తించి, భక్తుల సౌలభ్యంకోసం కనిష్ట,గరిష్ట రవాణా ఛార్జీలను నిర్ణయించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. పాతవాహనాల వల్ల ఘాట్‌రోడ్లపై, తిరుమలలో ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ,ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలుచేయడం వంటి అంశాలు చేర్చాలని తెలిపారు. బుధవారం గోకులం విశ్రాంతిమందిరంలో ఘాట్‌రోడ్లలో వాహనాలు,తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ పై పాలసీ డాక్యుమెంట్ తయారుచేయాలని సంబంధిత జిల్లా రవాణ శాఖ,టిటిడి అటవీ,విజిలెన్స్,టిటిడి రవాణా విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. తిరుమలలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుపతి జిల్లా రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్,,టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ సిఎఫ్ ఫణికుమార్‌నాయుడు, విఎస్‌ఒలు ఎస్టీవిరామ్ కుమార్, సురేంద్ర, ఎంవిఐలతో సమీక్షించారు. తిరుమలకు వస్తున్న భక్తులతోబాటు వాహనాలు పెరుగుతున్నాయని, తద్వారా ఏర్పడుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఘాట్‌రోడ్లలో వాహనాలు, తిరుమలో ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు.

# తిరుమలలో హోటళ్ల కోసం పోటీ

## - 5 జనతా క్యాంటీన్‌లకు 304 దరఖాస్తులు

**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో జనతా క్యాంటీన్ను నడిపేందుకు భారీగా హోటల్ వ్యాపారులు ముందుకు వచ్చారు. వివిధ చోట్ల ఐదు జనతాహోటళ్ళ నిర్వహణకు సంబంధించి టిటిడి అధికారులు ఇచ్చిన టెండర్ల మేరకు 304మంది వ్యాపారులు టెండర్ దరఖాస్తులను సమర్పించారు. ఈ దరఖాస్తులను బుధవారం టిటిడి ఎస్టేట్, రెవెన్యూ,పంచాయతి అధికారులు, విజిలెన్స్ పరిశీలించింది. సహజంగా తిరుమలలో హోటళ్ళ వ్యాపారం పూర్తిగా భక్తుల రద్దీపైనే ఆధారపడుతుంది. అలాంటిది ప్రస్తుతం సాంప్రదాయ ఆహారపదార్థాలను తయారుచేసి వడ్డించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాలు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఐదు జనతా క్యాంటీన్లకు భారీగా వ్యాపారులు పోటీపడటంతో ఏ మేరకు టెండర్లు దక్కించుకుంటారనేది చూడాలి. ఒక్కో అప్లికేషన్‌కు పదుల సంఖ్యలో పత్రాలను, అనుభవాలను దాఖలు చేశారు. అయితే భక్తులను ధరలతో దోపిడీచేయడకుండా సరసమైన ధరలకు అల్పాహారం, సాంప్రదాయ భోజనం అందించాలని టిటిడి నిబంధనలు. భక్తులకు నాణ్యమైనరుచికరమైన సరసమైన ధరలకు ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యం టిటి డిది. ముందుగానే అద్దెలు కూడా నిర్ణయించారు. ప్రత్యేక నిబంధనలతో జనతాక్యాంటీన్లను నిర్వహించేందుకు వ్యాపారులకు కట్టబెట్టనుంది.

# 'జూనియర్' చిత్రం అద్భుత విజయంతో మొక్కులు తీర్చుకున్నా

## - రెండు వారాల్లో రెండవ చిత్రం వెల్లడిస్తా :సినీనటుడు గాలికిరీటి



**తిరుమల,జూలై 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో తన దైవం, నటుడు పునీత్‌రాజ్ కుమార్, తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ స్ఫూర్తితో తాను చిత్రసీమకు వచ్చినట్లు సినీ నటుడు గాలి కిరీటి తెలిపారు. వారిచ్చిన స్ఫూర్తితోనే నటుడు అయ్యానని స్పష్టం చేశారు. తాను నటించిన తొలిచిత్రం "జూనియర్"అద్భుత విజయం సాధిస్తే మొక్కులు చెల్లించుకుంటానని తాను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, అది నెరవేరడంతో స్వామివారిని దర్శించుకున్నానన్నారు. బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే తన రెండవ ప్రాజెక్టు గురించి వెల్లడిస్తానని కిరీటి తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి కిరీటి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. తన కుమారుడు కిరీటి నటుడుగా నటించాలన్న కోరిక నెరవేరిందని గాలి జనార్దన్‌రెడ్డి తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించడంతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. తాను శ్రీకాళహస్తి వంటి ఆయాలకు రోజూ వచ్చి పూజలు చేస్తుంటామని చెప్పారు.

# పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటి : హైకోర్టు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని సూచించింది. విశాఖలో టీసీఎస్ (గిదిలీ) కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉందని టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరతో ప్రభుత్వం భూమిని కేటాయించి ఉండొచ్చని అభిప్రాయాన్ని తెలిపింది. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు, ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని తెలిపారు. టీసీఎస్ రూ. 1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోందని గుర్తు చేసింది. ఐటీ వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టాటా కన్సల్టెన్సీ సంస్థకు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నా మన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలన్నారు.

11page gnt.qxd:31-7P□g7exHMNWJQE.qxd 01/01/01 10:11 AM Page 1



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 3 మురికివాడల వాసుల అంగీకారం

## జి3, జి+5గా ఇళ్ల నిర్మాణం

## నగర శివార్లలో స్థలాల గుర్తింపునకు సర్వే

**హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం హైదరాబాద్‌లోనూ అమలు కానుంది. నగరంలో గుడిసెలు, తాత్కాలిక నివాసాలు ఉన్న ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే యాకూత్‌పురా, మలక్‌పేట, కంటోన్మెంట్ ప్రాంతాల ప్రజలు స్థలాలు ఇచ్చేందుకు అంగీకరించారు. జీ+3 లేదా జీ+5 విధానంలో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లను నిర్మించనున్నారు. ఈ పథకం కోసం జీహెచ్‌ఎంసీకి 10 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. అవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియ ఓ కొలిక్కి రావడంతో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇందుకోసం రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ విభాగాలు క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తున్నాయి. నగరంలో గుడిసెలు, తాత్కాలిక నివాసాలు ఉన్న ప్రాంతాల్లో స్థలాలను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చేందుకు అంగీకరించేలా స్థానికులతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. అంగీకరించని వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు యాకూత్‌పురాలోని సరళాదేవి నగర్, మలక్‌పేటలోని పిల్లి గుడిసెలు, కంటోన్మెంట్‌లోని అంబేద్కర్ నగర్ వాసులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఈ మూడు ప్రాంతాల్లో 222 ఇళ్లు నిర్మించే అవకాశ ముందని ఇందిరమ్మ ఇళ్ల రాకతో ఈ మురికి వాడలు కనుమరుగవుతాయని అంటున్నారు. ముందుగా ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తింపు పొందిన మురికివాడలు 1486 ఉన్నాయి. వీటిలో దాదాపు సగానికి పైగా ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. అయితే పలు చోట్ల కొత్త మురికివాడలు వెలుస్తున్నాయి. ఈక్రమంలో అధికారులు ఆయా ప్రాంతాల్లో ఉంటున్న స్థానికులను ఇందిరమ్మ ఇళ్లకు స్థలం ఇచ్చేలా ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# ప్రజాపాలనలో సంతోషంగా ప్రజలు:ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

## గాంధీభవన్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

**హైదరాబాద్, జూలై 30 ప్రభాతవార్త:** గాంధీ భవన్‌లో ప్రారంభమైన అందుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బుధవారం గాంధీభవన్‌కు వచ్చిన ప్రజలు, స్థానికుల నుంచి వినతులు స్వీకరించి, పలు సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతిరోజూ అందుబాటులో ప్రజా ప్రతినిధులు కార్యక్రమం కొనసాగుతుంది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించి పరిష్కారా నికి సంబంధిత అధికారులకు చేరవేస్తూ పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ప్రధా నంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు పలు వినతుల రూపంలో రావడం జరిగిందని తెలిపారు.

సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బం దులు పడ్డారని మండిపడ్డారు. మొదటివిడతలో రానీ వారికి రెండో విడతలో కచ్చితంగా ఇంది రమ్మ ఇండ్లను మం జూరు చేస్తామని తెలిపారు.



# వ్యవసాయ వర్సిటీలో బిసి సెల్ ఏర్పాటు

## వి.సి పొఫెసర్ అల్దాస్ జానయ్య

**అత్తాపూర్ జూలై30,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయవలసిందిగా పిజెటీఏయూ ఉద్యోగులు, విద్యార్థుల ప్రతినిధులు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు కొన్ని రోజుల క్రితం వినతి పత్రం ఇచ్చారు.బుధవారం సమావేశమైన పిజెటీఏయూ పాలకమండలి ఈ అంశాన్ని అన్ని కోణాల నుంచి చర్చించింది. విశ్వవిద్యాలయాల్లో బీసీ సెల్ ఏర్పాటు గురించి 2018లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇచ్చిన మార్గదర్శకాల గురించి అలాగే 2008లో అశోక్ కుమార్ ఠాకూర్, యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్ని పాలక మండలి చర్చించింది. అదేవిధంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే గత కొన్ని ఏళ్ళ క్రితం బీసీ సెల్‌లను ఏర్పాటుచేసిన విషయాన్ని బీసీ ఉద్యోగులు, విద్యార్థులు విశ్వవిద్యాలయ దృష్టికి తీసుకొచ్చిన అంశాన్ని పాలకమండలి విపులంగా పరిశీలించింది. వాటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట పిజెటీఏయూలో బీసీ సెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. బీసీ సమాజానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలు తీసుకొని పరిష్కరించే వర్గల గురించి ఈ సెల్ సూచిస్తుందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.

# విలీన గ్రామాలకు స్థానిక ఎన్నికలు లేనట్టే

**హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:**తెలంగాణలో స్థానిక ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాల ప్రజలకు ఎన్నికలు లేనట్టే. ఈ గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ గ్రామాల ఓటరు ఇకపై మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. అయితే, ఈ విలీనం కారణంగా ఉపాధి హామీ పథకానికి వీరు దూరం కానుండటంతో ప్రభుత్వం తమకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.. నోటిఫికేషన్ విడుదల చేయడమే మిగిలింది. తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని ఓ మండలంలో ఉన్న 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు, జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలను మున్సిపాలిటీలో విలీనంచేస్తూ గెజిట్ విడుదల చేసింది. ఇందుకు 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవవర్మ ఆమోదం తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఆ 18 గ్రామ పంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించనున్నారు. అలాగే ఈ గ్రామాల ఓటర్లను మున్సిపాలిటీలో కలపనున్నారు. దీంతో ఈ 18 గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు.తెలంగాణ కేబినెట్ రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసింది. జిన్నారం, ఇంద్రేశంలను మున్సిపాలిటీలుగా ప్రకటించింది.

ఈక్రమంలో వీటి పరిధిలోని అనగా పటాన్ చెరువులో 8,జిన్నారంలో 10 గ్రామాలను కొత్త మున్సిపాలిటీలో విలీనం చేసింది ప్రభుత్వం. ఈ నిర్ణయం వల్ల ఎంపీటీసీ స్థానాలతో పాటుగా ఒక ఎంపీపీ స్థానం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు.కాగా, ఇన్నాళ్లు ఈ 18 గ్రామాల ఓటర్లు స్థానిక సంస్థల ఎలక్షన్‌లో పాల్గొని ఓట్లు వేశారు. తాజా నిర్ణయంతో వీరంతా ఇక నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. త్వరలోనే పంచాయతీరాజ్ శాఖ ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్‌కు ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు తెలిసింది. దీనిపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం తర్వాత అధికారులు తుది జాబితాను ప్రకటించనున్నారు. ఉపాధి హామీ పథకానికి దూరం ఈ 18గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఆ గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరం కానున్నారు. ఈ గ్రామాలు మున్సిపాలిటీల్లో కలవడం వల్ల ఇక నుంచి ఈ గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తించదు. గ్రామస్తులు ఈ అంశంపై స్పందిస్తూ ప్రభుత్వమే తమకు ఏదో ఒక ఉపాధి కల్పించేలా చూడాలని వేడుకుంటున్నారు.

## హక్కుల కార్యకర్త డా.శ్రీనివాస్ కావేటికి

# మూడు అంతర్జాతీయ పురస్కారాలు



**హైదరాబాద్,జూలై30, ప్రభాతవార్త:** ప్రముఖ న్యాయ నిపుణులు, మానవ హక్కుల కార్యకర్త డాక్టర్ శ్రీనివాస్ కావేటికి ఈ యేడాది మూడు ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ పురస్కారాలు వరించాయి. అంతర్జాతీయ మానవ హక్కులు, న్యాయ సంస్కరణలు, ప్రపంచ న్యాయ వాదంపై అందించిన సేవలకు గుర్తింపు లభించిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ లార్డ్ మేయర్, కౌన్సిలర్ లుబ్నా అర్షద్ 'నెల్సన్ మండేలా అవార్డు'ను అందజేశారు. అదేవిధంగా వాషింగ్టన్‌లో లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ ఇండియా 'ఇండియన్ ఓవర్సీస్ అవార్డు'ను ప్రదానం చేసింది. ఇక గ్లోబల్ కాన్ఫెడరేషన్ ఫర్ ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్ మరో పురస్కారాన్ని ఇచ్చింది. మూడు అవార్డులో ఆయన చేసిన సేవలు కదిలించుతుంటాయి. ముఖ్యంగా రాజ్యాంగ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడంలో ఆయన నాయకత్వం ఆయనను ఆకర్షించేలా చేసింది. సమానత్వం, మానవ హక్కుల విలువల పట్ల నా నిబద్ధతను పురస్కారాలు ధ్రువీకరిస్తున్నది తెలిపారు. చట్టం, దౌత్యం, అభివృద్ధి, మానవ సంక్షేమ రంగాలలో భారత ప్రవాసుల ప్రభావితం చేసేలా సేవలు గుర్తింపు తెచ్చాయన్నారు.

# సామాజిక సేవ అంటే ఆర్థిక సాయమే కాదు

## సరైన మార్గదర్శనం ద్వారా సైతం మార్పు తేవొచ్చు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూలై 30 ప్రభాతవార్త:** సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిసాయం చేయడమే కాదు, మన చుట్టూ ఉండే వారి అవసరాలను అర్థం చేసుకోవడం, వారికి మద్దతు ఇవ్వడం, సరైన మార్గదర్శనం చేయడం ద్వారా వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మానవ జీవితంలో సమాజమే కీలకమని, ఒంటరిగా కాకుండా సామూహికంగానే అభివృద్ధి చెందగలమన్నారు. బుధవారం గౌలిదొడ్డిలోని బ్రాహ్మణ సదనంలో సెంటర్ ఫర్ బ్రాహ్మిణ్ ఎక్స్‌లెన్స్ (సిబిఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజానికి మనం ఎంత ఇస్తే, అది అంతకు రెట్టింపు తిరిగి ఇస్తుంది. అది ధనం రూపంలో కాకపోయినా, ఆత్మ సంతృప్తి రూపంలో, ఆశీర్వాదాల రూపంలో తిరిగి వస్తుందన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం నాకు ఎల్లప్పుడూ సంతృప్తినిచ్చే అంశం అని చెప్పారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో కొందరూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ సంస్థ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.25 కోట్లు కేటాయించాం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇస్తాం.

సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. విద్యా, ఉపాధి రంగంలో బ్రాహ్మణ యువతను అత్యున్నత స్థాయికి చేరేలా మార్గ నిర్దేశం చేస్తున్న సిబిఈ సేవలు స్ఫూర్తిదాయకం. సిబిఈ ద్వారా సివిల్స్ కోసం సిద్ధమవుతున్న అయిదు మంది అభ్యర్థుల బాధ్యతను స్వీకరిం చేందుకు ముందుకొచ్చిన ప్రణీత్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత నరేందర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరికొం దరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వాణీ దేవి, పురాణం సతీష్ కుమార్, వాలంటే టెక్నాలజీస్ సిఈవో, కో ఫౌండర్ విజయ్ ఒద్దిరాజు, ఓబుల్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎస్ రావు, వేణుగోపాల చారి, ఎల్‌వి సుబ్రహ్మణ్యం, ఐవైఆర్ కృష్ణారావు, జ్వాలా నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి : కేసన శంకరరావు

మంగళగిరి జూలై 30, ప్రభాతవార్త : ఆగస్టు 7,గోవాలో జరుగు"ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ మహాసభ"ను జయప్రదం చేయాల్సిందిగా,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో "హలో బీసీచలో గోవా"అంటూ," బీసీ జెండా పట్టు...




గోవా బాట పట్టు..." నినాదంతో ఓబిసి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ, పలువురు బీసీ నాయకులతో కలిసి, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించడానికి, బీసీల డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడానికి, గోవాలోని డాక్టర్ శ్యాం ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో పెద్ద ఎత్తున జాతీయ ఓబిసి మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహాసభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో సహా పలువురు కేంద్ర మంత్రులువివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులుఅఖిలపక్ష పార్టీల అధ్యక్షులు పలువురు జాతీయస్థాయి నేతలు హాజరవుతున్నారన్నారు. ఇంకా వారు జాతీయస్థాయిలో జరుగు కులగణనపై వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలని, జనగణనలో సమగ్ర కులగణన చట్టబద్ధతకై పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చర్చించాలన్నారు. రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు పెంచుకునే అధికారం రాష్ట్రాలకు కల్పించాలన్నారు. ఆ మేరకు పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ 9 లో పొందుపరచి, రాజ్యాంగ రక్షణను కల్పించాలన్నారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, సబ్ ప్లాన్ రూపొందించి ఆ మేరకు బడ్జెట్లో కేటాయింపులు జరపాలన్నారు. ఓబీసీ సమాజ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గోవా మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని శంకరరావు పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, తదితర బీసీ నాయకులు పాల్గొని ఓ బి సి 10 వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

# గ్యాస్‌గోదాంను తరలించాలి

## టిజిహెచ్‌ఆర్‌సి ఆదేశం

**హైదరాబాద్,జూలై30, ప్రభాతవార్త:** భద్రాచలంలోని ప్రభుత్వ పాఠశాల, నివాస ప్రాంతానికి అత్యంత సమీపంలో ఉన్న గ్యాస్ గోదాంను తక్షణమే తరలింపు చర్యలు చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పటేల్‌కు బుధవారం తెలంగాణ మానవహక్కుల కమిషన్ (టిజిహెచ్‌ఆర్‌సి) ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు చదువుకునే వద్ద, రద్దీగా ఉండే జనవాసాల చోట ప్రమాదకరమైన గ్యాస్‌గోదాంతో ఏమైన చిన్నపాటి ముప్పువాటిల్లిన ఘోరం జరిగే అవకాశం ఉంటుందని మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు అందడంతో సమగ్రంగా దర్యాప్తు చేసి చర్యలు చేపట్టింది. విద్యాసంస్థలు, నివాస ప్రాంతాల మధ్య ఇటువంటి ప్రమాదకర గోదాంల నిర్వహణపై ప్రజల జీవించే హక్కును ఉల్లంఘించడమేనని కమిషన్ పేర్కొంది. ఇలాంటి ప్రాంతాల్లో ప్రమాదకర పదార్థాల నిల్వ ప్రజల ప్రాణభద్రతకు ముప్పుగా నిలుస్తుందని స్పష్టం చేసింది. రెండు నెలల లోపు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.

# ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికి ఒకే వేతనం ఇవ్వండి

## అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూలై 30,ప్రభాతవార్త:** ఫీల్డ్ అసిటెంట్ల మధ్య వ్యత్యాసం లేకుండా, అందరికి ఒకే జీతం ఇవ్వాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫీల్డ్‌అసిటెంట్లకు గ్రూప్ ఇన్స్యూరెన్స్, హెల్త్ ఇనూరెన్స్ కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. సర్క్యులర్ 4779రద్దు చేయడమే కాకుండా గతంలో తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి తీసుకునేలా సాధ్య సాధ్యాలను పరిశీలించాలన్నారు.జీతాల పెంపు, ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయిస్‌గా పరిగణించాలి వంటి అంశాలపై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్లు బదిలీల అనుమతి శాఖ పరిధిలోని అన్ని అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం పట్ల పీల్డ్ అసిస్టెంట్లు మంత్రి సీతక్కను సన్మానించి మంత్రి చొరతోనే 10 సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్య పరిష్కారమైందన్నారు.

# రామయ్య భూముల వివాద పాపం కాంగ్రెస్‌దే

## రామాయణ సర్క్యూట్‌లో భద్రాచలం పెట్టేందుకు కృషి చేస్తా: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు



బుధవారంమీడియాతో రామచంద్రరావు

**భద్రాచలం, ప్రభాతవార్త:** రామయ్య భూముల వివాద పాపం కాంగ్రెస్‌దేనని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బుధవారం అధ్యక్షుడి హోదాలో మొదటి సారి భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న రామచంద్రరావుకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం పాత్రికేయులతో రామ చంద్రరావు మాట్లాడుతూ నాడు రాష్ట్ర విభజనలో ఏ మాత్రం అవగాహన లేకుండా భద్రాద్రి రామయ్యను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం భద్రాచలాన్ని వదిలేసి మిగతా భాగమంతా ఆంధ్రాలో కలిపారని, ఆ సమయంలో టీఆర్ఎస్ పార్టీ కూడా నూతన రాష్ట్రం ఆవిర్భవిస్తుందన్న ఆలోచనతో ఈ అంశాన్ని పసిగట్టలేకపోయారని, దీంతో రాముడు తెలంగాణలో, భూములు ఆంధ్రలో ఉండాల్సిన దుస్థితి వచ్చిందని, ఈ క్రమంలో భూములు ఆక్రమణలకు గురి అవ్వడం, ఆపడానికి వెళ్ళి దేవస్థాన అధికారులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వానికి నివేదించానని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సాంస్కృతిక శాఖ మంత్రిగా భద్రాచలం అభివృద్ధికి రూ.98కోట్లు మంజూరు చేశారని, అందులో రూ.48కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. భద్రాచలం ఆలయాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రామాయణ సర్క్యూట్‌లో భద్రాచలంకు కూడా స్థానం కల్పించేందుకు నా వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీ సీతారాంనాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మరావు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, సతీష్, ముత్యాల శ్రీనివాస్, ఆవుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ వర్క్‌షాప్

**రొంపిచర్ల, జూలై 30 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వన్యప్రాణుల సంరక్షణపై వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. అటవీశాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొని వివిధ అంశాలను తెలియజేశారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే పాల్గొని వన్య ప్రాణులకు సంబంధించిన రక్షణపై మాట్లాడారు. ప్రత్యేక ఆకర్షణగా స్టేజీ పై జంతువుల ప్రదర్శన చేశారు. వన్య ప్రాణుల జాతుల గురించి వివరించారు. వాటి సంరక్షణకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. అదే విధంగా వన్య ప్రాణుల జాతుల గురించి, వాటి జీవన విధానం గురించి తెలియజేశారు. వాటి ఆవాసాలు ఎక్కడ ఉంటాయో వివరించారు. మానవుల చర్యలతో వన్యప్రాణులకు కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. జిల్లాలో సమగ్రమైన అటవీ సంపద, వన్యప్రాణులకు అవసరమైన నివాసాలు, నాగార్జున సాగర్, అడవులు, కొండ ప్రాంతాలు ఎన్నో ఉన్నట్లు తెలియజేశారు. వన్య ప్రాణాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అధికారులతో పాటు ప్రజల సహకారం కీలకమని తెలిపారు. ప్రతి పౌరుడు మన సాంస్కృతిక పర్యావరణ వారసత్వాన్ని కాపాడుకోవడంలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## రైతు సంఘం డిమాండ్

**పెదనందిపాడు 30 (ప్రభాతవార్త)** పొగాకు కొనుగోలు వేగవంతం చేయాలని, స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు డిమాండ్ చేశారు. బుధవారం పెదనందిపాడు, కాకుమాను మండలాల్లోని పొగాకు రైతులతో వారు మాట్లాడారు. కాకుమాను లో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రం గోదాము నిండిపోవడంతో, గత రెండు రోజుల నుంచి కొనుగోలు ఆపడం జరిగిందని సిబ్బంది తెలియజేశారని పేర్కొన్నారు. పక్కన ఉన్న గోదాములో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు తొలగించి, ఆగస్టు 4 వ తారీఖు సోమవారం నుంచి కొనుగోలు తిరిగి ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు కాకుమాను కొనుగోలు కేంద్రంలో 172 మంది రైతుల వద్ద నుండి 3,582 పొగాకు బేళ్లు కొనుగోలు చేయడం జరిగిందని అధికారులు తెలిపారని రామారావు పేర్కొన్నారు. అందులో 328 బేళ్ళు 12, వేలు రూపాయల ధర, 1,888 బేళ్ళు 9,000, 1366 బేళ్లు 6, వేల రూపాయలు ధర వేసినట్లు తెలిపారు. 11 శాతం పొగాకు కు మాత్రమే 12 వేల ధర వచ్చిందని తెలిపారు. 89 శాతం పంట 9,000, 6,000 రూపాయలు మాత్రమే ధర వేశారని తెలిపారు. పెదనందిపాడు లో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బి రామాంజనేయులు, మార్కెట్ అధికారులు వివిధ సందర్భాల్లో చెప్పిన ఇంతవరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎకరాకు లక్ష ఇరవై వేలు రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు పొగాకు అమ్ముడు పోక, ఖరీఫ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తిరిగి పంటలకు పెట్టుబడులు పెట్టుకోలేక సతమతమవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండలాలలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. రైతుల వద్ద ఉన్న పొగాకు చివరి కేజీ మిగలకుండా మొత్తం సరుకు కొనాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పెద్ద మొత్తంలో పొగాకు నిల్వ ఉండడంతో పేద, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బ్రతుకు భారంగా మారిందని తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, నల్లమోతు రాజేంద్ర, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు ఐదు నామినేషన్లు

**గుంటూరు తూర్పు, జులై 30 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు నేడు ఐదు నామినేషన్లు వచ్చాయని నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసంర బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మరియు ఎన్నికల అధికారి మాట్లాడుతూ మంగళవారం విడుదల చేసిన ఎన్నికల షెడ్యులు ప్రకారం బుధవారం నుండి ఆగస్టు 1వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఐదు నామినేషన్లు వచ్చాయని, వాటిలో వైస్ ప్రెసిడెంట్‌కి 1 నామినేషన్, జాయింట్ సెక్రటరీ 2 నామినేషన్లు, ఎగ్జిక్యూటివ్ బాడిమెంబర్స్‌కు 2నామినేషన్లు వచ్చాయని తెలియజేశారు. ఎన్నికలలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన సభ్యులు నామినేషన్లు వేయవచ్చునని తెలియజేశారు.

# మరో రూ.3,500 కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, జూలై 30, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కార్ మరో రూ.3,500 కోట్ల రుణం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బహిరంగ మార్కెట్‌లో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను ఈవేలం వేయడం ద్వారా ఈ అప్పును సేకరించింది. 2053లో అసలు సొమ్మును చెల్లించే గడువుతో 7.16 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు, 2056లో అసలును చెల్లించేలా 7.16 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000కోట్లు, 2057లో అసలును చెల్లించేలా 7.16శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు, 2063లో అసలును చెల్లించేలా 7.13 శాతం వార్షిక వడ్డీతో మరో రూ.500 కోట్ల రుణాన్ని తీసుకుంది. కాగా ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.17,400 కోట్ల రుణ సమీకరణ చేసింది. రెండో త్రైమాసికం జూలై నుండి సెప్టెంబరు వరకూ రూ.12,000 కోట్లు రుణం తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపించింది. అయితే, ఒక్క జూలైలోనే రూ.8.500 కోట్లు సేకరించింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలు కూడా గడవకముందే ఆర్బీఐ నుంచి ఇప్పటి వరకూ రూ.25,900 కోట్లు రుణాన్ని సేకరించింది.

# మైనార్టీ కమిటీ ఛైర్మన్‌గా ఎంపిక కావడం గర్వకారణం

## ఎమ్మెల్యే నసీర్‌ను సన్మానించిన మైనార్టీ గోల్డ్ వర్కర్స్, మాయాబజార్ అసోసియేషన్ల నాయకులు

**గుంటూరు తూర్పు, జులై 30 (ప్రభాతవార్త) :** ప్రజల కోసం నిత్యం కష్టపడే నాయకులకి పదవులు వెతుక్కుంటూ వస్తాయని వివిధ అసోసియేషన్ నాయకులు అన్నారు. అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఎన్నికైన సందర్భంగా బుధవారం స్థానిక అంజుమన్ షాదీఖానాలో మాయా బజార్ వర్కర్స్ అసోసియేషన్, మైనార్టీ కమ్యూనిటీ నాయకులు, చౌత్రా సెంటర్లో గోల్డ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్‌కు ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ మైనార్టీ కమిటీ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే నసీర్ నియమితులవ్వడం గర్వకారణం అని చెప్పారు. మొదటి నుంచి ప్రజల కోస నిత్యం కష్టపడే నాయకులకు పదవులు వాటి అంతట అవే వస్తాయని చెప్పడానికి ఎమ్మెల్యే నసీర్ నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులకు మరిన్ని పదవులు రావాలని ఈ సందర్భంగా ఆదేశిం చారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారికి తాము వెన్నంటే నిలుస్తామని పేర్కొన్నారు.



# అత్యవసర విభాగంలోని పేషెంట్లకు మెరుగైన వైద్యం

**గుంటూరు తూర్పు, జులై 30 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు అత్యవసర విభాగంలో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో పేషెంట్లు ఎక్కువగా రావడం అనేది పరిపాటిగా జరుగుతుంది. దీనికి సరిపడా రిసాసిడేషన్ స్ట్రక్చర్లు మరియు మ్యాట్రెస్లు పేషెంట్లకు అందుబాటులో తేవడం జరిగింది. వీటి ద్వారా అత్యవసరంగా వచ్చే పేషెంట్లకు ఇంటిబేషన్, కార్డియాక్ మసాజ్, సిపిఆర్ మొదలకు వైద్య సదుపాయాలు పేషన్ని షిఫ్ట్ చేయకుండా ఇదే స్ట్రక్చర్‌పైన చికిత్స చేసే వెసులుబాటు కల్పించడం అయింది. తద్వారా అత్యవసర విభాగంలోని పేషెంట్లకు మెరుగైన వైద్యాన్ని అందించే



వెసులుబాటును కలిగించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్ వై.రమణ మాట్లాడుతూ అందరూ వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జరీ అడ్మినిస్టేటర్ డాక్టర్ బి.వి.రావు, ఎమర్జెన్సీ అసోసియేట్ ప్రొఫెసర డాక్టర్ రాధిక, బయో మెడికల్ ఇంజనీర్ మరియు అత్యవసర విభాగము సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయం

**గుంటూరు తూర్పు, జులై 30 (ప్రభాతవార్త) :** ప్రజారోగ్యం కాపాడే ప్రజారోగ్య కార్మికులకు ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజారోగ్య కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశాల మేరకు జిఎంసి తరపున హాజరైన డిప్యూటీ కమీషనర్, ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ టి.వెంకటకృష్ణయ్య మాట్లాడుతూ నిత్యం వ్యర్థాల తొలగింపు వంటి విధుల్లో ఉండే కార్మికులకు ఆరోగ్య సమస్యలు కూడా అధికంగానే వస్తుంటాయన్నారు. వారికి ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అబినందనీయమన్నారు. కార్మికులు కూడా క్యాంప్‌ల్లో తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచించిన విధంగా ఏమైనా మెడిసినల్లు తీసుకోవాలని సూచించారు. పోస్టల్ డిపార్టుమెంట్ మేనేజర్ సైదులు చౌదరి మాట్లాడుతూ కార్మికులకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఉపయోగాలు లభించే కేంద్ర భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కార్మికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.

### వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో..

# సెమీస్‌కు ఇండియా

## 88 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసి ఎల్)-2025లో ఇండియా ఛాంపియన్స్ సెమీస్‌కు చేరింది. లీసెస్టర్ వేదికగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఛాంపియన్స్‌ను చిత్తు చేసి సెమీ ఫైనల్స్‌కు బెర్తును ఖరారు చేసుకుంది. వరుస ఓటములతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకున్న యువరాజ్ సింగ్ సేన నేటి వెస్టిండీస్‌తో జరిగిన



మ్యాచ్‌లో మాత్రం అదరగొట్టి అద్భుత ప్రదర్శనతో అనూహ్యంగా సెమీస్‌కు చేరుకుంది. గ్రేస్ రోడ్ మైదానంలో బుధవారం టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఇండియా వెస్టిండీస్‌ను 144 పరుగులకు కట్టడి చేసింది. ఇండియా బౌలర్ల ధాటికి విండీస్ టాపార్డర్ కుప్పకూలింది. ఓపెనర్లు లెండిల్ సిమ్మన్స్ (2), కెప్టెన్ క్రిస్ గేల్ (9)తో పాటు, వన్‌డౌన్ బ్యాటర్ చాడ్విక్ వాల్టన్ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. మిగిలిన వారిలో డ్వేన్ స్మిత్ (20) కాస్త ఫర్వాలేదనిపించినా, కీరన్ పోలార్డ్ వింటేజ్ ఆటను గుర్తు చేశాడు. కేవలం 43 బంతుల్లోనే 3 ఫోర్లు, 8 సిక్సర్లు బాది 74 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఫలితంగా వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 144 పరుగులకే పరిమితమైంది. భారత్ బౌలర్లలో పియూష్ చావ్లా 3 వికెట్లు, వరుణ్ అరోన్, స్టువర్ట్ బిన్నీ రెండేసి వికెట్లు, పవన్ నేగి ఒక వికెట్‌ను దక్కించుకున్నారు.స్టువర్ట్ బిన్నీ మెరుపు అర్ధ సెంచరీతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం 21 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 50 పరుగులతో అజేయంగా నిలిచిజట్టును విజయతీరాలకు చేర్చాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్ (11 బంతుల్లో 21)తో పాటు, యూసఫ్ పఠాన్ (7 బంతుల్లో 21 నాటౌట్) ధనాధన్‌గా దంచికొట్టారు. మిగిలిన వారిలో ఓపెనర్ శిఖర్ దావన్ (18 బంతుల్లో 25) రాణించగా, రాబిన్ ఊతప్ప (8), గురుకిరత్(7), సురేశ్ రైనా (7) విఫమయ్యారు. మొత్తంగా 13.2 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 148 పరుగులు చేసిన ఇండియా ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి సెమీస్‌లో అడుగుపెట్టింది.



## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో.. నంబర్ 1 బ్యాట్స్‌మన్ అభిషేక్
### ఆల్‌రౌండర్ల టాప్‌లో జడేజా

**న్యూఢిల్లీ:** ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో బ్యాట్స్‌మెన్‌గా భారత్ క్రికెటర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 గా నిలిచాడు. మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టి, 107 నాటౌట్‌గా నిలిచి జడేజా ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తన ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. 422 రేటింగ్ పాయింట్లతో, జడేజా రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ కంటే 117 పాయింట్లు ముందంజలో ఉన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ మూడు స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో మూడవ స్థానంలో నిలిచాడు. బౌలర్లలో 45వ స్థానం నుండి 42వ స్థానానికి ఎగబాకింది. ఇక భారత ఆఫ్‌స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ రెండో ఇన్నింగ్స్‌లో అజేయంగా 101 పరుగులు చేయడం, జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకోవడం ద్వారా ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 2వికెట్లు పడగొట్టడంతో సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్లలో సంయుక్తంగా 13వ స్థానంలో నిలిచాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ తొలిసారిగా అగ్రస్థానంలో నిలిచాడు, ఆస్ట్రేలియా 50తో గెలిచిన వెస్టిండీస్‌లో సిరీస్‌ను కోల్పోయిన తర్వాత ట్రావిస్ హెడ్ ఏడాది పొడవునా తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. కరేబియన్‌లో సిరీస్ విజయంలో జోష్ ఇంగ్లిస్ చేసిన 172 పరుగులు, రెండు అర్ధ సెంచరీలతో సహా, అతను ఆరు స్థానాలు ఎగబాకి తొమ్మిదవ స్థానానికి చేరుకోవడానికి సహాయపడింది, టిమ్ డేవిడ్ (12 స్థానాలు ఎగబాకి 18వ స్థానానికి), కామెరాన్ గ్రీన్ (64 స్థానాలు ఎగబాకి 24వ స్థానానికి) కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్‌లను సాధించారు.

## రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌గా హర్‌దీప్

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లర్ హర్‌దీప్ సంచలనం సృష్టించాడు. అయితే భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా, అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన 2025 అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో భారత్‌కు చెందిన హర్దీప్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. నిర్ణీత సమయం ముగిసే సమయా నికి స్కోర్లు 3-3తో సమంగా ఉండటంతో, 16 ఏళ్ల అతను ఇరాన్‌కు చెందిన యాజ్దాన్ డెల్రౌజ్‌ను ప్రమాణాల ప్రకారం ఓడించాడు. ఈ విజయం గ్రీస్‌లో జరిగిన అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కి తొలి బంగారు పతకాన్ని అందించింది. అలాగే భారత్‌కు చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకో రోమన్), అనుజ్ తమ కాంస్య పతక పోటీలలో ఓడిపోయారు. అనుజ్ తన ప్రచారాన్ని



ముగించడానికి కజకిస్తాన్‌కు చెందిన డోస్బోల్ షామిల్‌పై ఆధిపత్యంలో 0-9 తేడాతో ఓడిపోయాడు. ఇక భారత్‌కు చెందిన నితిన్ (92 కిలోల గ్రీకో రోమన్), వినిత్ (71 కిలోల గ్రీకో రోమన్), రితేష్ (60 కిలోల గ్రీకో రోమన్), యువరాజ్ సిద్ధు కమన్న (51 కిలోల గ్రీకో రోమన్), యష్ కాశీనాథ్ కమన్న (45 కిలోల గ్రీకో రోమన్) అందరూ తమ తమ వెయిట్ క్లాసులలో ఓడిపోయి పోటీ నుండి నిష్క్రమించారు.

## మహిళల ఆసియా కప్ భారత్ ఫుట్‌బాల్ జట్టు అర్హత

**న్యూఢిల్లీ:** భారత ఫుట్‌బాల్ జట్టు మహిళల ఆసియా కప్‌కు అర్హతను సాధించింది. 2026 ఎఎఫ్‌సి మహిళల ఆసియా కప్ కోసం భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు గ్రూప్ సి లో హెవీవెయిట్స్ జపాన్‌తో పాటు ఎంపికైంది. ఆస్ట్రేలియాలోని సిడ్నీ టౌన్‌హాల్‌లో జరిగిన మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత గ్రూప్‌లోని ఇతర జట్లలో వియత్నాం మరియు చైనీస్ తైపీ ఉన్నాయి. సి3 స్థానంలో ఉన్న భారత మహిళా జట్టు వచ్చే ఏడాది మార్చి 4న పెర్త్ రెక్టాంగులర్ స్టేడియంలో వియత్నాంతో తమ ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఆ తర్వాత మార్చి 7న అదే



వేదికలో జపాన్‌తో తలపడుతుంది. తదుపరి మార్చి 10న వెస్ట్రన్ సిడ్నీ స్టేడియంలో చైనీస్ తైపీతో ఢీ కొట్టనుంది. గ్రూప్ సిలో భారత్ అత్యల్ప ర్యాంక్ కలిగిన జట్టు, జపాన్ ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 7వ స్థానంలో ఉంది. వియత్నాం, చైనీస్‌తైపీ వరుసగా 37, 42వ స్థానాల్లో ఉన్నాయి. భారతదేశం మహిళల ఆసియా కప్‌కు అర్హత సాధించడంలో సహాయపడిన బ్రేస్ గోల్స్ చేసిన మిడ్‌ఫీల్డర్ సంగీతా బాస్ఫోర్, సిడ్నీలో జరిగిన ముగ్గురు డ్రా అసిస్టెంట్లలో ఒకరు.

# నేడే చివరి టెస్ట్ ప్రారంభం



**న్యూఢిల్లీ:** భారత్, ఇంగ్లాండ్ మధ్య 5వ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరగనుంది. ప్రస్తుతానికి సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను దక్కించుకే అవకాశాన్ని కోల్పోయినా, కనీసం ఈ చివరి టెస్ట్‌లో గెలిచి పరువు నిలబెట్టుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదవ టెస్ట్ కోసం టీం ఇండియా తన ప్లేయింగ్ 11లో మార్పులు చేయడం ఖాయమైంది. మరోపక్క భారత్ గెలిచినా, ఓడినా టైటిల్ తమకే దక్కనున్నా, చివరి టెస్టును కూడా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ బరిలోకి దిగుతోంది. దీనికి గాను జట్టులో కీలక మార్పు చేసింది.

ఇక లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగే ఈ మ్యాచ్‌కు గాయపడిన టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ దూరమయ్యాడు. గత రెండు మ్యాచ్‌లలో వికెట్ కీపర్‌గా ఉన్న ధ్రువ్ జురెల్ రిషబ్ స్థానంలో ప్లేయింగ్ 11లో వికెట్ కీపర్‌గా కనిపించనున్నాడు. అలాగే గాయం కారణంగా ఆకాష్ దీప్ గత మ్యాచ్‌లో ఆడలేదు. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్‌గా ఉండటంతో ఐదవ మ్యాచ్‌లో ఆడటం ఖాయమై ప్లేయింగ్ ఎలెవెన్‌లో కనిపిస్తాడు. ఆకాశ్ దీప్ ఎంట్రీ కారణంగా గత మ్యాచ్‌లో ఆడిన అన్షుల్ కాంబోజ్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించనున్నారు. ఇక గత నాలుగు మ్యాచ్‌లలో బెంచ్ మీద ఉన్న అనుభవజ్ఞుడైన

> **పరువు నిలుపుకొనేందుకు టీమిండియా**
>
> **మార్పులతో బరిలోకి దిగుతున్న జట్టు**
>
> **తుది మ్యాచ్‌నూ దక్కించుకునేందుకు ఇంగ్లండ్**

స్పిన్నర్‌కు అవకాశం ఇవ్వనున్న నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ చివరి టెస్ట్ మ్యాచ్‌లో కూడా టీమ్ ఇండియా తరపున ఆడతాడని తెలుస్తోంది. అయితే కుల్దీప్ స్థానంలో జట్టులో శార్దూల్ ఠాకూర్‌ను తొలగించే అవకాశం ఎక్కువగా ఉంది. గత మ్యాచ్‌లో శార్దూల్ 11 ఓవర్లలో 55 పరుగులు ఇచ్చాడు. అంతేకాకుండా అతను వికెట్ తీసుకోలేదు. కాబట్టి, అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ కు అవకాశం ఇవ్వవచ్చు. ఇంకా ఈ టెస్టులో జస్‌ప్రీత్ బుమ్రా పాల్గొనడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. బుమ్రాను పక్కనపెడితే, ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అంటే, బుమ్రా చివరి టెస్ట్



మ్యాచ్ నుంచి తప్పుకుంటే, భారత జట్టు ఆడే 11లో 4 మార్పులు ఉండే అవకాశం ఉంది. లేకపోతే, టీం ఇండియా 3 మార్పులతో ఫైనల్ మ్యాచ్‌లోకి ప్రవేశించడం దాదాపు ఖాయం. కాగా ఐదో టెస్టు గెలిచేందుకు ఇంగ్లాండ్ మాస్టర్ ప్లాన్ వేసింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరుపున ఆడుతున్న స్టార్ ఆల్‌రౌండర్ జామీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడు తన కెరీర్‌లో ఒకే ఒక టెస్టు మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 97 పరుగులు చేసిన అతడు రెండు వికెట్లు తీశాడు. అతడి ఫస్ట్ క్లాస్ రికార్డు బాగుంది. 98 మ్యాచ్‌ల్లో 237 వికెట్లు తీశాడు. 2401 పరుగులు సాధించాడు. ఇందులో ఓ సెంచరీ 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# వాణిజ్యం

# మారుతి ఫ్రాంక్స్ విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, జూలై 30:** భారతదేశంలో దాదాపు 2 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మారుతి ఫ్రాంక్స్ అంతర్జాతీయ మార్కెట్లో అద్భుతాలు చేసింది. మారుతి ఫ్రాంక్స్ 25 నెలల్లో 1 లక్ష యూనిట్లకు పైగా ఎగుమతి సంఖ్యను దాటింది. ఈ సంఖ్య భారతదేశ ఆటోమొబైల్ ఎగుమతి పరిశ్రమకు ఒక ముఖ్యమైన విజయం. మారుతి సుజుకి తన ఫ్రాంక్స్ భారతదేశంలో అత్యంత వేగంగా ఎగుమతి చేయబడిన క్రాస్‌ఓవర్ ఎస్‌యువిగా మారిందని, ఇది 1 లక్ష ఎగుమతి యూనిట్ల సంఖ్యను దాటిందని కంపెనీ తెలిపింది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ కారు గుజరాత్ ప్లాంట్ లో మాత్రమే తయారు అవుతుంది. ఇది భారతదేశంలో ఏప్రిల్ 2023లో ప్రారంభించారు. దాని ఎగుమతి కూడా అదే సంవత్సరం నుండి ప్రారంభ మైంది. నేడు ఈ కారు లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా వంటి పెద్ద మార్కెట్లతో సహా 80కి పైగా దేశాలకు సరఫరా అవు తోంది. దీనికి జపాన్ లో అత్యధిక డిమాండ్ ఉంది.దాని కారణంగా దాని




ఎగుమతి కూడా భారీగా ఉంది. మారుతి సుజుకి ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే 69,000 కంటే ఎక్కువ ఫ్రాంక్స్ కార్లు విదేశాలకు రవాణా అయ్యాయి. దీనితో ఆ సంవత్సరం భారతదేశం నుండి అత్యధికంగా ఎగుమతి చేయబడిన ప్యాసింజర్ కారుగా ఇది నిలిచింది. కంపెనీ ఎగుమతులు నిరంతరం పెరుగుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లలో తన పట్టును బలపరుస్తు న్నాయని ఇది చూపిస్తుంది. మారుతి సుజుకి వరుసగా నాలుగు సంవ త్సరాలుగా భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల ఎగుమతిదారుగా కొనసాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే కంపెనీ 96,000 కంటే ఎక్కువ కార్లను విదేశా లకు ఎగుమతి చేసింది. భారతదేశంమొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమ తుల్లో 47శాతం రికార్డు వాటాను సాధించింది. ప్రస్తుతం కంపెనీ 17 వేర్వేరు మోడళ్లను దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తుంది. దీని ప్రధాన మార్కెట్లలో దక్షిణాఫ్రికా, జపాన్, సౌదీ అరేబియా ఉన్నాయి.

## 'ఎఐ'తోనే ఐటి రంగంలో ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, జూలై 30:** ఐటీ రంగంలో కోతలు మొదలయ్యా యి. తాజాగా దిగ్గజ టెక్ కంపెనీ టీసీఎస్ తన కంపెనీ నుంచి దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందిని ఇంటికి పంపుతున్నట్లు వెల్లడించింది. అయితే.. ఐటీ రంగంలో ప్రస్తుత ఉద్యోగాల కోతకు పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధాన కారణం అందరికీ తెలిసిందే.. అదే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్. దీంతోపాటు అధిక సప్లయ్ కూడా మరో కారణంగా నిలుస్తోంది.

నేడు ఐటీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం ఏఐ గురించి మాత్రమే కాదు, ప్రపంచ మందగమనం, అమెరికాలో సుంకాల సంబంధిత సమస్యలు, మొత్తం అనిశ్చితి కూడా. రాబోయే కృత్రిమ మేధస్సు యుగానికి, అనూహ్య డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమ తనను తాను తిరిగి అమర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఐటీ సేవలలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. కొంతవరకు కంపెనీలు ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడంలో, తమను తాము తిరిగి ఆవిష్కరించుకోవడంలో పెట్టుబడి పెట్టలేదు. కోవిడ్ సమయంలో అనేక ఐటీ కంపెనీలు తమ సామర్థ్యాలను విస్తరించాయి. అనేక ఐటీయేతర కంపెనీలు ఇప్పుడు



తమ సొంత అంతర్గత ఐటీ బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. వీటిని గతంలో అవుట్‌సోర్స్ చేసేవారు. అయితే ఐటీ సేవలలో ఉద్యోగాలు కోల్పోతున్న వారందరినీ బిడిదిలు గ్రహించలేవు. కానీ ప్రత్యేక నైపుణ్యాలకు బలమైన డిమాండ్ ఉంది. నైపుణ్యాన్ని పెంచుకునే వారు అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ప్రస్తుతం మన చుట్టూ చాలా అనిశ్చితి ఉంది. కన్సల్టింగ్ కంపెనీలు కూడా ఐటీ సేవల సంస్థలకు పోటీదారులుగా మారాయి.

## వినియోగం ఎక్కువ..చెల్లింపులు తక్కువ..

**ముంబై, జూలై 30:** క్రెడిట్ కార్డు.. ఇది మధ్య తరగతి ప్రజలకు పెను భారంగా మారింది. ప్రధానంగా యువత క్రెడిట్ కార్డులతో అప్పుల పాలు అవుతున్నారు. కార్డు ఉండడంతో ఎడాపెడా వాడేయడం.. తీరా బిల్ వచ్చాక కట్టడానికి డబ్బుల్లే తీవ్ర అవస్థలు పడడం కామన్‌గా మారింది. దేశంలో మధ్యతరగతి ప్రజల క్రెడిట్ కార్డు బకాయిలు రూ.33 వేల కోట్లుగా ఉంది. అవును ప్రజలు తమ ఖర్చులు, అభిరుచులను నెరవేర్చుకోవడానికి క్రెడిట్ కార్డులను ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్నారు. కానీ దాని బకాయిలను చెల్లించలేకపోతున్నారు. 3 నెలల నుండి 12 నెలల మధ్య కార్డు నుండి తీసుకున్న రుణం రూ. 33,886.5 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం మార్చి 2024లో రూ. 23,475.6 కోట్ల కంటే చాలా ఎక్కువ. డేటా ప్రకారం, 91-360 రోజుల మధ్య గడువు ముగిసిన క్రెడిట్ కార్డ్ చెల్లింపులు కేవలం ఒక సంవత్సరంలోనే 44శాతం పెరిగాయి. అంటే మార్చి 2025 నాటికి దాదాపు రూ. 34,000 కోట్ల క్రెడిట్ కార్డ్ బకాయిలు మూడు నెలలకు పైగా చెల్లించలేదు. 91360 రోజుల ఓవర్‌డ్యూ కేటగిరీలో బకాయి మొత్తం 44శాతం కంటే ఎక్కువ పెరిగింది. అదే సమయంలో 91180 రోజుల కేటగిరీలో బకాయి మొత్తం రూ. 29,983.6 కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ. 20,872.6 కోట్లకు పైగా ఉంది. దీనితో పాటు 181360 రోజులకు బకాయి మొత్తం 1.1 శాతానికి పెరిగింది. ఇది 2024 సంవత్సరంలో 0.8 శాతంగా ఉంది. క్రెడిట్ కార్డుల వినియోగం వేగంగా పెరుగుతోంది. మార్చి 2025 నాటికి, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీల విలువ రూ. 21.09 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది గత సంవత్సరం రూ.18.31 లక్షల కోట్ల కంటే 15శాతం ఎక్కువ. అదే సమయంలో మే 2025లోనే, క్రెడిట్ కార్డు ద్వారా రూ.1.89 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం.. మే 2025 నాటికి క్రెడిట్ కార్డుల సంఖ్య 11.11కోట్లకు పెరిగింది. ఇది జనవరి 2021లో కేవలం 6.10కోట్లు మాత్రమే. ఈరోజుల్లో బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు క్యాష్‌బ్యాక్, ఈఎంఐపై చాలా ఆకర్షణీయమైన ఆఫర్లను ఇస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నాయి. ఇది క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్యను విపరీతంగా పెంచింది. కానీ, చెల్లింపు సకాలంలో చేయకపోతే 4246శాతం వార్షిక వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. ఇది ప్రజలను అప్పుల ఊబిలో చిక్కుకునేలా చేస్తుంది.



## పసిడి స్వచ్ఛతకు క్యారెట్ల గుర్తింపే కీలకం!

**ముంబై, జూలై 30:** బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు ఐఎస్ఓ (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే,ఇదిపెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది. ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉం టుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14